


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50





గురువారం చీపురుపల్లి బహిరంగసభకు వచ్చిన చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న టిడిపినేతలు కళా వెంకట్రావు తదితరులు

# బాబుతోనే ఎపికి భవిష్యత్తు

>> ప్రోత్సహించారన్నారు. కుప్పంలో చంద్ర బాబుకు లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు ముందుండాలన్నారు. వైఎస్సార్సీ నేతల డబ్బు ప్రలోభాలకు ఎవరూ మోసపోరాదన్నారు. చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు మాట్లాడుతూ వన్నియకులక్షత్రియులకు చంద్రబాబు బిసి కార్పోరేషన్‌ద్వారా ఆదుకున్నారన్నారు. చంద్రబాబు అమలు చేసిన పథకాలు వైఎస్సార్సీ పథకాలు రద్దు చేశారన్నారు. చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం అతలాకుతలం అయిందని బీహార్‌ను మించి అధోగతి పట్టించారని విమర్శించారు. యువతకు గంజాయి, డ్రగ్స్ అలవాటు చేసి వారి భవిష్యత్తు నాశనం చేశారని రాష్ట్రాన్ని చీకటిమయం చేసేశారని విమర్శించారు. సమావేశంలోఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, నేతలు జిఎం రాజు, సాంబశివం, కాణిపాకం వెంకటేష్, మురళి, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# మే 13న తెలంగాణలో భారీ వర్షాలు

## అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే9:** ఇప్పటి వరకూ రాష్ట్రంలోని ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ స్థానంలో ఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఉన్నాయి?అనే చర్చసాగింది. అయితే.. ఇప్పుడు పోలింగ్ ఎంత శాతం నమోదవుతుంది? అనే చర్చ మొదలైంది. దీనికి కారణం పోలింగ్ రోజైన మే 13వ తేదీన తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడమే. మరి ఆ రోజున ఏం జరగనుంది అనేది చర్చనీయాంశమైంది. ప్రచారం కీలక దశకు చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆ పార్టీ అని తేడా లేకుండా అన్ని పార్టీల అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దాదాపు నెల రోజులుగా జనంలోనే ఉన్నారు. తిండీ తిప్పలు మానేసి, ఎండను సైతం తెక్క చేయకుండా ప్రచారం చేస్తూ వస్తున్నారు. గెలుపు బావుటా ఎగరేసేందుకు అభ్యర్థులంతా కాలికి బలపం కట్టుకొని తిరిగారు. ఇంకా తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది. పోలింగ్ రోజున రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. అంతేకాదు,పలు జిల్లాలకు ఎల్లో,ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్రంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు,మహబూబాబాద్,వరంగల్,హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఈ జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 వరకు కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

వికారాబాద్, మెదక్,కామారెడ్డి,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసిన వాతావరణ శాఖ... గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రకటించింది. పలుచోట్ల వడగళ్ల వాన కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, వాతావరణశాఖ హెచ్చరికలతో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. సరిగ్గా పోలింగ్ రోజున వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. అసలే హైదరాబాద్ వంటిచోట్ల సాధారణ రోజుల్లోనే పోలింగ్ తక్కువగా నమోదవుతూ ఉంటుంది. అలాంటిది వర్షాలు కురిస్తే పరిస్థితి ఏంటని బెంబేలెత్తుతున్నారు. ఇన్నాళ్లు పడిన కష్టం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందా అని భయపడుతున్నారు. మరి... ఏం జరుగుతుంది? వర్షం కురుస్తుందా? ఒకవేళ కురిస్తే ఓటర్లు ఏ విధంగా స్పందిస్తారు? అన్నది చూడాలి.

# ప్రపంచ యుద్ధం జరగనివ్వం

## రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 9:** ప్రపంచ యుద్ధాన్ని నివారించేందుకు రష్యా అన్ని ప్రయత్నాలు చేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో పాల్గొన్న ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ దేశం ఎటువంటి బెదరింపులను సహించబోన్నారు. రష్యా మిలిటరీ అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ జ్ఞాపకాలను పశ్చిమ దేశాలు మరిచిపోవాలనుకుంటున్నాయని, కానీ, మాస్కో, లెనిన్‌గ్రాండ్ వద్ద జరిగిన యుద్ధాలతో ఎదురైన నష్టాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు. రష్యా ఓ క్లిష్టమైన దశను ఎదుర్కొంటోందని, ప్రతి పౌరుడి మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ సందర్భంగా విక్టరీ డే సంబరాలు జరుపుకుంటున్నామని, ఫ్రంట్‌లైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ హీరోలే అని, వాళ్ల పట్టుదల, త్యాగం ముందు తలవంచుతామని, రష్యా మొత్తం మీతోనే ఉందని పుతిన్ అన్నారు. నాజీలకు వ్యతిరేకంగా, ఉక్రెయిన్‌పై పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయన గుర్తు చేశారు. వారి స్మారకంగా ఓ నిమిషం మైనం పాటించారు.



రుద్రప్రయాగలోని కేదార్‌నాథ్ ఆలయం తెరవనున్న సందర్భంగా యాత్రికులతో కళకళలాడుతున్న దృశ్యం

# ఇక చరమగీతం

>> పించారు. సంక్షేమ పథకాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసగించారన్నారు. తాజాగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను దోచుకోవడానికి జగన్ ప్లాన్ వేశాడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకాన్ని మెగా డిఎస్సీ ఫైలుపై పెడతానన్నారు. అదేవిధంగా ప్రజల భూముల రక్షణ కోసం జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేసే ఫైలుపై రెండో సంతకం పెడతానన్నారు. కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చీపురుపల్లిలో జన సంద్రాన్ని చూస్తుంటే ఇక్కడ బొత్స పని అయిపోయినట్టేనని చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి బొత్స స్థాయిని మరిచి ప్రధానమంత్రి మోడీ పైన విమర్శలు చేయడం సరికాదన్నారు. బొత్సకు దమ్ముంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించాలని సవాల్ విసిరారు. విజయనగరం జిల్లాలో ఈ ఎన్నికలతో బొత్స కుటుంబానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. బొత్స చేతకాని తనం వల్లనే విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి తదితర నాయకులు అక్రమ భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు. కరెంటు చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, మద్యం ధరలను పెంచి సామాన్యుడి బతుకులతో ఆడుకున్న జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గతంలో కోడికత్తి, ఇప్పుడు గులకరాయి డ్రామాలాడుతున్న జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పొరపాటున జగన్‌కి ఓటు వేస్తే మన ఇళ్లకు కూడా గోడలు వస్తాయన్నారు. కిమిడి నాగార్జునకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం కల్పించి ఉజ్వల భవిష్యత్ అందిస్తామని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలపైన జరుగుతున్న దాడులకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు, ఎం.పి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, తెలుగుదేశం నాయకులు కిమిడి నాగార్జున, కె.త్రిమూర్తులు రాజు, గద్దె బాబూరావు, రౌతు కామునాయుడు, కిమిడి మల్లిక్ నాయుడు, దన్నాన రామచంద్రుడుతో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా తదితరులు పాల్గొన్నారు.

**దుష్ట పాలనకు అంతం చేయండి :కురుపాం సభలో చంద్రబాబు**

జగన్మోహన్‌రెడ్డి దుష్ట పాలన అంతం చేయాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం కురుపాంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ సైకో జగన్మోహన్‌రెడ్డి దుష్ట పాలన ఇంకెన్నాళ్లో సాగదని స్పష్టం చేశారు. జగన్ పాలనకు మరో మూడు రోజులు మాత్రమే ఉందని ఆక్షేపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన అన్నారు. తన మొదటి సంతకం యువతకు ఉద్యోగ కల్పన కల్పించే డిఎస్సీ పైనే ఉంటుందని పేర్కొన్నారు. భూ చట్టం పేరిట జగన్ ప్రజలభూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపిస్తూ దీనిని అందరూ ఖండించాలని ఆయన అన్నారు. భూ చట్టానికి సంబంధించిన పత్రాలను ఆయన ఈ సందర్భంగా చించి దగ్ధం చేశారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు.

బాబు వస్తేనే జాబు వస్తుందనే నినాదంతో సభను దద్దరిల్లించారు. కురుపాం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. జగదీశ్వరి గెలిస్తే గుమ్మడి గెడ్డ రిజర్వాయర్ కురుపాం గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాలకు తాగనీరు సౌకర్యం కల్పిస్తామని అలాగే ఏనుగుల సమస్యను పరిష్కరిస్తానని, గుమ్మగెడ్డపై వంతెనను నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్‌దేవ్‌తో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# 3 దశల్లో ఎవరికెంత?

## ఆధిక్యతలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలు

## ఇండియా కూటమికి అంతంతమాత్రమే అంటున్న పరిశీలకులు

**న్యూఢిల్లీ, మే 9:** దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరు.. కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. ఇప్పటికే మూడు విడతల్లో సగానికిపైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది ఆధిపత్యం అనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బిజెపి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి ఆరోపిస్తుంటే.. ఎన్డీయే బలం గతం కంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బిజెపి చెబుతోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది ఆధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని,రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది.

**ఇండియాకు ప్లస్ ఇవే..!**

మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళలోని మొత్తం స్థానాలతోపాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకోగలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్‌స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు.

**ఎన్డీయే ధీమా..**

మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, అసోం, ఉత్తరాఖండ్, యుపిలో బిజెపి బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 స్థానాలు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. మిగతా రాష్ట్రాల్లో ఓ పది సీట్లు గెలిచినా.. 130 నుంచి 140 వరకు గెలుస్తామనే ధీమాలో ఎన్డీయే కూటమి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారంలోకి ఢోకా లేదని బిజెపి నేతలు అంచనా వేస్తున్నారు.

తరువాతి నాలుగు విడతలే కీలకం..

నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికల్లో జరగనున్న రాష్ట్రాల జాబితాలో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టిడిపితో కలిసి బిజెపి పోటీ చేస్తోంది. ఎన్డీయే కూటమికి ఎపిలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బిజెపి నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలే

>> చడం లేదనే విమర్శలు రావడం తీవ్రంగా పరిగణించే విషయం అన్నారు. రాయలసీమలోని రెండు జిల్లాలు, ఉత్తరాంధ్ర, కోస్తా,గోదావరి జిల్లాలోని జరిగిన సంఘటనలను పేర్కొని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్‌కు నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో డీబీటీ పథకాల అమలుపై ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే బటన్ నొక్కి వివిధ పథకాలకు నిధులు విడుదల చేశారన్న ఎన్నికల కమిషన్ రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన నిధులు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేరలేదని పేర్కొంది. లబ్ధిదారుల ఖాతాలకు నిధుల జమలో జరిగిన జాప్యంపై వివరణతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఖాతాలకు నిధులను జమ చేయడంలో జరిగిన జాప్యంపై రేపటిలోగా నివేదక ఇవ్వాలని సీఎస్‌కు ఇసి ఆదేశాలు జారీ చేసింది. మొత్తం ఆరు పథకాలకు ఎపుడెప్పుడు బటన్ నొక్కారనే విషయమై జాబితాను లేఖలో ప్రస్తావించినట్లు తెలిపారు,మొత్తంగా ఆరు పథకాలకు సంబంధించి రూ.14,165.66 కోట్లకు బటన్ నొక్కారని పేర్కొంది. ప్రచారంలో పూర్తైన తర్వాత పోలింగ్‌కు ముందు 11,12వ తేదీల్లో నిధుల విడుదలయ్యేలా చేశారన్న సమాచారం తమకు ఉందని లేఖలో ఇసి వెల్లడించింది.

పోలింగ్‌కు ముందు లబ్ధిదారుల ఖాతాలకు నిధుల విడుదల చేయడం కోడ్ ఉల్లంఘనే అవుతుందని తెలిపింది. అయితే, ఎన్నికల కోడ్ ముగిశాక లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేయాలని ఆదేశించింది ఎన్నికల కమిషన్. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ముగిసిన తర్వాతే..సంక్షేమ పథకాలకు సంబంధించిన సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని సూచించింది ఎన్నికల కమిషన్.సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులకు పోలింగ్ తేదీ తర్వాత నగదు జమ చేసుకోవచ్చని ఏపీ హైకోర్టుకు తెలిపింది ఎన్నికల సంఘం. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నగదు. జమ చేయకుండా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత లబ్ధిదారులకు నగదు జమ చేయకుండా ఇసి ఆదేశాలు ఇచ్చినట్టు కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు దీనిపై స్పందించిన ఇసి..పోలింగ్ తేదీ తర్వాత నగదు ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని కోర్టుకు వివరించామన్నారు.



గురువారం రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా పద్మవిభూషణ్ అందుకొంటున్న అలనాటి ప్రముఖ నటి వైజయంతి మాల

# 'పద్మవిభూషణ్' అందుకొన్న చిరంజీవి

>> పురస్కారం అందుకున్నారు. గురువారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం ప్రధానంచేసారు. ఈకార్యక్రమంలో ఆయన తనయుడు రామ్‌చరణ్, ఉపాసనతోపాటు కుటుంబసభ్యులు హాజరయ్యారు. గతంలో ఆయన్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. భారత గణతంత్ర దినోత్సవం రోజున దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులప్రధానోత్సవం రెండో విడత కార్యక్రమం పూర్తయింది. నటుడు చిరంజీవితోపాటు ప్రఖ్యాత నత్యకళాకారిణి సీనియర్ నటీమణి వైజయంతిమాలబాలి రాష్ట్రపతి నుంచి పద్మవిభూషణ్‌పురస్కారం అందుకోసగా సుప్రీంకోర్టు తొలిమహిళా జడ్జి దివంగత ఎం ఫాతిమా బీవీ, హోర్ముస్జీ ఎస్ కామా పద్మభూషణ్ అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మపురస్కారాలనుప్రకటించగా వీటిలో ఐదు పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. ఏప్రిల్ 22న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు సగం మందికి పురస్కారాలు ప్రధానంచేసిన రాష్ట్రపతి మిగిలినవారికి గురువారంఅందచేసారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రవిదేశాంగమంత్రి జైశంకర్‌తోపాటు పలువురు ప్రముఖులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# న్యాయం వైపా.. నేరం వైపా?

>> ఉన్నాయి. బాబాయిని చంపిన హంతకులనే కర్నూలులో మూడు రోజులు ఎంపి అవినాష్‌ను పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి సిఎం కాపాడారని, సిబిఐ కూడా ఏమీ పీకలేకపోయిందన్నారు. అధికారమిచ్చింది ఆయన్ను కాపాడటానికేనా? ప్రజలు న్యాయాన్ని గెలిపించాలన్నారు. రామలక్ష్మణులు ఎలాగో వైఎస్ఆర్, వివేకా అలాగని ఆమె అన్నారు. న్యాయం వైపు మీ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ షర్మిళ నిలబడిందని, మీరు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకా సతీమణి వైఎస్ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ న్యాయం కోసం వైఎస్ షర్మిల, సునీత కొంగుచాచి అడుగుతున్నారని, వారిపక్షాన నిలబడి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి, వివేకా కుమార్తె వైఎస్ సునీత, కాంగ్రెస్ పార్టీ పులివెందుల అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బోనాల బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తీర్పు రిజర్వు

>> సమాధానం రాబట్టలని,అయినప్పటికి నిధుల విడుదలను నియంత్రించడం, లబ్దిదారుల హక్కులకు భంగం కలిగించడమని పిటిషనరు తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయిదేళ్లుగా కొనసాగుతున్న పథకాలకు చివరిలో నియంత్రణ సరికాదన్నారు.,ఈ విషయంలోఈ కేసులో పిటిషనర్లుతరపువాదనలు విన్న తరువాత తీర్పును రిజర్వు చేసామని హైకోర్టు తెలిపింది.

# కేసు నమోదు

>>ఆయన వైకాంగ్రెస్ సోషల్ మీడియాలో విపక్షనేతపై అనేక పోస్టింగులకు అవకాశం కల్పించారన్న టిడిపి ఫిర్యాదు చేసింది. భార్గవ్‌రెడ్డిపై టిడిపి పలు అభియోగాలు చేస్తోంది. ఇటీవల ఆ పార్టీ నేత వర్లరామయ్యపై ఇసికి లేఖ రాయడం ద్వారాను,వ్యక్తిగతంగాను భార్గవరెడ్డిపై కేసు నమోదు చేసారు.

# సెప్టెంబరు, అక్టోబరులో శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు

**కొలంబో, మే 9:** శ్రీలంక అధ్యక్షపదవికి ఎన్నికలు ఈ ఏడాదిలోనే నిర్వహిస్తామని ఆదేశ ఎన్నికల సంఘంప్రకటించింది. ఇందుకు సంబంధించి దేశంలో అధనయక్ష ఎన్నికలు సెప్టెంబరు 17, అక్టోబరు 16 తేదీల్లో జరుగుతాయని శ్రీలంక ఎన్నికల సంఘం ప్రకటన విడుదలచేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలను అనుసరించి అధ్యక్షపదవికిఎన్నికలప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించింది. అంతకుముందు 2019లో ఎన్నికలు జరిగాయి.

గోటబయ రాజపక్ష ఆనాడు భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. అయితే 2022 జులైనెలలో ఆర్థిక సంక్షోభం కారణంగా రాజపక్ష అధ్యక్షపదవికి రాజీనామాచేసారు. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో నిరసనలు ఎదురుకావడంతో రాజపక్ష విదేశాలకు పయనం కట్టారు. రణిల్ విక్రమ్‌సింఘే అధ్యక్షుడుగామిగిలిన కాలానికి బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలం ఈఏడాది నవంబరుతోముగుస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 10-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
తదియ రా.2.51, రోహిణి, ఉ.10.46
వర్జ్యం సా.4.15-5.49,
దు.సా.ఉ.8.20-9.11,మ.12.38-1.29
శుభసమయం ఉ.5.38-5.57,
సా.8.55-11.01
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**వృషభం :** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. సమస్యల నుండి బయటపడతారు.

**మిథునం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ధనలాభం పొందుతారు.

**కన్య :** ఋణాలు తీరతాయి. నూతన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మకరం :**వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా మిత్రుల సహాయం లభిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha


Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50


18 యేళ్లకే ట్రంప్ చిన్న కొడుకు రాజకీయాల్లోకి

3 దశల పోలింగ్ ఫలితాలు పసిగట్టిన మోడీ: పవార్

5లో

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసేందుకు
బాబును మళ్లీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party




గురువారం ప్రముఖ నటుడు చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## 'పద్మవిభూషణ్' అందుకొన్న చిరంజీవి

రెండోవిడత 'పద్మ' అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, మే 9:** నాలుగుదశాబ్దాల సినీరంగ అనుభవంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న నటుడు మెగాస్టార్‌చిరంజీవి సినీపరిశ్రమకు చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మవిభూషణ్ >>2





గురువారం చీపురుపల్లి బహిరంగసభలో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. సభకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

జగన్ అరాచక పాలనకు ఓటుతో బుద్ధి చెప్పండి

ల్యాండ్‌యాక్ట్‌తో ప్రజలకు దగా

కూటమి రాగానే 'సూపర్‌సిక్స్' అమలు చేస్తాం

చీపురుపల్లి బహిరంగసభలో చంద్రబాబు నాయుడు

హింసా రాజకీయాలకు

# ఇక చరమగీతం

**కురుపాం,చీపురుపల్లి (ఉమ్మడి విజయనగరం జిల్లా) మే 9 ప్రభాతవార్త :** వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో నెలకొన్న హింస, హత్య రాజకీయాలకు ప్రజలు తమ ఓట్లతోనే బుద్ధి చెప్పి చమర గీతం పాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం చీపురుపల్లి బహిరంగ సభలో మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో నెలకొన్న హింస, హత్య అరాచక పాలనకు వజ్రాయుధం లాంటి ఓటుతో బుద్ధి చెప్పాలని, జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఇసుక, మద్యం, భూముల ఆక్రమణలుతప్ప మరొకటి లేదని ఆరో >>2

# బాబుతోనే ఎపికి భవిష్యత్తు

కేంద్రంలో మోడీ ప్రధాని కావలసిందే..

కుప్పంలో పిఎంకెనేత అన్బుమణి రాందాస్

**కుప్పం, మే 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సిఎం అయితేనే ఆంధ్రాకు భవిష్యత్తు ఉంటుందని మాజీ కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి, పాట్టాళి మక్కళ్ కచ్చి(పిఎంకె) పార్టీ అధినేత, ఎంపి అను బ్రమణి రాందాస్ పేర్కొన్నారు. గురువారం కుప్పంలో జరిగిన వన్నియకులక్షత్రియుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రస ఒగించారు. కేంద్రంలో మరలా ప్రధాని మోడీ, ఆంధ్రాలో చంద్రబాబు రావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రాలోని ప్రజల పక్షాన చంద్రబాబు పోరాటం చేస్తున్నారన్నారు. కుప్పం ఒకప్పుడు తమిళనాడులోని రామనాథపురంలాగా పనిష్మెంట్ ఏరియాగా ఉండేదన్నారు. అలాంటి కుప్పంలో 1989లో తొలిసారి చంద్రబాబు ఎమ్మెల్యేగా ఎన్నికై అనంతరం మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. దేశంలోనే తొలిసారి కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబేనన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు హైదరాబాద్ ఎలా ఉండేది ఆయన సిఎం అయ్యాక ఎలా అభివృద్ధి చేశారో చూస్తే తెలుస్తుందన్నారు. 1952సం॥కు ముందు ఆంధ్ర ప్రాంతం, మైసూరు ప్రాంతం అంతా మద్రాసు ప్రెసిడెన్సీలో ఉండేదన్నారు. ఏ పని కావాలన్నా అప్పట్లో ప్రజలు మద్రాసుకు వచ్చేవారన్నారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. తదనంతరం అంచెలంచెలుగా ఆంధ్రా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రస్తుత తరుణంలో మార్పు రావాల్సి న అవసరం ఉందన్నారు. ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు సిఎం అయితే నెలకు 4వేల పింఛను, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా



గురువారం కుప్పంలో వన్నియకులక్షత్రియుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ కేంద్రమంత్రి అన్బుమణి రాందాస్

1500రూ.లు, మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా ఇరవై వేల సాయం అందిస్తారన్నారు.

చదువుకునే ప్రతి పిల్లాడికి ఏటా 15వేలు ఇస్తారన్నారు. చంద్రబాబు నాయుడు కుప్పం రైతులు, ప్రజల కోసం 2 టిఎంసిల కృష్ణా జలాలను తీసుకు వస్తారని పేర్కొన్నారు. చం ద్రబాబు పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందని తాము విశ్వసిస్తామన్నారు. కుప్పం ప్రజలు ముఖ్యమంత్రి కావాలా, సాధారణ ఎమ్మెల్యే కావాలా అని తేల్చుకో వాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబుపై వన్నియకుల క్షత్రియుల్లో ఉన్న ప్రేమాభిమానాలు ఈ సమావేశంతో రుజువైందన్నారు. వన్నియకు లక్షత్రియులను విద్యారంగంలో చంద్రబాబు >>2

## సంక్షేమ పథకాల నిధుల నిలిపివేతపై తీర్పు రిజర్వు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున సంక్షేమ పథకాలు ఆపేయాలంటూ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాలపై పలువురు లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలు చేసారు.దీనిపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు ఎన్నికల సంఘం వివరణ తరువాత తీర్పును రిజర్వు చేసింది. ఇప్పుడు సంక్షేమ పథకాలను వాయిదా వేయడం వలన లబ్దిదారులు నష్టపోతారని,ఒక విధాన క్రమంలో చివరి విడుత నిధులను నిలిపివేయడం సరికాదని పిటిషనర్లు తరపు న్యాయవాదులు వాదించారు.జనవరి- మార్చి మధ్యంలో ఆయా సంక్షేమ పథకాలకు బటన్లు నొక్కినప్పుడు ఎన్నికల ముందు నిధులు ఎలా విడుదల చేస్తారని విచారణ సందర్భంగా ఇసి తరపు న్యాయవాదివాదించారు.ఈ విషయంలో మొదట తాము నిధులు జూన్ ఆరు తరువాత విడుదల చేయాలన్నమని, ప్రభుత్వ విజ్ఞప్తితో పోలింగ్ ముగిసిన తరువాత విడుదలకు అనుమతినిచ్చామని ఇసి వివరించింది.ఈ అంశంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉండవచ్చుననే విషయం గ్రహించాలని పిటిషనర్లు తరపు న్యాయవాదులు వాదించారు.

ఇసి ప్రభుత్వం నుంచి ఈ విషయంలో >>2

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

# కఠిన చర్యలే



సిఇఒ ఎంకె మీనా హెచ్చరిక

సంక్షేమ నిధులపై సిఎస్‌ను వివరణ అడిగా

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా ఉంటున్నారని అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఈ విషయంలో ఎన్నికల కమీషన్ విధి,విధానాలను కచ్చితంగా పాటించాలన్నారు. నిష్పక్షపాతంగా ఉండకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చింది. సంఘటన జరిగిన తరువాత కూడా సరిగా స్పందించడం లేదని ఇసి పేర్కొంది. రాయలసీమలోని రెండు జిల్లాలు, ఉత్తరాంధ్ర, కోస్తా, గోదావరి జిల్లాలోని ఒక్కో ఎస్పీకి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పక్షపాతంగా వ్యవహరిస్తుండటంతో వారికి ఎన్నికల కమిషన్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఐదు జిల్లాల ఎస్పీలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు పరిశీలిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా ఉంటున్నట్లు వారిపై అభియోగాలు వచ్చాయని, రుజువైతే చర్యలుంటాయన్నారు. నిష్పక్షపాతంగా ఉండకపోతే చర్యలు తప్పవని తెల్చిచెప్పింది. ఎక్కడైన అవాంఛనీయ సంఘటన జరిగిన తరువాతకూడా అధికారులుసరిగా స్పందిం >>2

ఏ ఫ్రంట్ కూడా మోడీకి

## ప్రత్యామ్నాయంగా లేదు

రిజర్వేషన్స్ అంశంపై కాంగ్రెస్ తప్పడు ప్రచారాలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,మే 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకే దుష్ప్రచారాలు చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో జరిగే ఏర్పాట్లను కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం నారాయణపేట సభలో పాల్గొని, సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో సభలో మోడి పాల్గొంటారన్నారు. తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి మోడి ప్రసంగిస్తారని, ఎన్నికల సందేశాన్ని ఇస్తారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తూ బట్టకాల్చి మొహం మీద పడేసే ప్రయత్నం చేస్తున్నాయ న్నారు. కెసిఆర్ మాటలు ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదని, నవ్వుకుంటున్నారన్నారు. గాడిదగుడ్డు ప్రచారం కాంగ్రెస్ పార్టీకే పరిమితం అవుతుందని, తెలంగాణ ప్రజలు ఎవరూ దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంటు నియోకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. ఎన్ని తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన, బిజెపి పార్టీకి నాకు ఢోకా లేదన్నారు.

అండర్ కరెంటు, ఓపెన్ కరెంటు ఉందన్నారు. ప్రజలు బిజెపికి ఓటేయడానికి సిద్దంగా ఉన్నామని చెప్తున్నారన్నారు. తెలంగాణకు ఇది కీలకమైన సభ అన్నారు. ఐదు పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ సభలో పాల్గొంటున్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు, యువత అందరు సభకు రావాలన్నారు. మోడికి మనమంతా అండగా నిలబడాల్సి న అవసరం ఉందన్నారు. ఏ ఫ్రంట్ కూడా మోడికి ప్రత్యామ్యాయం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విమర్శించేందుకు ఏం లేదు, అందుకు దుష్ప్రచారం చేస్తుందని, రిజర్వేషన్స్ అంశంపైన కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు.

# న్యాయం వైపా.. నేరం వైపా?

ప్రజాకోర్టులో న్యాయం కోసం వచ్చాం

హంతకుడిని కాపాడుతున్న సిఎం జగన్

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ

**పులివెందుల, మే 9, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రజలు, పులివెందులలోని ప్రజలు న్యాయం వైపు నిలుస్తారో లేక నేరం వైపు నిలుస్తారో.. ఆలోచించి ఓటు అనేఆయుధంతో తీర్పు ఇవ్వాలని, ఐదేళ్లుగా పోరాడినా న్యాయం జరగకనే ప్రజాకోర్టులో న్యాయం కోసం నిలబడ్డానని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందులలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం జరిగిన ఇంటర్వ్యూలో కజిన్ కజిన్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారని, కానీ సొంత చిన్నాన్న హత్య చేయబడితే దాని న్యాయం కోసం జరుగుతున్న ఎన్నికలన్నారు. ఒకప్పుడు అన్నకోసం పాదయాత్ర చేశా.. ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డానని, న్యాయం గెలుస్తుందా? నేరం గెలుస్తుందా? అని ప్రపంచమంతా చూస్తోందన్నారు. జగనన్నకు కడప పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టడానికి హంతకుడైన వైఎస్ అవినాష్‌రెడ్డి తప్ప ఇంకొక మగాడు దొరకలేదా అని ఘాటుగా విమర్శించారు. పులి కడుపున పులే పుడుతుందని, ఎవరికీ భయపడేప్రసక్తే లేదన్నారు. వైఎస్ఆర్, వివేకా లాగా తాను ఎప్పటికీ మీ



గురువారం పులివెందులలో రోడ్‌షోలో షర్మిల

మధ్యనే ఉండి సేవ చేసుకునే భాగ్యం నాకు కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ అవినాష్‌రెడ్డి నిందితుడని సిబిఐ చేసిన ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నామన్నారు. కాల్ రికార్డ్స్, గూగుల్ టేక్స్ వంటి ఆధారాలన్నీ >>2

సజ్జల భార్గవరెడ్డిపై

## సిఐడి కేసు నమోదు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** సజ్జల భార్గవరెడ్డిపై సిఐడి అధికారులు కేసు నమోదు వేసారు. వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన ఇసి కేసు నమోదు చేయాలని సిఐడిని ఆదేశించింది. ఇసి ఆదేశాలతో 171ఎఫ్, 171జి.505(2). రెడ్ విత్120బీ ఐపీఎస్ సెక్షన్ల ప్రకారం సిఐడి కేసు నమోదు చేసింది. సిఎం జగన్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు చంద్రబాబు,ఆయన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సంఘం ఇప్పటికే కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీనిపై సిఐడి కేసు నమోదు చేసి విచారిస్తుంది.ఇక సిఐడి తాజాగా కేసు నమోదు చేసిన సజ్జల భార్గవ రెడ్డి వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు! >>2

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# ఆదాయం మూరెడు,వ్యయం బారెడు

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. సమర్థించవచ్చు.కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చు పెడితే అది వ్యక్తికి కానీ, వ్యవస్థకుకానీ, ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమి కొత్త విషయం కాదు.అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ఆ దేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. అంతకుముందు కూడా ఎన్నో ఆఫ్రికా దేశాలు ఎంతటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయో తెలియందికాదు. మనదేశంలో ఎన్నో రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కవేస్తే ఆర్థికనిపుణులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగా ఉంది. జీతాలు ఇవ్వడానికే వెతుక్కోవలసిన దుస్థితి నెలకొన్నది. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు ముఖ్యంగా కూటమి నేతలు చేస్తున్న వాగ్దానాలు, హామీలు విస్తుపోయేలా చేస్తున్నాయి. అవన్నీ సంపూర్ణంగా పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు వెచ్చించాల్సి వస్తుందో నేతలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ రాబడి కన్నా ఖర్చు పెరిగిపోయింది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం అందుకోలేని విధంగా పెరుగుతున్నది. ప్రతి అవసరానికి అప్పుల మీద అప్పులు చేయాల్సి వస్తున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు అన్ని కలిపి పది లక్షల కోట్లరూపాయలకుపైగా ఉండవచ్చునని అంచనా. వీటికి యేటా వేలాది రూపాయల వడ్డీ కడుతున్నారు. తెలంగాణలో ఇంతటి పరిస్థితి లేకపోయినా ఆర్థికంగా ఇబ్బందికరంగానే ఉంది. ఈ తరుణంలో నేతలు ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే ఎన్ని నిధులు కావాలో? ఎక్కడి నుంచి తెస్తారో అంతుపట్టకుండాపోతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏ మేరకు సహాయ కార్యక్రమాలు అందించగలుగుతాం, వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ,ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. తెలంగాణ ప్రభుత్వాన్నే తీసుకుందాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టింది. ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలుకు శ్రీకారం చుట్టారు. నేడో, రేపో రైతు భరోసా పథకం కింద మిగిలిపోయిన రైతులకు నిధులు జమచేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆగస్టు 15నాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి పదేపదే హామీలు ఇవ్వడమే కాదు దేవుళ్లపై ప్రమాణం చేసి చెబుతున్నారు. మరొకపక్క గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక లక్షలాది కోట్ల రూపాయల అప్పులు మిగిల్చిందని విమర్శలు సంధించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి తాము అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నర యేళ్లలో రాష్ట్రఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న డిసెంబరులోనే శ్వేతపత్రం విడుదలచేసింది. వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతో పోలిస్తే ఆదాయ వనరుల్లో అందుకు అనుగుణంగా పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. రాష్ట్రం మొత్తం అప్పులు దాదాపు ఆరులక్షల డెబ్భైఒక్కవేల కోట్లకుపైగా చేరుకున్నది. ఈ అప్పులతో యేటా రుణాలు తిరిగిచెల్లించే భారం 2014-15లో ఆరు వేల తొమ్మిదివందల యాభైనాలుగు కోట్లు కాగా, మొన్న ఆర్థిక సంవత్సరం నాటికి ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పైతొమ్మిది కోట్లకు చేరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలు పూర్తి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుందో అంచనాలు వేస్తున్నారు. ఇందుకోసం కొత్తఅప్పులు చేయడం,లేక ఉన్నపథకాల్లో కోత విధించి అమలు చేయడమో వేచిచూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు గుప్పించారు, గుప్పిస్తున్నారు. ఏదిఏమైనా రెండు ప్రభుత్వాలూ శక్తికి మించిన అప్పులే చేశాయి.ఇప్పుడు హామీలన్నీ పూర్తి చేయాలంటే ఆ స్థాయిలో నిధులు సమకూర్చడం ఎలా సాధ్యమవుతుందనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. అప్పులు తేవడంలో ఇప్పటికే పరాకాష్ఠకు చేరుకున్నాం. ఆదాయం పెంచుకునేందుకు ఇక మిగిలింది పన్నులే. ఉన్న పన్నులే ప్రజాజీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి.ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉంది.

దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్ప పనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

## ప్రజావాక్కు



### మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకుమాతృభాషా మాధ్యమాన్నే అమలుచేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవతరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎం.రామ్‌ప్రసాద్, కర్నూలు

### రాజకీయం తీరు మారాలి

నేటి రాజకీయాలలో ఆశయాలు కాస్త ఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలనుపరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి.పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది.మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-టి. తులసీమోహన్, గుంటూరుజిల్లా

### భూ కబ్జాలను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న భూముల విలువలతో భూకబ్జాదారులు కూడా ఎక్కువ అవుతున్నారు. మండలకేంద్రాలలో ఎంతోవిలువైన ఇళ్ల స్థలాలు, కాలనీలలోనిస్థలాలు కబ్జాదారులకు గురి అవుతున్నాయి. గత సంవత్సర కాలం నుండి ఇంటి స్థలాల యజమానులు భూకబ్జాలపై పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినకూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. భూ కబ్జాల గురించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేయాలి.

-ఆర్. రవీందర్, జనగామ

### ప్రతిపక్షం కాదు ప్రజలు ముఖ్యం

దేశంలో పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మహిళలపై అత్యాచారాలు,అపజయాలు, హింస, అసమానతలను నిర్మూలించటంలో బిజెపి పాలకులు విఫలమయ్యారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆధీనంలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనపరుచుకుని దేశంలో ఏక పార్టీ పాలన కిందకి వచ్చే పనులు చేస్తున్నారు. ఇలా చేయడం న్యాయమా అని ప్రశ్నిస్తున్న గొంతులను అధికార బలం ఉపయోగించి నొక్కేస్తున్నారు. దేశంలో ఎన్నో దారుణాలు, ఘోరాలు, శృతిమించి రాగానపడుతున్నాయి.

-ఎమ్. వినోద్, హైదరాబాద్

### ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దేశంలో గ్రామాలలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ, జాతీయ ఉపాధి పథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరుగాంచింది.అయితే ఈపథకం ప్రవేశపెట్టి 18 సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కింద యేటా పదివేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేదప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీడబ్బులు అందక, డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలక నగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికితోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టు నుండి వెలువడుతున్న కాలుష్యం గాజువాక, మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగాకమ్మేయడం వలన ప్రజలు అనేక వ్యాధుల బారినపడుతున్నారు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి.

-సి. రాజేందర్ , విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మహిళా రైతుకు ఏదీ సాధికారత!

**వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు.**

**డి.జె.మోహన రావు**

రెండువేల ఇరవైఆరు సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా జరుపుకోవాలని ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2024 మే నెల రెండవ తేదీన ఆమోదించింది. అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం 2026 అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళా రైతులు ఎదుర్కొంటున్న అడ్డంకులు, సవాళ్లకు వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు చర్యలను అవలంభించడానికి, వ్యవసాయంలో లింగ సమానత్వం, మహిళా సాధికారతకు ఒక వేదికగా ఉపయోగపడనుంది. ఆహారాన్ని ఉత్పత్తి చేయడం, ప్రాసెస్ చేయడం, పంపిణీ చేయడం, వినియోగించడం లాంటి మొత్తం ప్రక్రియలను అగ్రిఫుడ్ సిస్టం లేదా వ్యవసాయ ఆహార వ్యవస్థ అని అంటారు. ఇందులో వ్యవసాయ కార్యకలాపాలు,ఆహార ఉత్పత్తి, సరఫరా గొలుసులు, ఆహార ఎంపికలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక కారకాలు ఉంటాయి. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఎ.ఓ) 'ఆహార వ్యవసాయవ్యవస్థలో మహిళల స్థితి' పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ప్రధానంగా 15-24సంవత్సరాల వయసు గల యువతులకు అధిక జీవనోపాధిని కలిగిస్తుంది. ప్రపంచ వ్యవసాయ కార్మిక శక్తిలో మహిళలు 43 శాతం మంది ఉన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు 60 శాతం నుండి 80 శాతం వరకు ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. మరో నివేదిక 'అన్ జస్ట్ క్లైమేట్'లో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో వాతావరణ మార్పు, అసమాన ప్రభావాన్ని తెలిపింది. దీర్ఘకాల సగటు ఉష్ణోగ్రతలలో కేవలం ఒక డిగ్రీ సెల్సియస్ పెరుగుదల పురుషనేతృత్వ కుటుంబాలతో పోల్చితే స్త్రీనేతృత్వ కుటుంబాల మొత్తం ఆదాయంలో 34 శాతం తగ్గుదలకు దారితీస్తుందని వెల్లడించింది. ఇక మనదేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం మొత్తం మహిళా ప్రధాన కార్మికులలో 55శాతం వ్యవసాయ కార్మికులు, 24 శాతం సాగుదారులు. కేవలం 12.8 శాతం మాత్రమే మహిళా యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. ఇది వ్యవసాయంలో లింగ అసమానతను ప్రతిబింబిస్తుంది. వార్షిక పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 ప్రకారం వ్యవసాయంలో అత్యధికంగా మహిళా కార్మికుల పంపిణీ 64.40 శాతంగా ఉంది. వీరిలో గ్రామీణ ప్రాంతాల్లో 76.20 శాతం, పట్టణ ప్రాంతాల్లో 11.70గా నమోదైంది. విత్తనాలు నాటడం, కలుపు తీయడం, పంటకోత, గడ్డికోత, పత్తిసేకరణ, విత్తనాలను వేరు చేయడం, నర్సరీ నిర్వహణ లాంటి వ్యవసాయ పనులతోపాటు పశువుల పాలు పితకడం, పాల ప్రాసెసింగ్, నెయ్యి తయారీ, పౌల్ట్రీ రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. సాగుదారులుగా, వ్యవస్థాపకులుగా, కార్మికులుగా బహుళ పాత్రల్లో మహిళలున్నారు. వ్యవసాయంలో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల మహిళలకే కాకుండా సమజానికి, ఆర్థిక వ్యవస్థలకు, పర్యావరణానికి ప్రయోజనాలు ఉంటాయి. ఆహార భద్రత పెరుగుతుంది. మహిళలకు వనరుల శిక్షణ అందుబాటులో ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పాదకతను 20 శాతం వరకు పెంచవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహార భద్రత మెరుగుపడుతుంది. వ్యక్తిగతంగానే కాకుండా వారి కుటుంబాలకు ఆదాయం ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. ఇది పేదరికాన్ని తగ్గించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి దోహదపడుతుంది. వారి కుటుంబానికి మెరుగైన పోషకాహారాన్ని అందిస్తుంది. పురుషుల కంటే పర్యావరణాన్ని ఎక్కువగా రక్షించగలరు. స్త్రీలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధికి



సంబంధించి వారి ప్రయోజనాలను మరింత పెంచుకోవడానికి నిర్దిష్ట వ్యూహాలను అనుసరిస్తారు. కార్మికుల నుండి ఆవిష్కర్తలు,నిర్వాహకులుగా మారుతారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతను నిర్ధారించడంలో, స్థానిక వ్యవసాయ జీవవైవిధ్యాన్ని సంరక్షించడంలో మహిళలకు నిర్ణయాత్మక పాత్ర ఉందని అనుభావిక ఆధారాలు ఉన్నాయి. రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి వివిధ సహజ వనరుల సమగ్ర నిర్వహణ వినియోగానికి గ్రామీణ మహిళలు బాధ్యతవహిస్తారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమానికి అవసరం. వ్యవసాయోత్పత్తి, ఆహార భద్రత, ఆహారం, పిల్లల పోషణపై సానుకూల ప్రభావం చూపుతుంది. భూమి, పశువుల యాజమాన్యం, సమాన వేతనం, నిర్ణయం తీసుకునే సంస్థలలో భాగస్వామ్యం, ఆర్థిక సేవల అందుబాటు విషయంలో వారు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారు. ఒకే పరిమాణంలో స్త్రీ, పురుషులు నిర్వహించే పొలాల మధ్య భూ ఉత్పాదకతలో లింగ వ్యత్యాసం 24 శాతం ఉంది. మహిళలు పురుషులు సంపాదించే దానికంటే 20 శాతం తక్కువ సంపాదిస్తున్నారు. తక్కువ,మధ్య ఆదాయ దేశాల మహిళలకు 2017లో 25శాతంగా ఉన్న ఇంటర్నెట్ అందుబాటు 2021 వచ్చే సరికి 16శాతానికి పడిపోయింది. బ్యాంకింగ్ అందుబాటులో లింగ వ్యత్యాసం 9శాతం నుండి ఆరు శాతానికి పడిపోయింది. ఆహార అభద్రతలో అంతరం 2019లో 1.7శాతం పాయింట్ల నుండి 2021 నాటికి 4.3 శాతానికి పెరిగింది. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్ ఇండికేటర్ 5.ఎ.1పై నివేదించే 46 దేశాలలో 40 దేశాల్లోని మహిళల కంటే పురుషులకు వ్యవసాయ భూమిపై ఎక్కువ యాజమాన్యం హక్కులున్నాయి. గత ఇరవై ఏళ్లల్లో చాలా ప్రాంతాలలో వ్యవసాయంలో మహిళల వాటా తగ్గుతోంది. కొన్ని ప్రదేశాలలో స్త్రీలకు పనిగంటలు ఎక్కువ. మనదేశంలో భూ యాజమాన్య హక్కులు పురుషులతో పోల్చితే స్త్రీలకు తక్కువ. పశుయాజమాన్యంలో కూడా లింగ వివక్షత ఉంది. మహిళల పని పరిస్థితులు పురుషుల కంటే అధ్వాన్నంగా ఉన్నాయి. ఎక్కువ శాతం మహిళలు సొంతంగా భూములు, వనరులను కలిగిలేరు. గ్రామీణ మహిళలలో తక్కువ అక్షరాస్యత కారణాన వారికి వ్యవసాయంలో వారికి ఆధునిక సాంకేతికలపై అవగాహన కొరవడుతోంది. శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరు అవుతున్నారు. లింగ వివక్ష వలన మహిళల భాగస్వామ్యం తక్కువగాఉంది.సకాలంలో రుణాన్ని, పండించిన ఉత్పత్తులకు సరసమైన ధరలు పొందలేకపోతున్నారు. కొన్ని కుటుంబాలలో ఇంకా లింగ వివక్షత కొనసాగుతుంది. స్త్రీలు వేతనం పొందని గృహ పనులలోనే ఉంటున్నారు. వ్యవసాయ కార్మికులుగా పురుషుల కంటే స్త్రీలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మహిళా రైతుల హక్కులు కీలకం. భూమి,రుణం,నీరు,విత్తనాలు,మార్కెట్ల వంటి వనరులు పొందడంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి. మహిళా రైతులకు సాంకేతికత శిక్షణ అవసరం. ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తే ఇంటి నుండే శిక్షణపొందే అవకాశంఉంటుంది. ఉత్పత్తులకు కావలసిన వనరులను పొందడానికి అంతర్జాల సౌకర్యం ఉపయోగపడుతుంది. నిర్బంధ సామాజిక నిబంధనలను మార్చడానికి లింగ, పరివర్తన విధానాలు ఖర్చుతో కూడుకున్నవి.అయితే అధికరాబడిని కలిగి ఉంటాయి.ఆహార భద్రత పోషకాహార ఫలితాలనుపెంచడానికి అగ్రిఫుడ్ వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికివ్యవసాయ విస్తరణకు మహిళల ప్రాప్యతను మెరుగుపరచడం చాలాముఖ్యం.వ్యవసాయ ఉత్పాదకతలో లింగ అంతరాన్ని, అగ్రిఫుడ్ సిస్టమ్ ఉపాధిలో వేతన అంతరాన్ని తొలగిస్తే ప్రపంచ స్థూలదేశీయోత్పత్తి ఒకశాతం లేదా దాదాపు ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లు పెరుగుతుంది. ఇది ప్రపంచ ఆహార అభద్రతను సుమారు రెండు శాతం తగ్గించి ఆహార అసురక్షిత వ్యక్తులసంఖ్యను45మిలియన్లమేర తగ్గిస్తుంది. ●

# నీటి వృధాను అరికడితే చాలు!

**జోస్యుల వేణుగోపాల్**

ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన మానవుని విధ్వంసంతో వాతావరణంలో చోటుచేసుకున్న పెనుమార్పులు ప్రపంచ వ్యాప్తంగా పెను విధ్వంసాలు సృష్టిస్తూ, అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి వల్ల ఉష్ణతాపంతో భూగోళం నిప్పుల ఉప్పెనలు కురిపిస్తోంది. సునామీలు, టోర్నడోలు, భూకంపాలతో తన విధ్వంసానికి కారణమైన మనిషిపై పగతీర్చుకుంటోంది. గత నెల ఏప్రిల్‌లోనే 45డిగ్రీలు దాటుతున్న ఎండలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. చాలా చోట్ల బిందె నీటికోసం పరుగులు పెట్టాల్సివస్తోంది. శాశ్వతంగా అధికారం అనుభవించడానికి నిరంతరం పటిష్టమైన ప్రణాళికలు రచించగలిగిన రాజకీయ యంత్రాంగాలు, ప్రకృతి వనరులను కాపాడడం కోసం అందులో పది శాతం సమయం కూడా కేటాయించడం లేదనేది వాస్తవం. పాలకులెందరు మారినా ప్రజల ప్రారబ్ధం మాత్రం మారదు. వరుసగా రెండు సంవత్సరాలు వానలు పడకపోయినా పంటలెండకుండా, భూగర్భజలాలు నిండుకునేలా నీటి నిల్వలకు శాశ్వత ప్రణాళికలు లేక దశాబ్దాలు గడుస్తోంది. దేశవ్యాప్తంగా నీటికోసం విచక్షణారహితంగా వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వుతూ భూమిని నిలువునా బద్దలు చేస్తున్నారు. బోరుబావులు పసిపిల్లలకు మృత్యుకుహరాలుగా మారడం తప్ప ప్రయోజనం లేదు. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ మైళ్లదూరం నడిచి కావళ్లతో నీళ్లు తెచ్చుకుంటున్న దుస్థితి. వాటర్ ఫిల్టరింగ్, బాటిలింగ్, ప్యాకింగ్, ఎక్స్‌పోర్టింగ్ విధానాలు వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాల్లో డబ్బులు పెట్టి కొనుక్కోవడానికి తాగునీరు దొరుకుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కరవు కన్నీరు పెట్టిస్తోంది. చాలాచోట్ల రెండు,మూడు రోజులకొకసారి మున్సిపల్ వాటర్ సప్లయ్ చేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుక్కుంటున్న పరిస్థితి ఎప్పుడో మొదలైంది. పిల్లలను నులకమంచాల మీద కూర్చోబెట్టి స్నానాలు చేయించి ఆ నీరు వృధాకాకుండా కింద బేసిన్‌లో పట్టుకుని ఇతరాత్ర కొన్ని అవసరాలకు వాడుతున్న విధానం చూస్తుంటే వారు నీటికి ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. వర్షపు నీరు సముద్రం పాలు కాకుండా ఒడిసి పట్టుకున్నవాళ్లే పాలకులు. నీటి నిల్వ ప్రణాళికలే లేక యాభైశాతం నీరు ప్రతి సంవత్సరం వ్యర్థంగా



సముద్రం పాలవుతున్న తీరు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అనేక రాష్ట్రాల మధ్య జలవివాదాలు నడుస్తున్నా, రాజకీయ ఎజెండాలే లక్ష్యంగా కేంద్రం వాటిని త్వరితగతిన పరిష్కరించడం లేదు. భారీ, మధ్యతరహా, చిన్ననీటి ప్రాజెక్టులు ఎన్నికల ఎజెండాలుగా మారి నిర్మాణానికి దశాబ్దాల సమయం పట్టడం మన దౌర్భాగ్యం. రకరకాల ప్రాజెక్టులతో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయని గమనించిన పెద్దలు కొంత మంది చెరువులను, కాలువలను సైతం ఆక్రమించి నీటినిల్వ సామర్థ్యాలకు గండికొడుతున్నారు. దిగుడు బావులు, కుంటలు, చెరువులు పూడికతీతలకు నోచుకోక మట్టినిండిపోయి భూమిలో కలిసిపోతున్నాయనేది కాదనలేని సత్యం. ప్రతిరాష్ట్రంలోనూ అధికారిక లెక్కల్లో వేల చెరువులు కాగితాలమీదుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో వందలు కూడా ఉండవు. బ్రిటిష్ వారి పరిపాలనలోనే సర్ ఆర్థర్ కాటన్ నదులు అనుసంధానాన్ని ప్రతిపాదించినా నాటికిఇంతగా ఇంజినీరింగ్ ప్రమాణాలు పెరగకపోవడం, పాలకులకు ఈ రంగంపై అవగాహన, శ్రద్ధలేమితో కూడుకున్న అలసత్వం,అన్నింటికి మించి ఆర్థిక వనరులు సమీకరించలేకపోవడం వల్ల ప్రతిపాదలన్నీ కాగితాలకే పరిమితమై పూర్తి స్థాయి అమలుకు నోచుకోలేదు. కొన్నిచోట్ల వరదలు మరికొన్ని ప్రాంతాల్లో కరవులు, దీని పరిష్కారానికి నదులను అనుసంధానం చేస్తే అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సౌకర్యం కలిగిస్తూ వరదలను కూడా అరికట్టవచ్చునేది పెద్దలు చెప్పింది. కానీ దురదృష్టవశాత్తు నదులను అనుసంధానం చేస్తున్నామంటేనేమో బిందెలతో నీళ్లు, నదీస్నానాలు చేయాలంటే జల్లులతో తడిసే ఒళ్లు, పొలానికి నీళ్లందించడమంటే నీటి బిందువులతో తడులు, ఇదీ మన పరిస్థితి.నదులను చెరువులకు, కుంటలకు కాలువల ద్వారా లింక్ చేస్తూ పూర్తిసామర్థ్యంతో వర్షపు నీటిని నిల్వ చేస్తేనే మూడు పంటలు పండేందుకు, తాగునీటికి సంవత్సరం మొత్తంపుష్కలంగా నీరు లభ్యమవడంతోపాటు భూగర్భజలాలు పెరుగుతాయి. నీటివృధాను అరికట్టేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. అధునాతనమైన స్విమ్మింగ్ పూల్స్‌కు వాటర్ ఫౌంటైన్‌లకు అనుమతులు నిరాకరించాలి. నీటి కాలుష్యాన్ని నివారించి ప్రతి నీటి బొట్టును విలువైనదిగా పరిగణించాలి. వృక్షాలు, జీవరాశులతో కూడిన ప్రకృతిని పరిరక్షించిన నాడు వైపరీత్యాలు సంభవించకుండా భూతాపానికి విముక్తి కలుగుతుంది. లేకుంటే వెనుకటి కాలంలో నీటి కరవు సంభవించినప్పుడు తట్టుకోలేని ఓ కవి 'పరమేశా గంగ విడుము, పార్వతి చాలున్' అన్నట్లుగా ఆ శివుణ్ణి ప్రార్థించడం తప్ప చేయగలిగిందేమీ లేదు. ●

# కఠిన నిర్ణయాలతోనే బెట్టింగ్‌కు చెక్

**కైలసాని శివప్రసాద్**

తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన ఒక విద్యార్థి రెండు రోజుల క్రితం ఆత్మ హత్య చేసుకున్నాడు. ఐపియల్ క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్ పెట్టి 25 లక్షల రూపాయలు నష్టపోవడంతో ఆ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆ 25లక్షల రూపాయలను యాప్‌లలో లోన్ తీసుకున్నట్లు విద్యార్థి తన సూసైడ్ నోట్‌లో తెలిపాడు. ఇది చాలా బాధాకరం. దురదృష్టకరం. ఇటువంటి దుర్ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలలో గత కొన్ని సంవత్సరాలుగా అనేకం జరిగాయి. దురదృష్టవశాత్తూ కొన్ని ఘటనలు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తల్లిదండ్రులు అనేకమంది పరువుపోతుందని భావించి ఆస్తులు అమ్మి మూడో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా తమ పిల్లలు బెట్టింగ్‌ల కొరకు చేసిన అప్పులు తీరుస్తున్నారు.50 ఓవర్ల వన్డే మ్యాచులు జరుగుతున్నప్పుడు బెట్టింగ్ అనే పదమే వినపడేది కాదు. 2007 సంవత్సరంలో 20 ఓవర్ల ఐపియల్ మ్యాచ్‌లు ప్రారంభమైన నాటి నుంచి బెట్టింగ్ మహమ్మారి చాపకింద నీరులా వ్యాపించి ప్రస్తుతం మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడం గమనార్హం. గతంలో సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు కొందరు, బలమైన వ్యాపారవేత్తలు బెట్టింగ్‌లు పెడుతూ ఉండేవారు. అందువలన గతంలో పోలీసు అధికారులు బెట్టింగ్ నిర్వహించే వారిని పట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. వారూ వీరూ అని కాకుండా చిన్నపాటి ఉద్యోగస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, చిరు వ్యాపారస్తులు, రైతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఛోటామోటా రాజకీయ నాయకులు లాంటి అన్నివర్గాల వారు బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. వీరితోపాటూ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ప్రస్తుతం అధికంగా అప్పులు చేసి బెట్టింగ్‌లు పెడుతున్నారు. వీరిదే ప్రస్తుతం ప్రధాన సమస్య. వీరంతా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియకుండా వివిధ మార్గాలలో లక్షలాది రూపాయలు అప్పులు చేసి బెట్టింగ్‌లో నష్టపోయి ఆ అప్పు తిరిగి చెల్లించలేక తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. పర్యవసానంగా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి. గతంలో మ్యాచ్ విజయంపైనే బెట్టింగ్ జరిగేది. ఈ బంతిలో సిక్స్ కొడతారు? సిక్స్ కొట్టరు? ఈ బంతికి ఫోర్ కొడతారు? ఫోర్ కొట్టరు?ఈబంతికి అవుట్ అవుతారు? అవుట్



అవ్వరు? అనే విధంగా ప్రతి బంతికి ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉంది. విద్యార్థులు, నిరుద్యోగ యువకులు బెట్టింగ్ పెట్టే వారిలో అధికం అవ్వడంతో ప్రస్తుతం ఈ విధంగా బంతి బంతికి బెట్టింగ్ నిర్వహణ జరుగుతూ ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మహాకవి శ్రీశ్రీ ఒకానొక సందర్భంలో కుక్కపిల్లా, సబ్బుబిల్లా, అగ్గిపుల్లా కాదేది కవితకనర్హం అన్నారు. అదే రీతిలో బెట్టింగ్‌కు ఒక్క క్రికెట్ అవసరం లేదు అని ప్రస్తుతం బెట్టింగ్ నిర్వహించేవారు, బెట్టింగ్ పెట్టేవారు రుజువు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతూ ఉండడం బెట్టింగ్ రాయుళ్లకు డబుల్ బొనాంజా తగిలినట్లుగా ఉంది. అధికారంలోకి ఏ పార్టీ వస్తుంది? ఎన్ని సీట్లతో అధికారంలోకి వస్తుంది? అనే విషయాలతోపాటు పలు నియోజకవర్గాలలో పలువురి ప్రముఖ నాయకుల విజయాలపైనా, వారి మెజారిటీలపైనా రెండు తెలుగు రాష్ట్రాలలో బెట్టింగ్ రూపంలో ఇప్పటికే కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు బలంగా వార్తలు వస్తున్నాయి. వీరిలో యువకులు అధికంగా ఉన్నట్లుతెలుస్తోంది.కనుక బెట్టింగ్ భూతం విద్యార్థులను, యువకులను కబళించకమునుపే ప్రభుత్వం, సంబంధిత అధికారులు బెట్టింగ్ పెడుతున్న వారిని, బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని పూర్తిస్థాయిలో నివారించవలసిన అవసరం అధికంగా ఉంది.ప్రస్తుత పరిస్థితుల్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితో పాటూ బెట్టింగ్ పెడుతున్న వారిపట్ల కూడా పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించవలసిన అవశ్యకత ఏర్పడిందనడంలో ఎటువంటి సందేహం లేదు. బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారికి కూడా సమానస్థాయిలో కఠిన శిక్షలు పడే విధంగా అవసరమైన చట్టాన్ని రూపొందించవలసిన బాధ్యత రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మట్కా మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు అధికారులు చాలా అమోఘమైన కృషి చేశారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలను పీడిస్తున్న బెట్టింగ్ రోగాన్ని నిర్మూలించేందుకు అంతకు రెట్టింపు స్థాయిలోకృషి చేయవలసిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్ర పోలీసులపై ఉందనేది నిర్వివాదాంశం. తమకు సంబంధం లేనివిషయం అని నిమ్మకు నీరెత్తినట్లు ఉండకుండా తన పరిసర ప్రాంతాలలో బెట్టింగ్ నిర్వహిస్తున్న వారితోపాటూ బెట్టింగ్ పెడుతున్న వారి వివరాలు కూడా సంబంధిత పోలీసు అధికారులకు ఇవ్వవలసిన బాధ్యత పౌరసమాజంపై ఉంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ ప్రజలలో మరింత బాధ్యత పెంచేందుకు సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి ఇచ్చే విధంగా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటే కచ్చితంగా బెట్టింగ్‌ను కూకటివేళ్లతో సహా పెకిలించి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. ●

# విమర్శలు చేసేముందు మా మేనిఫెస్టో పూర్తిగా చదవండి!



## ప్రధానిమోడీకి ప్రియాంకగాంధీ సలహా

**రాయ్‌బరేలి, మే 9:** కాంగ్రెస్‌మేనిఫెస్టోను విమర్శించేముందు మా మేనిఫెస్టోను ప్రధాని మోడీ పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిప్రియాంక గాంధీ వాద్రా ఎద్దేవాచేసారు. కాంగ్రెస్ పార్టీకనుక అధికారంలోకివస్తే అయోధ్య రామమందిరంపై బాబ్రితాళం వేస్తుందని చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

తమ పార్టీ కోర్టు తీర్పులను గౌరవిస్తుందని ఆమె స్పష్టంచేసారు. బిజెపికి ఈసారి 400 స్థానాలు రావాలని ఆదిశగా పనిచేస్తామని ప్రధాని మోడ ీప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎప్పటికీ 370వ అధికరణాన్ని తిరిగి తీసుకు రాలేదని, అలాగే అధికారంలోకి వస్తే రామమందిరంపై బాబ్రితాళం మళ్లీవేసేస్తుందని విమర్శించారు.

ఇది పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు ఇప్పటికే స్పష్టంచేసిందని, కోర్టు తీర్పును గౌరవిస్తుందని తెలిపారు. మేం గతంలో కనుక చేసి ఉంటే భవిష్యత్తులో చేస్తామని, కోర్టు తీర్పులు గౌరవించే సాంప్రదాయం తమ పార్టీకి ఉందని ఆమెస్పష్టంచేసారు.

అలాగే ఆదాని, అంబానిల పేర్లను మోడీ ప్రస్తావించడంపైనా ఆమె స్పందించారు. ఈసారి వారిద్దరిపేర్లుప్రస్తావించని రాహుల్ వారినుంచి ఎంతమొత్తం అందుకున్నారో చెప్పాలంటూ మోడీ డిమాండ్‌చేసిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రియాంక స్పందిస్తు ప్రధాని ముందు మా మేనిఫెస్టోను పూర్తిగా చదివి అర్థంచేసుకోవాలని ఆ తర్వాతనే వ్యాఖ్యానించాలని సూచించారు. ఆయన ప్రధాని మంత్రి తనకంటే పెద్దవారని అయినా కూడా తాను చిత్తశుద్ధితో ఆయనకు సలహా ఇస్తున్నానని, ముందు మేనిఫెస్టోచదివి ఆతర్వాత కామెంట్‌చేయాలని అన్నారు. ఇప్పటికీ ఆయన చదవలేదని, ఆయన మెదడుకు ఏది తోస్తే ఏది ఆలోచన వస్తే అదే మాట్లాడుతున్నారని అన్నారు. ఆయన చేస్తున్న వ్యాఖ్యలకు మా మేనిఫెస్టోకు పూర్తిభిన్నంగా ఉన్నాయన్నారు.

# 'పోల్' పదనిసలు



గురువారం న్యూఢిల్లీలో బైక్‌ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆప్ కార్యకర్తలు

## నాయిబ్‌సింగ్ సర్కారును కూలిస్తే మద్దతిస్తాం

### కాంగ్రెస్ పార్టీకి జెజెపి దుష్యంత్ బంపర్ ఆఫర్



**చండీఘర్, మే 9:** ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు హర్యానాలోని నాయిబ్‌సింగ్ సైనీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో ఇపుడు అనిశ్చితిలో పడిన బిజెపి ప్రభుత్వం మరింత సంక్షోభంలోకి వెళుతోంది. తొలిసారి మద్దతిచ్చి తర్వాత ఉపసంహరించుకున్న మాజీ మిత్రుడు జెజెపి అధినేత దుష్యంత్ చౌతాలా విశ్వాసపరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం మద్దతు కోల్పోతున్నదని చెపుతూ గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖరాసారు. జెజెపి ఇప్పటికే గవర్నర్‌కు లేఖరాసి తాము బిజెపికి మద్దతివ్వడంలేదని స్పష్టంచేసింది. అంతేకాకుండా మరే ఇతర పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు ముందుకు వచ్చినా మద్దతిస్తామని ప్రకటించింది. దుష్యంత చౌతాలా జన్‌నాయక్ జనతాపార్టీకి జాతీయ ఉపాధ్యక్షుడుగాఉన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇపుడు బిజెపికి పక్కలో బల్లెంలా తయారయ్యారు. బిజెపి ప్రభుత్వం విశ్వాసపరీక్షలో మెజార్టీని నిరూపించుకోవాలని సవాల్‌చేసారు. ఖట్టర్ ప్రభుత్వంలో దుష్యంత్‌చౌతాలా డిప్యూటి సిఎంగా కూడా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఖట్టర్ రాజీనామా తర్వాత బిజెపి జెజెపిని కూడా వదులుకుంది. అంతేకాకుండా సైని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఇపుడు కర్నాల్ పార్లమెంటరీ స్థానానికి పోటీలో ఉన్నారు. ఈపరిస్థితుల్లో జెజెపి తాము సైని ప్రభుత్వానికి మద్దతివ్వలేమని స్పష్టంచేయడంతో ఇపుడు నాయిబ్‌సింగ్‌సైనీ ప్రభుత్వం విధిగా విశ్వాసపరీక్షలో నెగ్గి తనమెజార్టీని నిరూపించుకోవాల్సి వస్తోంది. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీలోప్రస్తుతం 88 మంది మాత్రమే ఉన్నారు. బిజెపికి 40 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాంగ్రెస్ పార్టీకి 30 జెజెపికి 40 మంది ఎమ్మెల్యేలున్నారు. ఐఎన్ఎల్‌డి, హర్యానా లోక్‌హిత్‌పార్టీలు ఒక్కొక్కరు ఎమ్మెల్యే ఉన్నారు. మరో ఆరుగురు స్వతంత్రులు కూడా గెలిచారు. బిజెపి ప్రభుత్వం ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో కొనసాగుతోంది. మొత్తం ఆరుగురు స్వతంత్రుల్లో ముగ్గురు మద్దతును ఉపసంహరించుకున్నారు. ఇదిలా ఉంటే హర్యానా కాంగ్రెస్ శాసనసభా పక్ష పార్టీ గవర్నర్‌ను కలిసిచర్చించేందుకు నిర్ణయించింది. బిజెపి ప్రభుత్వం మైనార్టీలో పడిందని, రాష్ట్రపతి పాలన వెంటనే అమలుచేయాలని, తాజా ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేయాలని డిమాండ్‌చేస్తోంది.

ఈనెల 25వ తేదీ హర్యానాలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అలాగే వచ్చే అక్టోబరులో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్న రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తి సంక్షోభంలో చిక్కుకోవడం ఇపుడు బిజెపి పెద్దలకు సైతం శిరోభారంగా మారుతోంది. అంతేకాకుండా జెజెపి అధినేత మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకుకాంగ్రెస్ పార్టీ కృషిచేస్తే అందుకు సంపూర్ణమద్దతిస్తామని ప్రకటించారు. దీనిపై మాజీ సిఎం భూపేందర్‌సింగ్ హూడా మాట్లాడుతూ మద్దతు ఇవ్వబోమని వారు గవర్నర్‌కు లేఖరాస్తే అప్పుడు కాంగ్రెస్‌పరంగా పరిశీలిస్తామని అన్నారు.



## 18 యేళ్లకే ట్రంప్ చిన్న కుమారుడి రాజకీయ రంగ ప్రవేశం!

**వాషింగ్టన్, మే 9:** వచ్చే వారమే హైస్కూల్ నుంచి గ్రాడ్యుయేట్ కానున్న బ్యారన్ ట్రంప్ రాజకీయాల్లోకి రానున్నారు. పార్టీ కన్వెన్షన్‌కు ఆయన ఫ్లోరిడా ప్రతినిధిగా వెళ్లనున్నారు. 'రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్'కు ఫ్లోరిడా నుంచి ప్రతినిధిగా పంపనున్నట్లు పార్టీ ఛైర్మన్ ఇవన్ పవర్ బుధవారం వెల్లడించారు. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్ పోటీ చేయనున్నట్లు విషయం తెలిసిందే. ఆయన ఎంపిక అధికారికంగా ధ్రువీకరించేందుకు జులైలో పార్టీ కన్వెన్షన్ జరగనుంది. దీనికి ఫ్లోరిడా నుంచి 41 మంది ప్రతినిధులు వెళ్లనున్నారు. వారిలో బ్యారన్ ట్రంప్ ఒకరని పవర్ వెల్లడించారు. బ్యారన్ ట్రంప్ ఇప్పటి వరకు ప్రపంచానికి దూరంగా ఉంటూ వచ్చారు. మార్చిలో ఆయనకు 18 ఏళ్లు వచ్చాయి. వచ్చేవారమే హైస్కూల్ నుంచి గ్రాడ్యుయేట్ కానున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం 'హష్‌మనీ కేసు'లో ఆయన విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు ట్రంప్ ఇతరవారసులైన డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్, చిన్న కుమార్తె టిఫనీ సైతం పార్టీ తరఫున ఫ్లోరిడా ప్రతినిధులుగా వ్యవహరించనున్నారు. పార్టీ కన్వెన్షన్ విస్కాన్సిన్‌లోని మిల్వాకీ నగరంలో జులై 15-18 మధ్య జరగనుంది.

## ఫిర్యాదు వెనక్కితీసుకున్న సందేశ్‌ఖలీ మహిళలు

### తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకున్నారని బిజెపిపై ఆరోపణలు!



**కోల్‌కత, మే 9:** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలీకి చెందిన ఇద్దరు మహిళలు యూటర్న్ తీసుకున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేతలపై అత్యాచారం ఫిర్యాదును ఒక మహిళ, ఆమె అత్త వెనక్కి తీసుకున్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు బిజెపికి చెందిన వ్యక్తులు తెల్లకాగిదాలపై తమ నుంచి సంతకాలు తీసుకున్నారని వారు ఆరోపించారు. సందేశ్‌ఖలీ ఘటనలో పార్టీ పాత్ర ఉందని ఒక బిజెపి కార్యకర్త పేర్కొన్న వీడియో క్లిప్ సోషల్ మీడియోల వైరల్ అయ్యింది. కాగా, ఈ పరిణామం నేపథ్యంలో సందేశ్‌ఖలీకి చెందిన మహిళ మీడియాతో మాట్లాడింది.

జాతీయ మహిళకమిషన్ బృందం ద్వీపాన్ని సందర్శించినపుడు తమ సమస్యలు చెప్పాలని బిజెపికి చెందిన పియాలి అనే మహిళ అడిగిందని తెలిపింది. వందరోజుల ఉపాధి పథకానికి సంబంధించిన డబ్బు అందలేని తాను చెప్పానని, ఆరోపించింది. అనంతరం స్థానిక టిఎంసి నాయకులు అత్యాచారం చేశారని ఆరోపించిన మహిళల జాబితాలో తాను, తన అత్త ఉన్నట్లు తెలిసి షాక్ అయ్యామని అన్నది. మరోవైపు ఎలాంటి తప్పుడు ఫిర్యాదులతో సంబంధం ఉండకూడదనుకుంటున్నామని ఆ మహిళ తెలిపింది. ఇరుగుపొరుగువారుఎవరు తమతో మాట్లాడడం లేదని చెప్పింది. అందుకే తమ ఫిర్యాదును వెనక్కు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. టిఎంసి నేతలపై ఫిర్యాదు ఉపసంహరణ నేపథ్యంలో బహిష్కరణల పేరుతో తమకు బెదిరింపులు వస్తున్నాయని పేర్కొంది. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. ఆ మహిళ, ఆమె అత్త స్టేట్‌మెంట్‌ను మెజిస్ట్రేట్ సమక్షంలో పోలీసులు రికార్డు చేశారు.

## భార్య ఉండగా సహజీవనం ముస్లిం సూత్రాలకు విరుద్ధం

### అలహాబాద్ హైకోర్టు



**అలహాబాద్, మే 9:** జీవితభాగస్వామి ఉండగా వేరొకరితో సహజీవనంలో ఉండే ముస్లింలు హక్కులు పొందలేరని, అలాంటి సంబంధం ఇస్లామిక్ సూత్రాలకు విరుద్ధమని అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలుచేసింది లివిన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న స్నేహాదేవి, మహ్మద్‌షాదాబ్ ఖాన్‌అనే ఇద్దరు దాఖలుచేసిన రిట్‌పిటిషన్‌పై విచారణసందర్భంగా జస్టిస్ ఆర్ మసూది, ఎకె శ్రీవాస్తవలతో కూడిన లక్నోబెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు లివిన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటికీ తమ కూతురిని కిడ్నాప్‌చేసారంటూ స్నేహాదేవి తల్లితండ్రులు మహ్మద్‌ఖాన్‌పై కిడ్నాప్ కేసుపెట్టారు. దీనితో ఆమెను భద్రతతో తల్లితండ్రులవద్దకు పంపించాలని పోలీసులకుకోర్టు ఆదేశాలు జారీచేసింది. కాగా తాము స్వేచ్ఛగా జీవించేందుకు రక్షణ ఇవ్వాలంటూ పిటిషనర్లు స్నేహాదేవి, మహ్మద్‌షాదాబ్‌ఖాన్‌లు కోరారు. అయితే అలా సాధ్యపడదని కోర్టు తేల్చిచెప్పింది. సహజీవన స్వేచ్ఛకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులనుప్రస్తావిస్తూ లక్నో బెంచ్ ఈనిర్ణయం తీసుకుంది. ఇస్లాం మతసూత్రాలు సహజీవన సంబంధాలను అనుమతించవు. ఇద్దరు వ్యక్తులు అవివాహితులైతే పరిస్థితులు వేరుగా ఉంటాయి. జీవితభాగస్వామిని ఎంచుకునే అవకాశం ఉంటుందని బెంచ్ తెలిపింది. మహ్మద్ షాదాబ్‌ఖాన్‌కి 2020లో ఫరీదా ఖాతూన్ అనే మహిళతో పెళ్లి అయిందని విచారణలో తేలింది. దంపతులకు ఒక పాపకూడా ఉందని తెలుసుకున్న కోర్టు వివాహ వ్యవస్థల విషయంలో రాజ్యాంగ నైతికత సాంఘిక నైతికతలు సమతుల్యంగా ఉండాలని ఈ విషయంలో వైఫల్యాలు చోటుచేసుకుంటే సమాజంలో శాంతి సామరస్య పరిస్థితులు మసకబారతాయని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది.


## కోటాలో విద్యార్థి అదృశ్యం!

**జైపూర్, మే 9:** ఇటీవల రాజస్థాన్‌లోని కోటా విద్యార్థుల బలవర్మరణాలు, మిస్సింగ్ కలకలం సృష్టిస్తున్నాయి. చదువుల్లో ఒత్తిడి కారణంగా ఇప్పటికే పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో విద్యార్థి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. ఐదేళ్ల పాటు ఇంటికి దూరంగా వెళ్లి పోతున్నానంటూ పేరెంట్స్‌కు మేసేజ్ చేసి మరీ కనిపించకుండా పోయాడు. దీంతో పోలీసులు ఆ విద్యార్థికోసం తీవ్రంగా గాలిస్తున్నారు. కోటా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగారాం పూర్‌లోని బమన్‌శాస్‌కు చెందిన 19 ఏళ్ల రాజేంద్ర మీనా కోటాలలో మెడికల్ ప్రవేశపరీక్ష నీట్ కోసం ప్రిపేర్ అవుతున్నాడు. స్థానికంగా ఉన్న ఓ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ క్లాస్‌లకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీన అతను అదృశ్యమయ్యాడు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో తాను ఉంటున్న పీజీని ఖాళీ చేసివెళ్లిపోయాడు. రాజేంద్ర తన తండ్రి జగదీశ్ మీనాకు ఓ మెసెజ్ పంపించాడు. 'నేను ఐదేళ్లపాటు ఇంటి నుంచి దూరంగా వెళ్లిపోతున్నాను. నా చదువును కొనసాగించాలని అనుకోవడం లేదు. ఇప్పుడు నా వద్ద 8వేలు ఉన్నాయి. ఫోన్ కూడా అమ్మేస్తున్నాను. నా వద్ద ఉన్న సిమ్ కూడా తీసేస్తున్నా.. అమ్మకు చెప్పండి నా గురించి బాధపడొద్దని.. నేను ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడను. అందరి నంబర్లు నాదగ్గర ఉన్నాయి. అవసరమైతే తప్పకుండా కాల్ చేస్తా. ఏడాదికి ఖచ్చితంగా ఫోన్ చేస్తా' అనితండ్రి జగదీశ్ మీనాకు సందేశం పంపించాడు.

ఇలా కుమారుడి నుంచి వచ్చిన సందేశం చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే అతడి కోసం వెతికారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విద్యార్థి ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, చదువులో ఒత్తిడి కారణంగానే విద్యార్థి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## పన్నూ హత్యకుట్ర కేసు

# భారత్‌కు మద్దతుగా అమెరికా పై మండిపడ్డ రష్యా!



**మాస్కో, మే 9:** సిక్కు వేర్పాటుదాది గురుపత్వంత్ సింగ్‌పన్నూ హత్య కుట్ర విషయంలో అమెరికాపై రష్యా తీవ్ర విమర్శలు చేసింది. పన్నూ హత్యకుట్రలో భారతీయుల ప్రమేయం ఉన్నట్లు అమెరికా చేస్తున్న ఆరోపణలను రష్యా ఖండించింది. అమెరికా వద్ద ఎటువంటి విశ్వసనీయమైన సమాచారం, సాక్ష్యం లేదని మండిపడింది. భారత అంతర్గత రాజకీయాల్లో అస్థిరత కలిగించాలని, ప్రస్తుతం భారత్‌లో జరుగుతున్న సాధారణ ఎన్నికలను ప్రభావితం చేయాలని అమెరికా ప్రయత్నాలు చేస్తోందని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి, జఖారోవా ఆరోపణలు చేశారు. 'భారత దేశ మనస్తత్వం, చరిత్ర గురించి అమెరికాకు సరిగా తెలియదు. అందుకే అమెరికా.. మత స్వేచ్ఛపై తరచూ భారత్‌పై ఆరోపణలు చేస్తోంది. భారత్‌లోని అంతర్గత, లోక్‌సభ ఎన్నికల విషయాల్లో జోక్యం చేసుకోవాలన్న అమెరికా ప్రయత్నం స్పష్టంగా తెలుస్తోంది. పన్నూ హత్యకుట్ర విషయంలో అమెరికా దగ్గర ఎటువంటి ఆధారం లేదు. ఇది ఎంత మాత్రం అమోదయోగ్యం కాదు. అమెరికా భారత్‌ను గౌరవించటం లేదు. అంతర్జాతీయ అంశాల్లో అమెరికా జోక్యాన్ని ఊహించటమే చాలా కష్టంగా ఉంది'అని జఖారోవా అన్నారు. భారత్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా తప్పుడు ఆరోపణలు చేస్తోందని రష్యా మండిపడింది. గత నవంబర్‌లో పన్నూ హత్య కుట్రకు సంబంధించి భారత్‌కు చెందిన నిఖిల్‌గుప్తాకు ప్రమేయం ఉన్నట్లు యూఎస్‌కోర్టు అభియోగాలు మోపిన విషయం తెలిసిందే.

అదే విధంగా భారత్‌కు చెందిన రా అధికారి పన్నూ హత్యకుట్రలో ప్రమేయం ఉందని, ఆయన పేరు విక్రమ్ యాదవ్ అని ఇటీవల న్యూయార్క్ పోస్ట్ ఓ కథనంలో వెల్లడించగా, భారత్ తీవ్రంగా ఖండించింది.

## బేరాసియాలో ఓటువేసిన మైనర్ బాలుడు!

### విచారణకు ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి



**న్యూఢిల్లీ, మే 9:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నియోజకవర్గపరిధిలోని బేరాసియాలో ఒక మైనర్‌బాలుడు ఓటు వేస్తున్న విడియో వైరల్ కావడంతో జిల్లాయంత్రాంగం అప్రమత్తం అయింది. బిజెపి పంచాయత్ నాయకుడు వినయ్‌మెహర్ కుమారుడు తండ్రితోకలిసి వచ్చి పోలింగ్ బూత్‌లోకి వచ్చాడు. అంతేకాకుండా ఆతడు తండ్రికి బదులుగా ఓటు వేయడం కనిపించింది. 14 సెకన్లున్న విడియో బిజెపి నేత ఫేస్‌బుక్‌పేజిలో కూడా కనిపించింది. దీనితో కాంగ్రెస్ పార్టీ తన అస్త్రాలను సంధించింది. ఈ బాలుడు, ఆయన తండ్రి ఒకేసారి పోలింగ్ బూత్‌లో కనిపించారని, అంతేకాకుండా కమలం గుర్తుపై ఇద్దరూ నొక్కి ఓటువేస్తుండటం స్పష్టంగా ఉందని దీనిపై మీ చర్యలేమిటని మాజీ సిఎం కమల్‌నాథ్ ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఈ ఓటును వివిపాట్‌లోకూడా రిజిస్టరు అయింది. ఆ తర్వాత వినయ్‌మెహర్ ఒకే ఇప్పటికిది చాలు అనడం వినిపించిందని కమల్‌నాథ్ విమర్శించారు. అంతేకాకుండా మొబైల్‌ఫోన్‌ను పోలింగ్ బూత్‌లోకిఅనుమతించారని అలాగే ఒక మైనర్‌బాలుడిని తండ్రితోపాటు ఎలా అనుమతించారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. చిన్నపిల్లల ఆటవస్తువుగా బిజెపికి ఎన్నికల సంఘం కనిపిస్తోందని బిజెపి జిల్లా పంచాయత్ సభ్యుడు వినయ్‌మెహర్ తన మైనర్ కుమారుడిని ఓటువేసేందుకు తీసుకువచ్చారని వినయ్‌మెహర్ కూడా ఈసారి విడియోరూపొందించి ఓటువేసారని అదే విడియో తన ఫేస్‌బుక్ పేజిలో కూడా ఉంచారని కమల్‌నాథ్, ఇతర కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఇపుడు ఈచర్యపై ఎలాంటి చర్యలుంటాయని పియూష్ బాబేలే అనే కాంగ్రెస్‌నేత ప్రశ్నించారు. ఎన్నికల సంఘం మాత్రం ఇందుకు సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి వివరణ రాలేదు. జిల్లా అధికారులు ఈ విడియోను చూసారు. జిల్లా కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్‌సింగ్ ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించారు. ప్రిసైడింగ్ అధికారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. బేరాసియా అసెంబ్లీ సెగ్మెంట్ ఎస్సీ అభ్యర్థులకు రిజర్వుచేయబడింది. అంతేకాకుండా భోపాల్ లోక్‌సభ స్థానం పరిధిలోకి వస్తుంది. బిజెపినేత విష్ణు ఖత్రే బేరాసియా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## మూడు దశలపోలింగ్ ఫలితాల తీరును పసిగట్టిన మోడీ: శరద్‌పవార్!



**ముంబయి, మే 9:** లోక్‌సభ ఎన్నికల్లో తొలిమూడు దశల పోలింగ్ అనంతరం ప్రధాని నరేంద్ర మోడీకి పరిస్థితి అర్థమైందిని ఎన్సీపీ -ఎస్సీపీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. మూడు దశల పోలింగ్‌లో ప్రతికూల పవనాలను పసిగట్టారని అందుకే అతని ప్రచార పర్వంలో మార్పు కనిపిస్తోందని చెప్పారు. మహారాష్ట్రలో ఎంవిఎ కూటమికి 30 నుంచి 35 స్థానాలు లభిస్తాయిని ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సతార్‌లో పవార్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ పోరులో కాషాయ పార్టీకి భంగపాటు తప్పదని స్పష్టం తప్పదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎవిఎ అభ్యర్థులు మంచి మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కాషాయ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు.

## ప్రభుత్వంతో లక్షద్వీప్ ప్రజలు విసిగిపోయారు


### కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్‌హందుల్లా సయీద్



**కవరట్టి(లక్షద్వీప్), మే 9:** లక్షద్వీప్‌నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్సీపి ఎంపి శరద్ పవార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, ఆయన అనుసరించినవిధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ హందుల్లా సయీద్ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆయన ఎన్సీపి సిట్టింగ్ ఎంపి మహ్మద్ ఫైజల్‌పై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై లక్షద్వీప్‌ప్రజలు విసిగిపోయారని, అలాగేప్రస్తుతం ఎంపిపైనా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఖచ్చితంగా ఈసారి కాంగ్రెస్‌నే గెలిపించాలన్న నిశ్చయంతో ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈప్రాంతంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ద్వీపంలో అదే ప్రధాన సమస్యగా ఉన్నదన్నారు. నిరుద్యోగితలో లక్షద్వీప్ గతంలో 43వ ర్యాంకులో ఉండేదని, ఈరోజుచూస్తే దేశంలోనే నిరుద్యోగంలోప్రథమ స్థానంలో నిలిచిందని ఆరోపించారు. ఎంపి నిస్సహాయత ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని అన్నారు. అంతేకాకుండా పిపిపి పద్ధతిలో ఆరోగ్య నమూనాను ప్రారంభించామని, అందరికీ ఆరోగ్యం అన్న సూత్రంతో అమలుచేస్తే ప్రస్తుత పాలనా యంత్రాంగం రద్దుచేసిందని విమర్శించారు. ఇందుకు కేటాయించిన మౌలికవనరులను కూడా నిలిపివేసిందన్నారు.

అంతేకాకుండా లక్షద్వీప్ విద్యార్థులకు కేరళ బోర్డును కూడా ఒక ఆప్షన్‌గా కేటాయించాలని డిమాండ్‌చేసారు. ప్రజలు ఇపుడు పునరాలోచనలో పడ్డారని, పరిస్థితులు అధ్వాన్నంగా మారుతున్నాయని అన్నారు. పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధిచేస్తే నిరుద్యోగం కొంత వరకూ తగ్గుతుందని ఫైజల్ సయీద్ అన్నారు. లక్షద్వీప్‌లోప్రభుత్వ వ్యతిరేకత అనేది లేదని, ఎంతమాత్రం ఎన్నికల్లో ప్రభావంచూపించదని సిట్టింగ్ ఎంపి మహ్మద్ ఫైజల్ కాంగ్రెస్ అభ్యర్థి వ్యాఖ్యలను కొట్టిపారేసారు.

## ప్రజలకు సేవచేయడమే నా ధ్యేయం: రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ, మే 9:** అమేథీ ప్రజలు కోరుకుంటే తానూ పోటీ చేయడానికి సిద్ధమని ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా గతంలో పలుమార్లు పేర్కొన్నారు. అయితే ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అమేథీ బరిలోకి కిషోరిలాల్ శర్మను దింపింది. ఈ తరుణంలో వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. అమేథీ ఎంపి టికెట్ కెఎల్‌శర్మకు కేటాయించడం వల్ల వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజ్యసభ సభ్యుడిగా రాజకీయాల్లోకి రావాలని కోరుకోవడం లేదు. నేను ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ మీద మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాని మోడీ ఏది ఆరోపించినా వాటిని రుజువు చేయాలి. రుజువు చేయని పక్షంలో ఇలాంటిఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# కోపాన్ని అదుపు చేసే..



ప్రతిఒక్కరికి ఏదో సందర్భంలో కోపం రావడం సహజం కానీ కొందరిలో అది మరీ ఎక్కువగా ఉంటుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా దాన్ని కంట్రోల్ చేసు కోలేరు. దాని కారణంగా పిల్లలు,భర్త ఇలా పక్కవారిని బాధపెట్టడమే కాదు వారి ఆరోగ్యమూ దెబ్బతింటుంది.

దాన్ని అదుపు చేసే చిట్కాలు చూసేయండి.

* కోపం ఎప్పుడూ మనుషుల మధ్య దూరాన్ని పెంచడమే కాదు,కొన్ని రకాల అనారోగ్య సమస్యలకూ దారితీస్తుంది. కొంతమందిలో తలనొప్పి, హైపర్‌టెన్షన్ అధికంగా ఉంటుంది.అంతేకాదు. ఒత్తిడి స్థాయి పెరుగుతుంది. దీన్ని దూరం చేసేందుకు రోజూ ఉదయాన్నే వాకింగ్‌కు కాస్త సమయాన్ని కేటాయించండి. నడక వల్ల కండరాలకు సాంత్వన లభిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కోపాన్ని అదుపు చేసి.. మీకు ఆలోచించే సమయాన్నిస్తుంది.

* కొన్నిసార్లు కోపంలో వస్తువులను విసిరేయడమో, ఏడవడమో చేస్తుంటారు. కావాలని కాకున్నా ఆవేశంలో అలా చేసేస్తుంటారు. అందుకే ముందు అసలు కోపం దేనివల్ల వస్తోందో గ్రహించాలి. దాని గురించి మీ కుటుంబ సభ్యులతో స్నేహితులతో చర్చించండి. ఇలాచేస్తే మనసు తేలిక పడడమే కాదు. వారిచ్చే సలహాలు మీకు ఉపయోగపడొచ్చు కూడా. లేదా ఓ కాగితంపై రాసుకోండి. ఇలా చేయడం వల్ల మీకు కోపం తెప్పించే పరిస్థితులను ఎలా అధిగమించాలో ఓ అవగాహన వస్తుంది.

* కోపాన్ని అదుపుచేయడానికి యోగా చక్కటి పరిష్కారం రోజూ నిద్ర లేవగానే అలా పార్కు లేదా ఆరుబయట ఒక పది నిమిషాలు యోగా చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ప్రశాంతత దొరుకుతుంది. అంతేకాదు, మనసుకు నచ్చిన పాటలు వినడం, డ్యాన్స్, డ్రాయింగ్ వంటివి చేయడం వల్లా కోసం అదుపులో ఉంటుంది.

# ఎన్నికల్లో అందాల తారలు !

రాజకీయాల్లో రాణించడమంటే అంత సులువు కాదు. ప్రచారంలో ప్రజలకిచ్చిన వాగ్దానాల్ని నెరవేర్చుతూనే.. సమర్థ పాలనతో వారి మనసులు గెలుసుకోవాల్సి ఉంటుంది. తెరపై తమ నటనతో మెప్పించిన కొందరు నాయకలు ఇందుకు సిద్ధమైపోయారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతోన్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ ప్రాంతాల నుంచి పోటీ చేస్తున్నారు వారితో కొందరి గూర్చి తెలుసుకుందాం..

**డ్రీమ్‌గర్ల్..హ్యాట్రిక్ కొట్టేనా!**

1970–80ల మధ్యకాలంలో వరుస చిత్రాల్లో నటిస్తూ బాలీవుడ్‌ను ఓ ఊపు ఊపింది లెజెండరీ నటి హేమామాలిని. బాలీవుడ్ డ్రీమ్‌గర్ల్‌గా పేరుగాంచిన ఈ ముద్దుగుమ్మ.. శాస్త్రీయ నృత్యకారిణి కూడా! భరతనాట్య కళాకారిణి అయిన ఆమె.. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఎనోనన నృత్య ప్రదర్శనలిచ్చారు. ప్రస్తుతం ఏడు పదులు



దాటినా ఇపనపటికీ తన డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో వయసు సంఖ్య మానరతమే అని నిరూపిస్తున్నారీ గ్లామర్ క్వీన్. ఇలా తన నటన, డ్యాన్స్‌తో సినీ ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసిన ఆమె. 1999లోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలుత బిజెపి తరఫున ప్రచార కార్యనరకమాల్లో పాల్గొన్న హేమ. 2004లో అధికారికంగా బిజెపిలో చేరారు. 2003–2009 వరకు రాజ్యసభ ఎంపిగా పనిచేసిన ఆమె. 2010లో ఏడాది పాటు బిజెపి జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో లోక్‌సభ ఎన్నికలకు మథుర నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె.. 3 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థిని చిత్తు చేశారు. 2019 ఎన్నికల్లోనూ ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన హేమ.. ప్రస్తుతం మూడోసారి పోటీ పడుతున్నారు. ఎంపిగా రెండుమార్లు ప్రజా సేవలో తరించిన డ్రీమ్‌గర్ల్.. ఈసారి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యకనతం చేస్తున్నాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆమె పొలాల్లో వరి కోస్తూ రైతులకు తానున్నానంటూ భరోసా ఇస్తున్నారు.

**ప్రజాభీష్టమే లక్ష్యంగా...**

తన గ్లామర్, నటనతో దక్షిణాది సినీ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశారు రాధికా శరత్‌కుమార్. రాజకీయాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్న ఆమె.. 2006లో తన



భరనత శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడిఎంకె పార్టీలో చేరారు. ఆపై 2007లో ఒక పార్టీకి ఉపాధ్యక్షురాలిగా బాధనయతలు స్వీకరించిన రాధిక ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి పూర్వమే ఈ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం విరుదునగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న ఈ అలనాటి అందాల తార.. ప్రస్తుతం ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజాభీష్టం నెరవేర్చుతానంటూ ప్రజలకు హామీ లిస్తున్నారు. ఒక ఈ ఎన్నికల్లో పోటీపడుతోన్న అత్యంత సంపన్న అభ్యర్థుల్లో రాధిక ఒకరు.



**గ్లామర్ క్వీన్ మరోసారి..**

తెలుగు తెరపై పలు చిత్రాల్లో నటించి మెప్పించిన ముంబయి బ్యూటీ నవ్‌నీత్ కౌర్ రాణాకు రాజకీయాలు కొత్త కాదు. ప్రముఖ రాజకీయ నాయకుడు రవి రాణాను వివాహమాడాక ఇటు వైపుగా అడుగులేసిన ఆమె. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. 2019లో అమరావతి నియోజవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎంపి పదవికి పోటీ చేసిన ఆమె విజయం సాధించారు. ఇక ఈ ఏడాది మార్చిలో బిజెపిలో చేరిన ఆమె.. ప్రస్తుతం ఇదే నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున పోటీపడు తున్నారు. గతంలో లాగే ప్రజలకిచ్చిన హామీల్ని



నెరవేర్చుతానని ప్రజలకు వాగ్దానం చేశారు.

**పవన్‌కు వీరాభిమానిని !**

పొలిమేర–1, పొలిమే–2 సినిమాలతో తెలుగు ప్రేక్షకులినటన పలకరించింది సాహితి దాసరి. తన నటనతో సినీ ప్రేక్షకులతో మంచి మార్కులు మేయించుకున్న ఈ బ్యూటీ.. రాజకీయాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఈసారి తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తోంది సాహితి. రంగారెడ్డి జిల్లా చెవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిందామె. ఇక్కడ బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి గట్టి పోటీ ఉన్నా.. విజయం తనదేనంటూ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తోంది. మీ ఓటే మీ తీర్పు, మీ మార్పు అంటూ తనదైన రీతిలో సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తోందామె. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు వీరాభిమానిని

# చిన్న వయస్సులో అబద్ధాలా!



ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

**అంచనా వేయండి..** పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.

**వాస్తవాలను వివరించండి..** వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్దాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి.

# పాప్‌కార్న్ సులువుగా ..

సినిమాకి వెళ్లాలంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే లేదంటే.. ఏదో వెలితిగా, చక్కగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పినెస్ ఉండదు. సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ!



ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి. ఘుమఘుమలాడే వేడి వేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

# శుభ్రతతో మనసుకు హాయి..

అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా! కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి.



✦ అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

✦ సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు.

✦ చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి నద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియల్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి.

✦ చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి.

# ఎండకి రంగు మారితే..

వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లొచ్చినా చాలు. చర్మం రంగు మారిపోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేసుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.



◆ బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.

◆ ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం తిరిగి నిగారించేలా చేస్తాయి.


◆ స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.

◆ కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం.

# కూరగాయలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకెదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు.

# అనుమతి



సీతాపహరణం తర్వాత రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకునానంనడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అనానంనడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధిపతి అయ్యాండు. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్హా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

ఆధ్యాత్మికం

# అందానికి 'టీ'

కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్‌టీతో ప్రారంభిస్తారు. కానీ అదే టీని మన సౌందర్య సం రక్షణ కోసం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసా..

✦ చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుంది. దీంతో చర్మం తాజాగా కనిపిస్తుంది.


✦ వాడేసిన టీ–బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాల సమస్య కూడా దూరం అవుతుంది. తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తరువాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే జుట్టు చిట్లడ తగ్గుతుంది. అలాగే జుట్టుబాగా పెరుగుతుంది.

# తదేకంగా సిస్టమ్‌ని చూస్తే..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.



*. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!



*. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది.

*. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి.


*. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది.





# స్వతంత్రులు సామాన్యులు కాదు.. దడ పుట్టిస్తారు

## గెలవకున్నా.. గెలుపోటములను శాసిస్తారు!

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్): ఎన్నికల్లో స్వతంత్రులు, గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు ప్రధాన పార్టీల అభ్యర్థులకు దడ పుట్టిస్తున్నారు. పలు స్థానాల్లో ఫలితాలపై ప్రభావం చూపిస్తున్నారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఆరు లోక్‌సభ నియోజకవర్గాలలో గెలుపోటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంది. ఆయా నియోజకవర్గాలలో ఎక్కువ మంది స్వతంత్రులు బరిలో నిలవడం ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓట్లపై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల వ్యతిరేకత ఓట్లను స్వతంత్ర అభ్యర్థులు పొందడంతో ఫలితాలు, లేదంటే మెజారిటీలు తారుమారవుతాయన్న భావన ఏర్పడింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ 41.71 శాతం ఓట్లు సాధించగా, కాంగ్రెస్ 29.78 శాతం, బిజెపి 19.65 శాతం, ఎంఐఎం 2.8శాతం ఓట్లు పొందాయి. స్వతంత్రులు 3.17శాతం ఓట్లు కైవసం చేసుకున్నారు. స్వతంత్ర, గుర్తింపు లేని ఇతర చిన్న పార్టీలు కలిసి 1.7శాతం ఓట్లు సాధించాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 1.84 కోట్ల ఓట్లు పోలైతే ఇందులో స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 5.86 లక్షలు ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో విజేతగా నిలిచిన బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు 45.20శాతం ఓట్లు రాగా, రెండో స్థానంలో నిలిచిన టిఆర్ఎస్అభ్యర్థి కల్వకుంట్ల కవితకు 38.53శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 6.51శాతం ఓట్లు దక్కాయి. ఆ ఎన్నికల్లో ఇక్కడ ఎక్కువ మంది స్వతంత్ర, గుర్తింపు లేని చిన్న పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో నిలవగా, వారందరికీ కలిపి దాదాపు 9శాతంఓట్లు లభించాయి. విజేతకు లభించిన మెజారిటీ ఓట్ల కంటే, కాంగ్రెస్‌కు పడిన ఓట్ల కంటే స్వతంత్రులకు పడిన ఓట్లు ఎక్కువశాతం ఉండటం గమనార్హం. దీంతో వీరు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపించారన్న భావన వ్యక్తమైంది. జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్ (41.57శాతం), కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు (40.97శాతం)కు వచ్చిన ఓట్ల మధ్య తేడా 0.6 శాతమే. ఆ ఎన్నికల్లో స్వతంత్ర, ఇతర గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులు 3.5శాతం ఓట్లు సాధించారు. మల్కాజిగిరి స్థానంలోనూ ఇదేపరిస్థితి. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి 38.61 శాతం ఓట్లు సాధిస్తే, ప్రస్తుత ఎమ్మెల్యే, అప్పటి టిఆర్ఎస్‌నఅభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి 37.91 శాతంఓట్లు సాధించారు. ఇద్దరి మధ్య ఓట్ల వ్యత్యాసం 0.7శాతమే. ఇక్కడ స్వతంత్ర, ఇతర చిన్నపార్టీల అభ్యర్థులు 2.6శాతానికి పైగా ఓట్లు సాధించారు. చేవెళ్ల నియోజకవర్గంలో జి.రంజిత్‌రెడ్డి 40.59శాతం ఓట్లు సాధించగా, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 39.49 శాతం ఓట్లు పొందారు. ఇద్దరి మధ్య ఓట్ల తేడా 1.1శాతమే. ఇక్కడ స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని చిన్న పార్టీల అభ్యర్థులు ఈ తేడా కన్నా మూడింతల ఎక్కువ ఓట్లు సాధించడం గమనార్హం. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44.73శాతం ఓట్లు లభిస్తే, ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహా రెడ్డికి 42.54 శాతం ఓట్లు వచ్చాయి. వీరి మధ్య ఓట్ల వ్యత్యాసం 2.19 శాతం కాగా. ఇక్కడా స్వతంత్రులు, ఇతర గుర్తింపులేని పార్టీల అభ్యర్థులు దాదాపు 6శాతం ఓట్లు సాధించారు. భువనగిరిలో నాటి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్‌నఅభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మధ్య ఓట్ల తేడా 0.43 శాతం కాగా, ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు సాధించిన ఓట్లు 4శాతానికి పైగా ఉన్నాయి. ఈ సారి (2024) ఎన్నికల్లో గుర్తింపు లేని ఇతర పార్టీల అభ్యర్థులు 68, స్వతంత్రులు 285 మంది పోటీ చేస్తున్నారు. వీరి ప్రభావం ప్రధాన పార్టీల అభ్యర్థుల మెజారిటీలపై, గెలుపోటములపై ఎంత వరకు పనిచేసిందో తెలుసుకునేందుకు జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాలి.





### 2019 కన్నా పెరిగిన అభ్యర్థులు

గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్య పెరిగింది. మే 13న జరిగే ఎన్నికల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. 2019లో 645 మంది నామినేషన్లు వేస్తే ఈ దఫా 893 మంది వేశారు. గడచిన ఎన్నికల్లో 142 మంది నామినేషన్లు తిరస్కరణకు గురైతే ఈ దఫా ఆ సంఖ్య 268కు పెరిగింది. గతంలో 60 మంది ఉపసంహరించుకుంటే ఈసారి వంద మంది ఉపసంహరించుకున్నారు. గతంలో 443 మంది తుది పోటీలో ఉంటే ఆ దఫా 82 మంది పెరిగారు. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ నియోజకవర్గం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నిజామాబాద్ జిల్లాలో రైతులు అధికంగా పసుపు పండిస్తారు. స్థానికంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ఎవరూ పట్టించు కోవడం లేదని నిరసిస్తూ రైతులు భారీగా పోటీలో నిలవడంతో అభ్యర్థుల సంఖ్య 185 మందికి చేరింది. దీంతో పసుపు రైతుల గోడు వెలుగులోకి వచ్చింది. ఈ సారి అత్యధికంగా సికింద్రాబాద్‌లో 45మంది, అత్యల్పంగా ఆదిలాబాద్‌లో 12 మంది పోటీ చేస్తున్నారు.

# కందుకూరులో కనుమరుగైన వారసత్వ రాజకీయాలు

(ప్రభాతవార్త / వలేటివారిపాలెం) కందుకూరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా నడుస్తున్న వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లింది. రానున్న ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి కొత్త అభ్యర్థులు తెరమీదికి వచ్చారు. కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న కందుకూరులో పాగా వేయడానికి టీడీపీ పావులు కదుపుతుంది.వైసీపీ మాత్రం పట్టు నిలుపుకోవడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది.

**1952లో నియోజకవర్గం ఏర్పాటు:**

నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం 1951లో ఏర్పడింది. 1952 నుంచి ఇప్పటికి 15సార్లు ఎన్నికలు జరిగాయి.సుమారు 75ఏళ్ల రాజకీయ జీవితంలో వివిధ రాజకీయపార్టీల నుంచి అభ్యర్థులు పోటీ చేసినప్పటికిని కాంగ్రెస్ 8సార్లు,వైసీపీ 2సార్లు, టీడీపీ 5సార్లు గెలుపొందారు. ప్రధానంగా ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు దాదాపుగా రెండు కుటుంబాల మధ్యనే నడిచాయి.వ్యక్తులు ఎవరైనా కాంగ్రెస్,వైసీపీ నుంచి పోటీచేసిన అభ్యర్థులే ఎక్కువసార్లు విజయం సాధించారు.2014వరకు దివి, 2019వరకు మాగుంట కుటుంబీకుల మధ్య రాజకీయాలు నడిచాయి. ప్రస్తుతం ఆ రెండు కుటుంబాలు పలు కారణాల వలన పోటీనుంచి వైదొలగాయి. 1952లో కాంగ్రెస్ అభ్యర్థి నలమోతు చెంచురామానాయుడు, 1955లో కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్యచౌదరి గెలుపొందారు. ఆ తరువాత 1962లో దివికొండయ్య చౌదరి స్వతంత్రపార్టీపై పోటీ చేశారు. చెంచురామానాయుడు కాంగ్రెస్ అభ్యర్థిగా 1672 ఓట్లతో గెలిచారు. 1967లో మరలా కాంగ్రెస్ అభ్యర్థిగా చెంచురామానాయుడు విజయం సాధించారు. 1972లో ప్రస్తుత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తండ్రిగారైన ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటు అభ్యర్థిగా రాజకీయ రంగప్రవేశం చేసి గెలుపొందారు. 1978లో జనతాపార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి చేతిలో ఓటమి చెందారు. 1983 ఎన్నికల్లో ఆదినారాయణరెడ్డి ఇండిపెండెంటుగా పోటీ చేసి గెలిచారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి దివి కొండయ్యచౌదరి, టీడీపీ నుంచి గుత్తా వెంకటసుబ్బయ్యలు పోటీ చేయడం గమనార్హం. ఆతరువాత జరిగిన బైఎలెక్షన్‌లో ఆదినారాయణ రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీచేసి గెలుపొందారు.1989లో మహీధర్ రెడ్డి తన తండ్రి ఆదినారాయణ రెడ్డి వారసుడుగా రాజకీయరంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. టీడీపీ అభ్యర్థి మోరుబోయిన మాలకొండయ్యపై మహీధర్ రెడ్డి గెలుపొందారు. 1994లో త్రిముఖ పోటీ జరిగింది. కాంగ్రెస్ అధిష్టానం మహీధర్ రెడ్డికి టికెట్ నిరాకరించింది. ప్రముఖ లాయర్ బట్టరుశెట్టి కొండయ్యకు కట్టబెట్టింది. ఇండిపెండెంటు అభ్యర్థిగా మహీధర్‌రెడ్డి నిలిచి గెలుపొందారు. మరలా 1999లో కాంగ్రెస్ మహీధర్‌రెడ్డికి టికెట్ ఇచ్చింది. టీడీపీ అభ్యర్థి శివరామ్‌పై పోటీచేసి మహీధర్ రెడ్డి గెలుపొందడం గమనార్హం. 2004లో 7879ఓట్లతోనూ, 2009లో 4243 ఓట్లతోమహీధర్‌రెడ్డి గెలిచారు. 2014లోవైసీపీటికెట్ పోతుల రామారావును వరించింది. టీడీపీఅభ్యర్థిగా దివి శివరామ్ పోటీచేశారు. కాగా పోతుల రామారావు 3806 ఓట్లతో గెలిచారు.ఆ తరువాత పోతుల రామారావు టీడీపీలోచేరారు. దీంతో2019 జరిగిన ఎన్నికలలో వైసీపీ మహీధర్‌రెడ్డి, టీడీపీ నుంచి పోతుల రామారావులు పోటీ చేయగా మహీధర్‌రెడ్డి 14936ఓట్లతో గెలిచారు. తాజాగా రెండు పార్టీలనుంచి కొత్త అభ్యర్థులు రంగంలోకి వచ్చారు. వారసత్వ రాజకీయాలు కనుమరుగయ్యాయి. టీడీపీ నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, వైసీపీ నుంచి బుర్రా మధుసూదన్ యాదవ్‌లు బరిలో ఉన్నారు.





# చిత్తూరులో హోరాహోరీ!

(ప్రభాతవార్త - చిత్తూరు) జిల్లా కేంద్రం చిత్తూరు అసెంబ్లీ స్థానంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల మధ్య రసవత్తరమైన పోరు సాగుతోంది. ప్రస్తుతం వైకాపా చేతిలోవున్న చిత్తూరును చేజిక్కించుకోవడానికి తెలుగుదేశం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2019 ఎన్నికల్లో ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా అరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా 30వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైకాపా అధిష్టానం ఆయనకు టిక్కెట్ నిరాకరించడంతో ఆయన జనసేనలో చేరి తిరుపతి అసెంబ్లీ స్థానం నుండి పోటీకి సిద్ధమయ్యారు. చిత్తూరు నుండి వైకాపా అధిష్టానం ఎంసి విజయానందరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. తెలుగుదేశం గురజాల జగన్మోహన్ నాయుడును అభ్యర్థిగా ఖరారు చేసింది. చిత్తూరులో వీరిద్దరూ విజయంకోసం పోటా పోటీగా ఎత్తులు, పైఎత్తులు వేసుకొంటూ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలన్న పట్టుదలతో ఇదివరకు పార్టీకిదూరమైన ప్రతిఒక్కరినీ కలిసి తన విజయంకోసం పనిచేసేలా ఒప్పించడంలో విజయం సాధించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు,ఎఎస్‌మనోహర్‌లతోపాటు మాజీ మేయర్ కఠారి హేమలత, తెలుగుదేశం నాయకులు కాజూరుబాలాజీ తదితరులను తన విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసేలా ఒప్పించగలిగారు. మరోవైపు వైకాపా అభ్యర్థిఎంసి విజయానందరెడ్డి ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చిత్తూరు ప్రజానీకం కోసం గత మూడేళ్లుగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి ప్రజల్లో మంచి ప్రభావం చూపిస్తుండటంతో ఈఎన్నికల్లో ఎలాగైనా వైకాపా విజయం సాధిస్తుందని వైకాపా శ్రేణులు భావిస్తున్నారు. మరోవైపు ఎన్నికల పోల్ మేనేజ్‌మెంట్‌లో మంచి అనుభవం వున్న మాజీ ఎమ్మెల్యేలు సికె బాబు,ఎఎస్ మనోహర్‌లు తెలుగుదేశంవైపు వుండటంతో పోలింగ్ రోజు తెలుగుదేశంకు అనుకూలమయ్యే అవకాశంవుంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. చిత్తూరు అసెంబ్లీ స్థానం పరిధిలో రాజకీయాలను ఒకసారి పరిశీలిస్తే 1989 నుండి 2009 వరకు 2004 మినహాయించి ఇక్కడి నుండి మాజీఎమ్మెల్యే సికె బాబు ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వచ్చారు. 1989లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా సికె బాబు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సికె బాబుకు 44,972 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సి.హరిప్రసాద్‌కు 26,986 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆర్.గోపినాథ్‌కు 25,991 ఓట్లు లభించాయి. 1994ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థిగా సికెబాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్,ఎండిఎంకె అభ్యర్థిగా ఎస్‌కెబక్కర్‌లు పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగాసికె బాబుకు 46,709ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 44,629ఓట్లు, ఎడిఎంకె అభ్యర్థి ఎస్‌ఎ బక్కర్‌కు 11,222 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు తన సమీపప్రత్యర్థి తెలుగుదేశంఅభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 2,080 ఓట్ల తేడాతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. 1999లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుండి మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబు, తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబుకు 62,999 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌కు 48,702 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో మళ్లీ సికె బాబు సమీప తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్ మనోహర్‌పై 14,297 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. ఆపై జరిగిన 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు ఆ పార్టీ అధిష్టానం అభ్యర్థిత్వం నిరాకరించడంతో సికె బాబు ఇండిపెండెంట్‌గా బరిలో నిలవగా తెలుగుదేశం అభ్యర్థిగా ఎఎస్ మనోహర్ మరోసారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిఎఎస్ మనోహర్‌కు 58,788 ఓట్లు లభించగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే సికె బాబుకు 54,900 ఓట్లు లభించాయి. ఎఎస్ మనోహర్ 3,888ఓట్ల తేడాతో విజయం సాధించి మొదటి సారి అసెంబ్లీ గడప తొక్కారు. 2009లో రాష్ట్రంలో కొత్తగా ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భవించడంతో చిత్తూరునుండి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికె బాబు, ప్రజారాజ్యం అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం అభ్యర్థిగా పి.బాలాజీలు పోటీ పడ్డారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థి సికె బాబుకు 46,094, ప్రజారాజ్యం అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 44,384 ఓట్లు, తెలుగుదేశం అభ్యర్థి పి.బాలాజీకి 30 వేల ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సికె బాబు 1,710 ఓట్ల మెజార్టీతో విజయంసాధించారు. తరువాత రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆవిర్భవించడంతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు సతీమణి డిఎ సత్యప్రభ, వైకాపా అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు పోటీ పడ్డారు. ఈఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎసత్యప్రభకు 73,430ఓట్లు లభించగా వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 66,631 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డిఎ సత్యప్రభ 6,779ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019లో వైకాపాఅభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశంఅభ్యర్థిగా ఎఎస్.మనోహర్, జనసేనఅభ్యర్థిగా దయారాంలు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 91,206ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి ఎఎస్.మనోహర్‌కు 51,238ఓట్లు, జనసేన అభ్యర్థి దయారాంకు 4,204ఓట్లు లభించాయి. ఈఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 39,968ఓట్ల మెజార్టీతో విజయంసాధించి ఎమ్మెల్యే కావాలన్న కోరికను నెరవేర్చుకున్నారు. ప్రస్తుతం వైకాపా నుండి ఎంసి విజయానందరెడ్డి తెలుగుదేశం నుండి గురజాల జగన్మోహన్ నాయుడు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. వీరిద్దరు ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి తలపడుతుండటంతో ఎవరికి వారు విజయం కోసం వ్యూహాలు రచించి అమలు చేసుకొంటూ ముందుకు వెళ్తున్నారు. వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డికి మద్దతుగా గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా వున్న బిసీ నాయకుడు రావూరి ఈశ్వర్‌రావు పని చేస్తుండగా తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ నాయుడుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు సికెబాబు, ఎఎస్ మనోహర్, మాజీ మేయర్ కఠారి హేమలతలు కష్టపడుతున్నారు.





# తణుకులో చరిత్ర పునరావృతం అవుతుందా!

(ప్రభాతవార్త / తణుకు) రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు హాట్ టాపిక్ ఆయ్యారు. తుఫాను సమయంలో ఓ రైతును ఆయన ఎర్రిపప్ప అన్నారనే వ్యాఖ్య తుఫానును మించి దుమారంలేపింది. తణుకు నియోజకవర్గం ఉమ్మడి పశ్చిమలో ఏకైక పారిశ్రామిక నగరం. స్వర్గీయ ముళ్ళ పూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఆంధ్రా షుగర్స్ అంతర్జాతీయంగా పేరుపడటంతో చరిత్రలో తణుకు తళుక్కని మెరిసింది. ఇక్కడతయారు చేసే రాకెట్ ఇంధనం కూడా శ్రీహరి కోటలో ముఖ్యమైన స్థానాన్ని పొందింది. రాజకీయాలలో కూడా తణుకు గతం నుండి కూడా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. కేంద్ర క్యాబినేట్‌లో సహాయ మంత్రిగా పనిచేసిన బోళ్ళా బుల్లిరామయ్య తదితరులు తణుకుకు ఎంతో పేరు తెచ్చారు. ఈ మండలంలోని దానేశ్వరిదేవి ఆలయం ఆధ్యాత్మికంగా పేరు పొందింది. గోస్తని నది ఈ ప్రాంత పాడిపంటలకు నెలవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి తణుకు ప్రత్యేక అవార్డులను కూడా పొందింది. తణుకులో 2019 ఎన్నికల్లో ప్రస్తుత వైసిపి అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావు 40.3శాతం ఓట్లను సాధించగా తెలుగుదేశం అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ 73,780 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. జనసేన నుండి పసుపులేటి వెంకటరామారావు 31,961 ఓట్లు పొందారు. 1.2శాతం ఓట్ల మెజారిటీతో నాగేశ్వరరావు 75,975 ఓట్లు పొందారు.2024 ఎన్నికల్లో నాగేశ్వరరావు,రాధాకృష్ణ ముఖాముఖిని తలపడుతున్నారు. కారుమూరి జగన్ మార్కును అందించిన సంక్షేమాన్ని నమ్ముకున్నారు. రాధాకృష్ణకు జనసేనతో పాటు చంద్రబాబు ఆరు సూత్రాల పథకం వైసిపిపై వున్న వ్యతిరేకత కలిసి వస్తాయని గెలుపు నల్లేరుమీద నడకేనని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దీనికి తోడు గతం ఓటమి తాలూకు సానుభూతి కూడా మెండుగా వుంటుందన్నారు.ఈ బ్యాలెట్‌లో 13మంది బరిలో వున్నారు.రాధాకృష్ణ 2014లో విజయం సాధించగా





### ఆరిమిల్లిని ఆదరిస్తారా..మంత్రిని గట్టెక్కిస్తారా..

గత ఎన్నికల్లో జనసేన ముక్కోనపు పోటీ ఇవ్వటంతో రెండవసారి ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పలేదు. గతం నుండి కూడా ముళ్ళపూడి వేసిన పూనాదితో తణుకు పసుపునే నిలబెట్టింది.సైకిల్ జోరును టీడిపి ఆవిర్భావం నుండి 9 సార్లు ఎన్నికలు జరిగితే ఆరుసార్లు సైకిల్ దూసుకుపోయింది. 2004 ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ జెండాను ఎగురవేసింది. ముఖాముఖిగా జరిగిన పోటీలో అత్యధిక సార్లు పసుపు జెండాయే జైత్రయాత్ర కొనసాగించింది. ముక్కోనపు పోటీలో మాత్రం కారు మూరి గెలుస్తూ వచ్చారు. జనసేనకు రావల్సిన టికెట్‌ను ఆరిమిల్లి దక్కించుకోవడంతో జనసేన నాయకుల్లోను, కార్యకర్తల్లోను కొంత అసంతృప్తి లేకపోలేదు అభ్యర్థిని ఖరారుచేసే సమయంతో మాత్రం జనసేన నుండి పవన్ కళ్యాణ్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. అసంతృప్తి నేతలను బుజ్జగిస్తూ ఆరిమిల్లి, పార్టీ హైకమాండ్ ముందుకు వెళ్ళారు. ఈ ఎన్నికల్లో కారుమూరికి ఆరిమిల్లికి ముఖాముఖి పోటీ జరుగుతుంది. గెలుపు చరిత్ర పునరావృతం అవుతుందా? కారుమూరి దానిని బ్రేక్ చేస్తారా? అనేది జాన్ 4 మధ్యాహ్నం జాతకం చెబుతుంది.

# శింగనమలలో సిగపట్లు..

(ప్రభాతవార్త బ్యూరో / అనంతపురం) అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ శాసనసభకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. వైసీపీఅభ్యర్థి ఎం.వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి మధ్య నువ్వానేనా అన్నరీతిలో పోటీనెలకొంది. ఇద్దరు అభ్యర్థుల తరుపున ఆయాపార్టీల నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన బండారు శ్రావణి 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయింది. మళ్లీ ఈఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన వీరాంజినేయులు ఒక టిప్పర్‌డ్రైవర్ మొదటి సారి పోటీచేస్తున్నారు. వీరాంజినేయులు తండ్రి సర్పంచుగా, వీరాంజినేయులు సతీమణి, ఏపి నాటక అకాడమి చైర్మన్‌గా పనిచేశారు. శింగనమల శాసనసభ స్థానంలో శింగనమల, పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయ సముద్రం, నార్పల, గార్లదిన్నె మండలాలు ఉన్నాయి. తరిమెల నాగిరెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి ఉద్దండులు పుట్టిన శింగనమల నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంది. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి యామినిబాల, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతిపై 4,584 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. 2019ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీపై 46,242ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో వైసీపీ, టిడిపి అభ్యర్థులుగా మాదిగ సామాజికవర్గం వారే బరిలో ఉన్నారు. మాజీమంత్రి డాక్టర్ శైలజానాథ్ కూడా శింగనమల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగాబరిలో ఉన్నారు. 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున డా.శైలజానాథ్ శింగనమల నుంచి గెలుపొంది అప్పట్లో విప్‌గా, మంత్రిగా కూడా పని చేశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్ కారణమని ఓటర్లు మిగతా నియోజకవర్గాల తరహా ఇక్కడ కూడా కాంగ్రెస్‌ను ఆదరించడంలేదు. డా.శైలజానాథ్‌కు 2014 లోనూ, 2019లలో 2వేల ఓట్లలో పలనే రావడం గమనించదగ్గ విషయం. ఈ ఎన్నికల్లో డా.శైలజానాథ్ కాంగ్రెస్ బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి, వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి మధ్య ఉందని చెప్పవచ్చు. టిడిపి అభ్యర్థిగా బరిలోదిగిన బండారుశ్రావణి గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ కార్యకర్తలతో పనిచేస్తూ వచ్చింది. టిడిపిద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడులు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారుశ్రావణి మధ్య చాలాకాలం వర్గ విబేదాలు నడిచాయి. పార్టీ కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహిస్తూ వచ్చారు. చివరకు బండారుశ్రావణికే టికెట్టు రావడంతో మొదట్లో అసంతృప్తి వ్యక్తమైనప్పటికి ప్రస్తుతం అందరూ కలిసి టిడిపిఅభ్యర్థి విజయంకోసం పనిచేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టో, వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఈ ఎన్నికల్లో తమకు అనుకూలంగా పని చేస్తాయని టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి ధీమాతో ఉంది. టిడిపి సీనియర్ నాయకులైన ద్విసభ్య కమిటీసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు తదితర నాయకులు చిదంబరి, కృష్ణమూర్తి తదితర నాయకులు బండారు శ్రావణి విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఎం.వీరాంజినేయులు కూడా ప్రజల్లో వస్తున్న స్పందన చూసి తన విజయానికి డోకాలేదని ధీమాతో ఉన్నారు. శింగనమల వైసీపీ టికెట్ విషయంలో మొదట్లో అసంతృప్తులు చెలరేగాయి. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ప్రతిపాదించిన ఎం.వీరాంజినేయులుకే టికెట్‌దక్కింది. ఈవిషయంలో సాంబశివారెడ్డి తీరును వ్యతిరేకిస్తూ కొందరునాయకులు అసంతృప్తిగళం వినిపించారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు ప్రత్యేకంగా నచ్చజెప్పి ఏదైనా పని ఉంటే నాదగ్గరుకు సైతం రావచ్చని చెప్పడంతో వైసీపీ సీనియర్ నాయకులు, ద్వితీయశ్రేణి నాయకులందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేస్తున్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో తమ వర్గీకులకు కూడా తమ మద్దతుదారులకు కూడా ఎమ్మెల్యేపెద్దారెడ్డి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వీరాంజినేయులును గెలిపించాల్సిందేనంటూ ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర నేతలందరూ వీరాంజినేయులు విజయం కోసం పని చేయడం వల్ల వైసీపీలో జోష్ కనిపిస్తోంది. శింగనమల నియోజకవర్గంలో 2,44,919 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,21,731మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,23,154 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. పోలింగ్ స్టేషన్లు 293 ఉన్నాయి. వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు తదితర వైసీపీ నేతలు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేతమ గెలుపుకు కారణం అవుతాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమకుసానుకూలం అవుతాయని చెబుతున్నారు. టిడిపిఅభ్యర్థి బండారుశ్రావణి, ఇతర టిడిపినేతలు మాత్రం తెలుగుదేశంపార్టీ ఎన్నికల మేనిఫెస్టో పేరుతో పలు వరాలు ఇచ్చాయని, అవి జనంలోకి వెళ్లాయని, తమకు అనుకూలంగా ఫలితం వస్తుందంటున్నారు.







# నేరస్తులే మోడీ పరివార్

## మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** మోడీ పరివార్‌లో దేశసంపదను దోచుకొనే అదానీ, అంబానీ వంటి నేరస్తులే ఉన్నారని ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రజ్వల్ రేవణ్ణ వేలమంది మహిళలను బలత్కారంచేసి అనుభవించారని వాటిని వీడియోలుగా చిత్రీకరణ కూడా చేశారని ఆవేదన చెందారు. ప్రజ్వల్‌రేవన్న కోసం దేశ ప్రధానమంత్రి ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆమె అన్నారు. మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించిన బ్రిజ్‌బూషణ్ కుటుంబానికి లోక్‌సభ సీటు ఇచ్చింది మోడీ ప్రభుత్వం అని ఆమె గుర్తుచేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె అన్నారు. తెలంగాణ మహిళలు చైతన్య వంతులు లైంగిక వేధింపులకు గురిచేసే వారికి సీటు ఇచ్చిన బిజెపికి బుద్ధిచెబుతారని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదువందల రూపాయలకు మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సిలెండర్ ఇచ్చారని ఆమె తెలిపారు. మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆమె తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాంచ్‌న్యాయ్ పచ్చీస్ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆమె తెలిపారు.



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ

# తెలంగాణ నుంచి సొంతూళ్లకు ఏపి ఓటర్లు

## రెండు రాష్ట్రాల ఆర్టీసీలు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### అయినా రైళ్లను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఈనెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎ న్నికలు, పొరుగు రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ వాసులు ఓటు వేసేందుకు తమ ఇళ్లకు చేరుకునేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తోడు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు కూడా కలసి రావడంతో రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళుతున్నారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతుండటంతో ప్రతీ ఓటుకు ప్రాధాన్యం పెరుగుతోందనీ, అందుకే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే ప్రజలు ఆంధ్రాకు తరలిపోతున్నాని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఏపీలో ఎన్నికలు ఇంకా నాలుగు రోజులు ఉండగానే ఆంధ్రా వైపు వెళ్లే బస్సుల్లో జనం కిక్కిరిసి పోతున్నారు.

నెల రోజుల ముందే రైల్వే రిజర్వేషన్లు ముగియడంతో వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్టులు దర్శనమివ్వడం పట్ల ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ఆర్టీసీలు పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ సీట్లన్నీ నిండిపోయాయి. అదనపు బస్సులు నడపలేమని ఏపీఎస్ఆర్టీసీ చేతులెత్తేసిన కారణంగా ఆంధ్రా ప్రజలు తమ సొంత రాష్ట్రానికి వెళ్లడానికి రైళ్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు, ఎన్నికల సీజన్ కావడం, ఏపీఎస్ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపకపోవడంతో ప్రైవేట్ బస్సుల యజమానులు టికెట్ ధరలు పెంచినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఇదే అదనుగా విజయవాడకు వెళ్లేందుకు ప్రతీ నిమిషాలకో ప్రత్యేక సర్వీసు నడపడంతో పాటు ముదుగా బుక్ చేసుకున్న వారికి టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఇప్పటికే టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం 46.68 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. ఏపీ ప్రజలు ఎక్కువగా నివసించే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఓటింగ్ శాతం 60లోపే ఉంది. దీనికితోడు ఈసారి ఓటింగ్ సోమవారం జరగుతుంది. పోలింగ్ సోమవారం జరుగ నుండగా, దానికి రెండురోజుల ముందు రెండో శనివారం, ఆదివారం వరుస సెలవులు వస్తున్నా యి. బసవ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఐచ్ఛిక సెలువులు లభిస్తాయి.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు కనిష్టంగా 13 ఎంపి సీట్లు

## శ్రీకాంత్‌చారి కుటుంబాన్ని విస్మరించిన బిఆర్ఎస్

## కొత్త రేషన్‌కార్డులు, కొత్త ఇళ్లు ఎన్నికల తరువాత..

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** శ్రీకాంతచారి ఆత్మబలిదానానికి చలించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని బిఆర్ఎస్ మాత్రం శ్రీకాంతా చారి తల్లికి అన్యాయం చేసిందని లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 13ఎంపి సీట్లు కాంగ్రెస్ గెలుచు కోబోతుందని తెలంగాణ అమరవీరులను విస్మరించిన బిఆర్ఎస్‌కు అసలు ఎంపి సీట్లే రావని సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో హుజూర్‌నగర్ నుంచి బిఆర్ఎస్‌కు చెందిన పలువరు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకాంత చారీ తల్లి శంకరమ్మతో పాటు పలువరు చేరారు. ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లా డుతూ శంకరమ్మ నాపై పోటీ చేసినా వ్యక్తిగత వైరంలేదని ఏఐసిసి సూచనల మేరకు ఇతర పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామన ఆయన తెలిపారు. హుజుర్‌నగర్‌లో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అయిందని ఆయన ప్రకటించారు. బిఆర్ఎస్ జనాలను మోసంచేసి మళ్ళీగెలవాని చూస్తున్నదని ఆయన అన్నారు. తెలంగాణకు మోడీచేసింది ఏమీలేదని మోడీ తెలంగాణకు ఏంచేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ రద్దుపై బిజెపి అనేకసార్లు మాట్లాడినారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరా ధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్రంలో ఒక్కనిమిషం కరెంటు పోతలేదని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం మొత్తం సిఎం నుంచి మొదలు కొని అందరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని గడీలలో దాక్కొవడంలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు,.ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు అర్హులైన వారికి ఇళ్ళు కట్టిస్తామని తెలిపారు. తడిసిన ధాన్యం ఎంఎస్‌పి ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ ఒక్కసీటుగెలువదు బిజెపి మూడు సీట్లు, ఎంఐఎం ఒకసీటు,మేం 13సీట్లు గెలుస్తున్నామని ఆయన ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. నల్లగొండ ఎంపి స్థానం దేశంలోనే అత్యంత అధిక మెజార్టీతో కాంగ్రెస్ గెలువ బోతుందని ఆయన తెలిపారు. శ్రీకాంతచారీ తల్లి శంకరమ్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాకు అన్యాయం చేసింది, మీరు కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయండని కోరారు.



గురువారం గాంధీభవన్‌లో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, చిత్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

# పంటల బీమాకు రూ.3 వేల కోట్లు

## రైతు కమిషన్ ఏర్పాటు

## గ్రామాన్ని యూనిట్‌గా చేసే అవకాశం

## స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలో మార్పులు

## వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజను నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేసేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించిన విధివిధాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకుగాను రైతులు చెల్లించాల్సి న బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటాగా వానాకాలం, యాసంగి సీజన్లకు 3,000 కోట్ల రూపాయల మేర భరించాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ముందుగా రైతు కమిషన్‌ను ఏర్పాట్లు చేయాలని ఆలోచన చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆన్ క్రాప్ ఇన్సురెన్స్‌లో మార్పులు చేసి సలహాలు, సూచలను స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఒక శాస్త్రవేత్తను ఈ కమిటీలో చేర్చాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది. కాగా తెలంగాణలో మళ్లీ ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. రైతులకు రక్షణగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు బీమా పరిహారం అందనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొంత కాలం పాటు ఈ పథకాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా 2019-20 సంవత్సర కాలానికి తెలంగాణలో 10.34 లక్షల మంది రైతులు ఈ పథకంలో చేరితే ప్రకృతి వైపరీత్యాల కారణంగా అప్పట్లో పంటలు నష్టపోయిన 3.24 లక్షల మందికి పంటల బీమా పరిహారం అందింది. తదుపరి దాన్ని నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది.

# దేవాలయ భూములు అన్యాక్రాంతం కానీయొద్దు


## అధికారులకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో ఆమె ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావుతో పాలు పలువురు అడిషనల్ కలెక్టర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రధాన దేవాలయాల ఈవోలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న దేవాలయాల భూముల వివరాలను సేకరించి ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇది వరలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో భక్తులకు తగిన మౌలిక సదుపాయాలు, తాగు నీరు, గ్రీన్ మ్యాట్స్, కార్పెట్స్, భక్తులకు ఎండ ప్రభావం తగులకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, దేవాలయ నిధులు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆమె ఆదేశించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad,Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Kadapa,Tadepalligudem,Srikakulam

10-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 100 పేజీలు: 8+8 వెల: 6.50

## కవిత, కేజ్రీవాల్‌పై నేడు ఇడి ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితలపై శుక్రవారం నాడు ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు. దీనిపై సిబిఐ ప్రత్యేక కోర్టుకు గురువారం నాడు ఈడీ అధికారులు సమాచారం అందించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను, 21వ తేదీన కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే.
అనంతరం కొన్ని రోజులు తమ కస్టడీలో వుంచుకుని విచారించి దీని తరువాత ఇద్దరిని తీహాడ్ జైలుకు తరలించడం విదితమే.




# ఐదేళ్ల భవిష్యత్తుకు మీ ఓటు

- మాయలతో వస్తున్న చంద్రబాబును నమ్మకండి
- వైఎస్సార్సీపీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు
- కల్యాణ దుర్గం బహిరంగ సభలో సిఎం జగన్
- ఉవ్వెత్తున ఎగసిన జనసంద్రం


జనసంద్రమైన కళ్యాణదుర్గం


సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

**కళ్యాణదుర్గం, మే 9 ప్రభాతవార్త** ఈ ఎన్నికలు ఎమ్మెల్యేలను, ఎంపిలను గెలిపించుకోవడానికి కాదు, మన ఐదేళ్ల భవిష్యత్తు బాగుండాలంటే మీకు మంచిచేసిన ప్రభుత్వాన్ని అశీర్వదించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ బిడ్డ చేసిన మంచిని గుర్తించి ఓటు వేసి నవరత్నాల పథకాలు కొనసాగించేందుకు ప్రజలు సిద్దం కావాలని, పొరపాటు చేస్తే మన పథకాలు ముగింపేనన్న సత్యాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్‌లో భారీ బహిరంగ సభలో ఎన్నికల శంఖారావం పూరించారు. నియోజకవర్గవ్యాప్తంగాజనంతో కళ్యాణదుర్గం జనసము ద్రమైంది. ఈ సంద ర్భంగా హెలి ప్యాడ్ నుండి ప్రత్యేక బస్సులో పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించగా, జైజగన్ అంటూ పార్టీ పతాకాలు పట్టుకుని కార్యకర్తలు, జనం నీరాజం పట్టారు. అనంతరం బసుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక నుండి అయన ప్రసంగిస్తూ 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, 99శాతం మ్యానిఫెస్టో హామీలను నెరవేర్చామని, 2.31లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, అక్క,చెల్లెమ్మలకు నేరుగా రూ.2.70లక్షల కోట్ల సంక్షేమ పథకాలను బటన్ నొక్కి ఖాతాల్లోకి జమచేసి, అర్థిక స్వాలంభన కల్పించామన్నారు. విశ్వ సనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డే. పాఠశాలల రూపు రేఖలు మార్చామని, విద్యకు పెద్దపీట వేసి ఇంగ్లీషు మాద్యమంలో బోధనతో రేపటి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటల వేసామన్నారు. అక్క చెల్లెమ్మల కోసం అసరా,చేయూత, సున్నా వడ్డీ, కాపునేస్తం, ఈబిసి నేస్తం అమలు చేసామని, అక్కచెల్లెమ్మల పేరునే 31 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చి, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు కడుతున్నామన్నారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ.3వేల పెన్షన్,సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందిస్తున్నామన్నారు .పెట్టుబడి సాయంతో రైతన్నలకు తోడుగా నిలిచామని, పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్,సకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పంట నష్టపోతేఇన్‌పుట్ సబ్సిడీలు అందిస్తున్నా మన్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం పరితపించి ఆరోగ్య సురక్ష పథకాల ద్వారా వైద్యుల సేవలు, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25లక్షల మేరకు చికిత్సలు అందిస్తున్నామన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అన్నారు. 2014లో విభజన రాష్ట్రంలో అధికారమిస్తే >>2




# ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- మైనార్టీ ఓట్ల కోసం టిడిపి నాటకాలు
- ఉర్దూను అధికార భాష చేశాం
- ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యేలు, నలుగురికి ఎమ్మెల్సీలుగా అవకాశం
-175 సీట్లలో 4 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇచ్చాం, కర్నూలు సభలో సిఎం జగన్


గురువారం కర్నూలు బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అశేష ప్రజానీకం

**కర్నూలుకలెక్టరేట్,మే9,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలులో ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లను 4శాతం అమలు చేస్తామని ముస్లిం మైనార్టీలకు అండగా నేనుంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మేము సిద్ధం బహిరంగ సభల్లో భాగంగా గురువారం కర్నూలు నగరంలో స్థానిక వైఎస్సార్ విగ్రహం సర్కిల్ నుండి బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు నూరైనా నూరు ఆరైనా మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఉండి తీరాల్సిందేనని ఇది వైఎస్సార్ బిడ్డ మాటని ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తాను ఎంత దూరమైనా పోరాడుతానని వారికి అండగా ఉంటానని తెలిపారు. మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు నాయుడు చేతులు కలిపారని మైనార్టీలకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు ఉన్నారని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కల్లబొల్లి కబుర్లు చెబుతూ ముస్లిం మైనార్టీలను మోసం చేస్తున్నారని చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ఆయన ధ్వజమెత్తారు. 4శాతం రిజర్వేషన్ల అంశం, సీఏఏ >>2

# ఈ ఎన్నికలు కీలకం

## రాజ్యాంగాన్ని రద్దుచేసేందుకు బిజెపి వ్యూహం

## ఎన్‌డిఏ హయాంలో పెరిగిన పేదరికం

## సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ భవిష్యత్తులో 2024 ఎన్నికలు కీలక పరిణామంగా ఉంటాయని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. పదేళ్ళ భారతీయ జనతాపార్టీ పాలనలో దేశంలో పేదల బ్రతుకు తెరువు కష్టంగా మారిందన్నారు.దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడటంవ లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం విజయవాడ బాలోత్సవ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి ప్రణాళిక జరుగుతోందన్నారు. పెట్టుబడుదారులకు, ధనవంతులకు అనుకూలరీతిలో కేంద్రం వ్యవహరిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం దగ్గర జవాబుదారీతనం లేదన్నారు.తాము ఇచ్చిన చాలా ఫిర్యాదులకు ఎకనాలెడ్జిమెంట్ కూడా లేదన్న ఆయన 42 శాతం గ్రాడ్యుయేట్లు మనదేశంలో నిరుద్యోగులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీపీ దారుణంగా పడిపోయింది. పేదరికం పెరుగుతోంది. వినాశకాలే విపరీత బుద్ధి అన్న రీతిగా ఉంది. దేశంలోని ప్రతీదీ అదానీకి ఇచ్చాడు ప్రధాని మోడీ అంటూ మండిపడ్డారు. సైనికులు అనే జైహింద్ కాస్తా జియో హింద్ అయిపోయిందని ఆరోపించారు ఏచూరి.. బ్లాక్ మని టెంపోలో వెళ్తుంటే..ఈడీ ఏం చేస్తోందని నిలదీశారు. మతోన్మాద ఘర్షణలను రెచ్చగొట్టే వ్యాఖ్యానం ఎక్కువ జరుగుతోంది. ఇండియలైన్స్ కాదు ఇండియలైన్స్ అని పిలవాలని ఎద్దేవా చేశారు. స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకున్న చోట మాత్రమే బీజేపీ కొంత లాభపడే అవకాశాలున్నాయి. స్థానిక పార్టీల ఓట్లను బీజేపీ వినియోడించుకుంటుందని విమర్శించిరు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ ఎలక్టోరల్ బాండ్స్ కొనకపోతే ఈడే, సీబీఐను ప్రయోగించారని ఆరోపించారు. మనీలాండరింగ్‌ను ఎల్క్టోరల్ బాండ్స్ పేరుతో కుంభకోణాలను లీగలైజ్ చేశారు. మోడీ అని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్, బుల్డోజర్ పాలిటిక్స్ యూపి, మణిపూర్ లలో చూశాం ఏం జరుగుతోందో..అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, రాజ్యాంగం మతం గురించి మాట్లాడదు. వెనుకబడిన తనం ఎవరికైనా ఉండచ్చు..కానీ కులం, మతంలో ఉండదని స్పంష్టం చేశారు. ఇక, బీజేపీ ఎన్నికలను తనంతట తాను నెగ్గలేదు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిజోస్యం చెప్పారు .నల్లధనం లేకుండా చెస్తానని చెప్పిన మోడీ ఇప్పుడు అదానీ,అంబానీలు కాంగ్రెస్‌కు నల్లడబ్బుడ ఇస్తున్నారని చెబుతున్నారు.అంటే దేశంలో నల్లడబ్బు ఉందని మోడీనే మాట్లాడటం లేదని మండిపడ్డారు.దేశంలో ఉన్న పోర్టులు,మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులన్ని అదనీ,అంబానీకి మోడీ ఇచ్చారన్నారు,అంటే రూ.17వేల కోట్లు ఆస్తి ఉన్న అదానీ మోడీ అండతో ఇప్పుడు కుబేరుడుగా మారాడన్నారు.ఉత్తర భారతంలో బిజెపికీ సీట్లు తగ్గుతున్నాయని,ఇండియా కూటమికి పెరుగుతున్నాయన్నారు.ఎన్నికల బాండ్లు పేరుతో మోడీ అవినీతిని చట్టబద్దం చేసాడన్నారు.నష్టాల్లో ఉన్న కంపెనీలన్ని మోడీ బ్యాండ్లు కొన్నాయన్నారు.ఈ విధంగా రూ.వందల కోట్లు బిజెపికి వచ్చాయన్నారు.అవినీతిని చట్టబద్దం చేసిన నేతగా మోడీ చరిత్రలో నిలుస్తారన్నారు.ఆయన ప్రభుత్వ పతనం ఎంతో దూరంలో లేదన్నారు.

# ఉచిత రేషన్‌తో బతుకులు బాగుపడవు : ప్రియాంకగాంధీ



**రాయ్‌బరేలి, మే 9 :** ఇప్పటికే మూడు దశల లోకసభ ఎన్నికలు పూర్తయ్యాయి. మరో నాలుగు దశల్లో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు, లోక్‌సభ ఎలక్షన్ స్టార్ క్యాంపెయినర్ ప్రియాంకగాంధీ గురువారం బిజెపిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ పోటీ చేసే ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బలేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంకగాంధీ మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ మీద విరుచుకుపడ్డారు. కేంద్రం అందించే ఐదు కిలోల రేషన్‌తో ప్రజల బతుకులు >>2

# బాబు వాగ్దానాలు అమలు చేయలేనివి: సజ్జల



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:**విపక్షాల మాదిరిగా దగాకోరు మాటలు,అమలుగాని వాగ్దానాలతో తమ పార్టీ ప్రజల మధ్యకు వెళ్ళడం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు,వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.గత ఎన్నికల సందర్భంలో తమ ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలు పథకాలు అమలు చేస్తామన్నారు.99శాతం వాగ్దానాలు అమలు చేసారు.ఇప్పుడు నవరత్నాలుప్లస్‌తో తొమ్మిది హామీలతో ఎన్నికల్లోకి వస్తున్నారన్నారు.మంచి జరిగిందంటేనే ఓటేయమని సీఎం జగన్ ధైర్యంగా చెప్పుతున్నారన్నారు.,గురువారం తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళలో ఏం చేసామో ఎప్పటికప్పుడు చెబుతునే ఉన్నామన్నారు.ఇంకా నాలుగు రోజుల్లో ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు.రాష్ట్రాభివృద్ధిపై ప్రతిపక్షాలకు అవగాహనలేదన్నారు.అభివృద్ధి జరుగలేదని చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలు అందిస్తున్నామన్నారు.రెండేళ్ళ కరోనా సంక్షోభం ఉన్నా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,మార్పు వాళ్ళకు కనిపించడం లేదన్నారు. ప్రతి సచివాలయం పరిధిలోను రూ.20కోట్లు నుంచి రూ.30కోట్లు సంక్షేమం అందిందన్నారు.బాబు హయంలో డ్వాక్రా రుణాలు రద్దు చేయలేదన్నారు.సున్నా వడ్డీ ఆపేసారన్నారు.పేదల కుటుంబాలు బాగుపడేలా సంక్షేమ పథకాలు అందించామన్నారు.16లక్షల మంది మహిళలకు చేయూత పథకం ద్వారా సాయం అందించామన్నానరు.మహిళలకు రూ.75వేల చేయూతను కల్పించామన్నారు. పేదలు వారి కాళ్ళమీద వారు నిలబడేలా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మహిళల >>2

# అందని ఉద్యమ ఫలితాలు

- కాపులను వెన్నుపోటు పొడిచిన వైఎస్సార్సీప్రభుత్వం
- సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- కాపు రిజర్వేషన్ పోరాట సమితి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని, కాపులకు వెన్నుపోటు పొడిచిన వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి సభ్యులు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి జత కలిశాయని దానికి అందరూ సహకరించాలని రాష్ట్ర కాపు జేఏసీ నేతలు కోరారు. గురువారం కాకినాడ రమణయ్యపేటలోని రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, రాష్ట్ర కాపు జేఏసి నాయకులు ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్ ఇంకా కాపు జేఏసి నాయకులు మాట్లాడారు. కాపు జేఏసి నాయకత్వంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో 2వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈడబ్ల్యూఎస్, రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదేనని కేంద్ర పభుత్వం ప్రకటించినా సీఎం జగన్ వాటిని ముందుకు తీసుకెళ్లలేదన్నారు. కాపు కులాలకు లక్ష రూపాయలు సబ్సీడీతో 2 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించారన్నారు.

# కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా

- నా మెజార్టీ తగ్గించేందుకు రూ.300ల కోట్ల దోపిడి సొమ్ము పంపారు
- అధికారంలోనికి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

**మంగళగిరి,మే 9,ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీసు ్సలతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంత అభివృద్ధి చేస్తానో ఆలోచించండి,పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం,కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తా అన్నారు.



**--ఓటుకు రూ.10వేలు ఇస్తారట...అదంతా మీడబ్బే**
మంగళగిరిలో నా మెజార్టీ తగ్గించేందుకు జగన్ రూ.300కోట ్ల దోపిడి సొమ్ము పంపారు.ఓటుకు 10వేలు ఇస్తారట,తీసుకో ండి అదంతా మీ డబ్బే,విద్యుత్ చార్జీలు,ఆరి ్టసీ చార్జీలు,చెత్తపన్ను వంటి రకరకాల పేరుతో జగన్ ఒక్కో కుటుంబం నుంచి రెండున్నరలక్షలు కొట్టేశారు.బిడ్డల భవిష్యత్ మీ ఓటుపైనే ఆధారపడి ఉంది.ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా, మరో 40ఏళ్ళు రాజకీయాల్లో ఉండాలని వచ్చా.అయిదేళ్ళ తర్వాతి మీతో శభాష్ అన్పించుకుంటా,రాబోయే ఎన్నికల్లో తనను అత్యధికి మెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

**--బిడ్డల భవిష్యత్తుకు లోకేష్‌ను గెలపించండి : సుహాసిని**
ఇక్కడి పరిస్థితులు చూశాక ఐదేళ్ళుగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్ధమవుతోందని నందమూరి సుహాసిని పేర్కొన్నారు.మీ పిల్లల భవిష ్యత్తు కోసంయువనేత లోకేష్‌ను ఎన్నికల్లో ఆశీర్వదించండి,రాబోయే మూడు రోజులే కీలకం,మంగళగిరి పసుపు జెండా ఎగరాలి,లా ్యండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలు భూములు కొట్టేయడానికి వైసీపీ పెద్దలు ప్రయత్నిస్తున్నారు.

**--యువనేత దృష్టికి కురగల్లు వాసుల సమస్యలు**
కురగల్లు రైతుల పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కౌలు బకాయిలు ఇప్పించాలి,స్మశానవాటిక లేక ఇబ్బంది పడుతున్నాం.చనిపోయిన వారికి గౌరవప్రధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించలేకపోతున్నాం.అధికారంలోనికి వచ్చిన వందరోజుల్లో రాజధాని రైతులకు కౌలు బకాయిలు చెల్లిస్తాం,అధికారులతో మాట్లాడి టిడ్కో లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తాం,రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువతనే లోకేష్ కోరారు.

**--లోకేష్ దృష్టికి నిడమర్రు ప్రజల సమస్యలు**
నిడమర్రు లో జరిగిన రచ్చబండలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు.కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని వితంతు పెన్షన్‌ను కట్‌చేశారు.మంగళగిరి ఐటి కంపెనీలు తీసుకురావాలి,ప్రస్తుత ప్రభుత్వాసుపత్రిని 10పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని విన్నవించారు.యువనేత లోకేష్ స్పందిస్తు
రూ.3వేల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచుతాం.రాజధానికి భూలిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం.

మంగళగిరిగి కి ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం,పశువుల హాస్పటల్,ప్రభుత్వాసుపత్రి విస్తరణ అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక కుప్పం నియోజకవర్గంతో పోటీపడి మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు.గత పదిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభలో పాల్గొంటూ నియోజకవర్గానికి దూరంగా ఉన్న లోకేష్ గురువారం తల్లి భువనేశ్వరీతో కలసి కురగల్లు రచ్చబండ కార ్యక్రమంలో పాల్గొన్నారు.ఇప్పుడు కుప్పం,హిందూపూర్,మంగళగిరి నియోజకవర్గాల నడుమ పోటీ నడుస్తుంది.ఎక్కువ మెజార్టీ ఎక్కడ వస్తుందనే విషయంలోనే మా మధ్య ప్రధానపోటీ నెలకొందని లోకేష్ చమత్కరించారు.ఇక్కడ చేపట్టిన 29అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కుప్పంలో కూడా అమలు చేయాలని అమ్మ కోరుతున్నారన్నారు.ఐదేళ్ళుగా సొంత కుటుంబ సభ్యుడిలా నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి నిలిచి సేవలందించాను.పాతికేళ్ళు అధికారం అనుభవించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం,ఆళ్ళ రామకృష్ణారెడ్డి నేను చేసి సేవా కార్యక్రమాల్లో 10శాతమైనా చేశారా? కురగల్లు ప్రజలు ఆర్కేకు మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజల ఇళ్ళపైకా ప్రొక్లెయినర్లు పంపాడు,ఆ సమయంలో నేను కోర్టు ్కెళ్ళి స్టేతెచ్చి ప్రజలకు అండగా నిలిచాను.ఎమ్మెల్యే ఆర్కే అయిదేళ్ళుగా నియోజకవర్గాన్ని గాలికొదిలేశారు.

**--మూడు ముక్కలాటతో అమరావతి నాశనం**
సీఎం జగన్మోహనరెడ్డి మూడు ముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశారు.రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులకు కనీసం కౌలు డబ్బు కూడా అందించకుండా ఇబ్బంది పెట్టారు.అధికారంలోనికి రాగానే యుద్ధప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం,మంగళగిరి బిడ్డలకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం,గత ప్రభుత్వ హాయాలో ఆటోనగర్‌లో నేను ఏర్పాటుచేసిన కేర్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో 580మంది పనిచేస్తున్నారు.నన్ను మంగళగిరి

# ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని జగన్ తాకట్టుపెట్టారు



- జగన్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం
- పట్టాదారు పాసుపుస్తకాల్లో ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర
- కూటమి అధికారంలోకి రాగానే హోంగార్డుల జీతాలు పెంచుతా: చంద్రబాబు

**విశాఖపట్నం, మే 9, ప్రభాతవార్త** వైసిపి అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరివేయాలని టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం నగరంలో సీతమ్మపేట కూడలిలో నిర్వహించిన బహిరంగ సభ నిర్వహించిన ప్రజాగళం బహిరంగసభలో చంద్రబాబునాయుడు పాల్గొని మాట్లాడుతూ మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తామన్నారు. పిల్లలకు ఉద్యోగాలు కలి ్పస్తామని, ఉత్తరాంధ్రకుబొత్స ఏంచేసారని విశాఖను విజయసాయిరెడ్డి, వైవిసుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్ళకు బొత్స ఊడిగంచేసారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర..టిడిపికి కంచుకోట..ఉత్తరాంధ్రపై టిడిపికి ప్రత్యేక ప్రేమ ఉందని .ఉత్తరాంధ్రలో ఎక్కువగా బిసీ ఉన్నారని .ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టుపెట్టారని దుయ్యబట్టారు. సొంతచెల్లి చీరరంగు గురించి మాట్లాడే అన్నా ఉన్నాడా అని అడిగారు. అప్పుడు కోడికత్తి డ్రామ, ఇప్పుడు గులకరాయి డ్రామా అడి ప్రజలను మరోసారి మోసం చేయ్యాలని చూస్తున్నారని చెప్పారు. రాజకీయ రైడీలను వదిలిపెట్టేది లేదని చెప్పారు. వైకాపా నేతలకు విశాఖ ఆస్తులపైనే ప్రేమ ప్రజలపై కాదని ఆయన ఆరోపించారు. విశాఖలో అనేక భూకబ్జాలకు పాల్పడ్డారని తన జీవితంలో తప్పు చేయలేని అందుకే భయపడనని అన్నారు. జైలులో ఉన్నప్పుడు నన్ను చంపేందుకు ప్రయత్నించారని రఘురామకృష్ణరాజును వేధించి హింసించారని తెలియజేశారు. మీ ఓటు పిల్లల భవిష్యత్తు కోసమని గుర్తుపెట్టుకోవాలని మూడో సారి మళ్లీ ప్రధాని అయ్యేది మేదీనే అని ఆయన స్పష్టం చేశారు.

**-మోడీ గురించి మాట్లాడే ధైర్యం జగన్‌కి ఉందా?**
మోడీ అవినీతిపరుడని బొత్స మాట్లాడుతున్నారు. మోడీ గురించి బొత్స కాదు..ధైర్యం ఉంటే జగన్ మాట్లాడాలని . మరుసటిరోజు జగన్ ఎక్కడుంటారో చూడండిఅని బటన్ నొకి ్క ప్రజలకు జగన్ ఇచ్చింది ఎంత..జగన్ తిన్నదెంత అని అడిగారు ఐదేళ్ళలో ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా జగన్ చెప్పవన్నీ అబద్దాలే..ఎప్పుడూ నిజంమాట్లాడరు అని తెలిపారు. సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపి, అన్న క్యాంటీన్, పండుగ కానుకలు, చంద్రన్న భీమావంటి 1100 సంక్షేమ పథకాలు అమలుచేసాం అని కానీ జగన్‌రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారు. జగన్ మ్యానిఫెస్టోలో పాత అంశాలే పెట్టి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నాడని తెలిపారు. టిడిపి హయాంలో ఒక్కసారి కరెంట్ చార్జీలు పెంచలేదు. నేడు 9సార్లు కరెంట్ చార్జీలు పెంచారని మద్యనిషేధంపై జవాబు చెప్పి జగన్ ఓటు అడగాలని .నాడు రూ.60 ఉన్న క్వాటర్‌బాటిల్ నేడు రూ.200కి అమ్ముతున్నారు. ఈ డబ్బంతా జగన్ జేబులోకి వెళ్తున్నాయి. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? జగన్‌కి ఓటడిగే అర్హతలేదు. జగన్‌రెడ్డిని నకిలీరత్నాలు ప్రజల జీవితాలను మార్చేందుకే సూపర్‌సిక్స్ తెచ్చామన్నారు. ఐదేళ్ళు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. డ్వాక్రా సంఘాలు, పొదుపుసంఘాలుపెట్టింది నేనే. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చింది టిడిపినే. మహిళలను ఆర్థి కంగా బలోపేతం చేసే భాధ్యత నాదేనని చంద్రబాబు హామి ఇచ్చారు. కేంద్రంలో మోదీ గ్యారంటీలు , ఇక్కడ సూపర్‌సిక్స్ ఉన్నాయని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే తొలి సంతకం మోగా డీఎస్సీ పైనే అని ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్డీఏ ప్రభుత్వం రాగానే నైపుణ్యగణన చేస్తాం అని తెలియజేశారు. రూ200 ఉన్న పింఛన్‌లు రూ.2 వేలు చేసింది తానేనని ఒటన్‌నొక్కదానికి సీఎం అవసరం లేదని విలాసం కోసం రిషికొండకు సీఎం జగన్ బొడిగుండు కొట్టారని ఆయన చెప్పారు. రిషికొండ పై రూ 500 కోట్లు పెట్టి విలాసవంతమైన నివాసం కట్టుకున్నారని పేదలను కనీసం చూడలేదని ఆయన తెలియజేశారు. తాను టిడ్కో ఇళ్లు కడితే రంగుల పిచోళ్లు రంగులు వేసుకున్నారుని ఇళ్లు ఇప్పటికీ పంపిణీ చేయ్యలేదని , వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశినం చేసిందని ,పోలవరం పూర్తి చేసి,నదులు అనుసంధానం చేస్తే తెలిపారు. జగన్ హయంలో 24శాతం నిరుద్యోగిత పెరిగిందని ఆరోపించారు. ప్రజల ఆస్తులపై జగన్ ఫోటో ఏమిటని ప్రశ్నించారు.

జగన్ కు అహంకారం పెరిగి దేవుడికంటే గోప్పవాడినని ఆయన అనుకుంటున్నారని చెప్పారు. ప్రజల భూములు కొట్టేయాలని జగన్ చూస్తున్నారని తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం కాదని జగన్ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం అని ఆయన ఆరోపించారు.
మన ఆస్తులు అమ్ముకోవాలన్నాజగన్ అనుమతి తీసుకోవలసి వస్తూందని ఆయన తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుపైన దృష్టిసాదిస్తానని తెలిపారు.

# సామాన్యుల గొంతుకే రాజ్యాంగం

**కేంద్రంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు**
**దేశవ్యాప్తంగా కుల గణన జరుపుతాం**
**దేవుళ్ల పేరుతో డ్రామాలు**
**నర్సాపూర్ జనజాతర సభలో సిఎం రేవంత్**

**సంగారెడ్డి బ్యూరో, మే 9, ప్రభాతవార్త:** భారత దేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, కార్మి కులు, కర్షకులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే అని, అది సామాన్య ప్రజల గొంతుక అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం మెదక్ జిల్లా నర్సా పూర్‌లో నిర్వ హించిన జన జాతర సభకు ఆయన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి హాజరై ప్రసం గించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లేనప్పుడు ఎవరికీ ఏ హక్కులు లేవని, పేద లకు, సామాన్యులకు రాజ్యాంగం ద్వారానే శక్తి దొరికిందన్నారు. మన కోసం, మన హక్కుల కోసం లక్షలాది మంది ప్రాణత్యాగం చేసి అంబేద్కర్ లాంటి వారు రాజ్యాంగాన్ని రూపొందిస్తే పెద్దపెద్ద బీజేపీ నాయకులు దాన్ని సమూలంగా మార్చేస్తామని బహిరంగంగానే చెప్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే అవసరం ప్రతి ఒక్క భారతీయుడిపై ఉందని, ఆ బాధ్యత మల్లికార్జున ఖర్గే, నేను, రేవంత్‌రెడ్డి తదితరులం తీసుకున్నామన్నారు. మీకు దక్కిన అన్ని హక్కులు రాజ్యాంగం వల్లనే వచ్చాయని, దాన్ని మార్చేసి రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జూన్ 7న అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా తెలంగాణలో ఏ విధంగా జరిగిందో అదేవిధంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామన్నారు. దళితులు, గిరిజనులు, ఆది వాసీలు, కార్మికులు, కర్షకులు ఎంత శాతం ఉన్నారో తెలియజేసినప్పుడే వారు తమ శక్తిని గుర్తిస్తారన్నారు. పదేళ్ల మోడీ పాలనలో 20 శాతం మంది, 20 మంది వ్యాపారస్తు మాత్రమే బాగుపడ్డారన్నారు. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, మోడీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేకపోయిందన్నారు. ఆగస్టు 15 నాటికి 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మన దేశంలోనే అత్యధికంగా ఉండే ధాన్యం, చెరుకు పంటలకు మోడీ సరైన ధర ఇవ్వలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధరను అమలు చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం రూ.400 చేయడంతో పాటు ఆశా, అంగన్వాడీ ఉద్యోగుల జీతాలను రెట్టింపు చేస్తామన్నారు. ఇప్పటికే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రూ.500 లకే గ్యాస్ సిలిండ్, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అమలవుతున్నాయన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. దేశానికి సైనికుల్లా మీకోసం ఢిల్లీలో సైనికుడిలా పనిచేస్తానన్నారు. తెలంగాణకు ఏది అవసరం అయినా ఢిల్లీ నుంచి నేను చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్‌కు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇందిరమ్మను ప్రధానిని చేసిన ఘనత మెదక్ ప్రజలదని, ఇందిరమ్మ హయాంలోనే పరిశ్రమల ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే బీజేపీకి దేవుళ్ల గుర్తుకొస్తున్నారని, రాముడి పేరుతో డ్రామాలు చేస్తున్నారన్నారు. కోట్లు తీసుకొని బీఆర్ఎస్ వెంకట్రామిరెడ్డికి టికెట్ కేటాయించిందని, ఒక్క ఉద్యమకారుడు జిల్లాలో దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించి ఆ పార్టీలను బుద్ధి చెప్పాలన్నారు.

## ఉచిత రేషన్‌తో బతుకులు బాగుపడవు : ప్రియాంకగాంధీ

>> బాగుపడవని పేర్కొన్నారు. ఉద్యోగం కావాలా? ఐదు కేజీల రేషన్ కావాలా? అని ఎవరైనా అడిగితే.. తప్పకుండా ఉద్యోగాన్నే కోరుకుంటారని ఆమె పేర్కొన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ప్రియాంక గాంధీ అన్నారు. తమ సమస్యలను గురించి తెలుసుకుని, వాటిని పరిష్కారం చూపాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం నిరుద్యోగం కోసం ఏమి చేసింది. ఎక్కువగా ఉన్న ధరలను తగ్గించడానికి ఏమైనా చర్యలు తీసుకుందా? రైతులకు, కూలీలకు ఏమైనా సహాయం చేసిందా అని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.

## బాబు వాగ్దానాలు అమలు చేయలేనివి: సజ్జల

>> పేరు మీదూ 31లక్షల ఇళ్ళ నట్టాలు అందించామన్నారు.కియాను మించిన పరిశ్రమలు చాలా వచ్చాయి.ఇంకా వస్తునే ఉన్నాయి,దేశ జీడీపీలో ఏపీ వాటా 4.82 శాతానికి పెరగడం అభివృద్ధి కాదా ? అంటూ సజ్జల ప్రశ్నించారు.మేము ఏదీ అమలు చేయని వాగ్దానం చేయలేదు. చేస్తామన్నవి చేసామన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో మాతో ఉంటారు. అమిత్‌షా, ప్రధాని మోడీ మాటలు పట్టించుకోరన్నారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

>> అంశంలో తమ పార్టీ ధోరణి ఎప్పటికి మారదని జగన్ స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలకు ఇచ్చే రిజర్వేషన్లల్లో అన్ని వర్గాల వారికి ఇవ్వడంలేదని కేవలం ఆర్థికంగా వెనుకబాటు, బడుగు, బలహీన వర్గాల వారికి మాత్రమే 4శాతం రిజర్వేషన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల పరిపాలనలో మైనార్టీలకు చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించామని రాజకీయ ఎదుగుదల కోసం నలుగురు మైనార్టీలకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని, ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చామని అలాగే పొలిటికల్ రిజర్వేషన్ 4శాతంలో భాగంగా 175 సీట్లల్లో 4శాతం అభ్యర్థులకు అవకాశం ఇచ్చిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. కర్నూలులో ముస్లిం మైనార్టీ ఓటింగ్ శాతం అధికంగా ఉన్నందున అనుభవజ్ఞుడైన రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ అహమ్మద్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు విన్నవించారు.

# ఐదేళ్ల భవిష్యత్తుకు మీ ఓటు

>> చేసారా అంటూ నిలదీశారు. రైతులు ఎంతో నమ్మకంతో రుణమాఫీ చేస్తానంటే నమ్మితే చేశాడా అంటూ నిలదీశారు. పొదుపు సంఘాల రుణమాఫీ కూడా చేయలేక అడపడచులను మోసం చేశారన్నారు. అడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్లు, ఇంటింటికీ జాబు, లేకుంటే నిరుద్యోగభృతి, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చాడా అంటూ నిలదీశారు. కొత్త మోసాలతో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అచరణ యోగ్యంకాని మ్యానిఫెస్టోతో ప్రజలను అధికారం కోసం మోసం చేసేందుకు కూటమి కట్టి కుట్ర చేస్తున్నాడన్నారు. బాబు జీవితమంతా కుట్రలు, మోసాలు, దోచుకోవడం, దాచుకోవడమేనని,చంద్రబాబు దగ్గర దొంగ డబ్లు దండిగా ఉందని, ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులిస్తే వద్దనకుండా తీసుకోవాలని, అయితే ఓటేసే ముందు మీకు ఎవరివల్ల మంచి జరిగిందో భార్య, బిడ్డలతో చర్చించి మీకు మీ బిడ్డ మంచి చేసి ఉంటే అశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.జగనన్న ఇంతకాలం పేదల కోసం అమలు చేసిన నవరత్నాల పథకాలు, గ్రామ సచివాలయ వాలంటరీ సేవలు కొనసాగాలంటే పేదవాడి భవిష్యత్తు కోసం పోలింగ్ కేంద్రంలో ఫ్యాను గుర్తుపై రెండు భటన్లు నొక్కాలని సూచించారు. కళ్యాణదుర్గం అభ్యర్థిగా విజ్ఞానంతుడు, మంచివాడు, బిసి వర్గానికి చెందిన తలారి రంగయ్యను, అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో కూడా 175కు 175, ఎంపిలు 25కు 25 స్థానాఊ గెలవాల్సిందేనని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు.ఈ కార ్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, ఎల్.ఎం.మోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 838139
2nd Prize Rs.7000/- 39432
3rd Prize Rs.3500/-
01188 07069 18606 27874 34505
74221 76047 86380 95754 95819
4th Prize Rs.200/-
1877 2856 3212 3642 3801 4283 6279
6303 8596 9915
5th Prize Rs.100/-
0334 1409 1442 2106 3058 6334 6690
6758 9478 9827
6th Prize Rs.50/-
0288 1741 3282 5240 6217 7910 9333
0373 1862 3346 5256 6250 8115 9348
0554 2172 3370 5365 6412 8192 9465
0753 2182 3510 5658 6465 8216 9520
0782 2289 3624 5744 6617 8302 9535
0908 2304 4101 5787 6689 8459 9564
1043 2312 4229 5791 6691 8568 9727
1123 2415 4233 5824 6879 8577 9863
1239 2669 4351 5850 6976 8610 9894
1299 2712 4487 5865 7083 8656 9988
1373 2965 4529 5930 7124 8679
1426 3054 4536 5933 7183 8711
1580 3120 4626 6082 7258 8878
1657 3192 4731 6139 7662 8990
1713 3226 4733 6145 7844 9182

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 133378
2nd Prize Rs.7000/- 44023
3rd Prize Rs.3500/-
00576 07574 29233 29402 52893
58932 72771 76344 78249 80810
4th Prize Rs.200/-
1318 1357 1928 1943 2827 4340 6261
7979 8221 9738
5th Prize Rs.100/-
0408 0429 1019 3868 5150 6567 6690
7652 8413 9286
6th Prize Rs.50/-
0156 1619 2803 4352 6203 7234 8895
0166 1744 2979 4380 6262 7236 8971
0198 1847 3123 4407 6338 7274 9067
0251 1904 3292 4448 6441 7374 9301
0366 1927 3469 4641 6461 7389 9351
0544 1972 3591 4649 6518 7415 9517
0683 1983 3616 4871 6524 7631 9640
0831 2042 3668 4878 6552 7841 9786
0931 2245 3776 5070 6836 7854 9825
1065 2341 3834 5249 6866 8045 9941
1260 2471 3837 5277 7035 8120
1268 2516 3866 5350 7070 8386
1281 2547 3989 5637 7088 8446
1361 2639 4190 6080 7210 8499
1580 2746 4238 6178 7220 8873

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 371453
2nd Prize Rs.7000/- 13807
3rd Prize Rs.3500/-
05221 13256 20369 20743 36751
67174 90268 93435 93498 96480
4th Prize Rs.200/-
0729 3766 5197 6016 6047 7230 8530
9409 9492 9866
5th Prize Rs.100/-
0800 0931 1532 1616 2245 2826 3025
3065 5904 8478
6th Prize Rs.50/-
0055 1410 2948 4693 5769 7292 9055
0256 1501 2960 4702 6067 7433 9125
0269 1580 3084 4758 6246 7474 9147
0270 1700 3168 4868 6296 7478 9220
0316 1735 3411 4974 6302 7516 9575
0368 1809 3510 4998 6328 7709 9795
0445 1925 3596 5117 6559 7896 9835
0624 1986 3941 5130 6615 8024 9841
0654 1993 4072 5260 6676 8113 9846
0840 2139 4145 5335 6903 8369 9896
1069 2219 4451 5426 6964 8425
1183 2641 4519 5521 7074 8470
1233 2753 4547 5588 7173 8586
1283 2770 4572 5659 7219 8708
1393 2856 4626 5719 7258 8792

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 572491
2nd Prize Rs.7000/- 43853
3rd Prize Rs.3500/-
07243 10642 16181 30467 60052
88635 96356 97954 98725 98955
4th Prize Rs.200/-
0578 1227 1436 3093 3340 5304 6183
7676 9348 9653
5th Prize Rs.100/-
0509 0846 1487 2868 3186 3207 5139
7132 8273 9395
6th Prize Rs.50/-
0007 1478 3197 4404 6591 7833 9280
0016 1862 3359 4714 6631 8050 9410
0142 2245 3368 4765 6667 8070 9438
0147 2311 3594 4887 6786 8234 9444
0290 2407 3599 5207 6897 8252 9536
0391 2460 3626 5832 7068 8317 9618
0424 2534 3667 5948 7089 8366 9765
0440 2617 3697 5957 7133 8704 9856
0573 2733 3756 6129 7160 8734 9879
0592 2958 3936 6159 7251 8742 9929
0699 2976 3961 6248 7359 8748
0729 2986 3972 6337 7542 8845
0909 3027 4008 6438 7589 8995
1174 3034 4020 6455 7634 9172
1217 3096 4263 6457 7792 9210

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 957346
2nd Prize Rs.7000/- 32344
3rd Prize Rs.3500/-
09002 23077 23927 36674 59406
69844 83326 92321 98009 98361
4th Prize Rs.200/-
2046 2855 3075 5035 6052 6605 7024
7205 8454 9151
5th Prize Rs.100/-
0051 0401 1139 2906 4973 5685 6708
6900 7524 9804
6th Prize Rs.50/-
0032 1591 2894 3778 6043 7240 8915
0324 1799 3003 3962 6166 7304 8919
0410 1848 3034 4057 6316 7521 9209
0565 1865 3148 4547 6322 7561 9217
0601 2102 3159 4630 6343 7613 9333
0618 2144 3250 4836 6366 7630 9421
0619 2182 3311 5125 6532 7764 9429
0873 2284 3356 5194 6543 7777 9888
1075 2286 3541 5332 6552 8082 9927
1210 2608 3580 5334 6671 8129 9955
1236 2637 3588 5367 6737 8143
1290 2754 3602 5394 6838 8363
1310 2767 3628 5424 6847 8422
1386 2815 3651 5763 7023 8632
1399 2861 3686 5893 7176 8842

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 218171
2nd Prize Rs.7000/- 88329
3rd Prize Rs.3500/-
02643 21344 25416 30368 48694
58055 76119 78704 88965 92941
4th Prize Rs.200/-
0791 1147 1525 1538 2423 2781 4023
9325 9483 9809
5th Prize Rs.100/-
0243 4108 6908 6940 7230 7461 7868
9025 9222 9384
6th Prize Rs.50/-
0101 1174 2247 4110 5549 7205 8759
0107 1253 2521 4254 5550 7243 8821
0114 1317 2642 4326 5594 7272 8837
0303 1381 2730 4492 5750 7400 8863
0512 1521 2992 4538 5990 7445 8927
0659 1530 3041 4540 5994 7454 8944
0691 1566 3291 4542 6134 7732 8998
0693 1682 3361 4637 6323 7752 9354
0765 1716 3409 4638 6525 7834 9693
0872 1903 3511 4931 6683 7920 9839
0933 2041 3519 5066 6856 8311
0991 2062 3812 5383 6934 8361
1022 2139 3831 5479 7003 8495
1061 2157 3914 5522 7032 8596
1108 2198 3985 5530 7146 8714

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 722337
2nd Prize Rs.7000/- 65749
3rd Prize Rs.3500/-
04144 08602 31849 46391 53413
56774 60751 72023 79011 84738
4th Prize Rs.200/-
0203 2435 4618 5462 6452 6483 6909
7308 8501 8997
5th Prize Rs.100/-
1323 1539 1616 1673 3109 4156 4360
6002 7791 9410
6th Prize Rs.50/-
0109 1408 3225 4307 5683 7411 9204
0148 1461 3305 4352 5784 7472 9218
0170 1519 3424 4443 5957 7516 9247
0177 1576 3426 4497 6016 7743 9460
0294 1744 3428 4550 6074 7862 9500
0323 1968 3475 4606 6190 7962 9560
0500 2044 3528 4782 6207 7972 9720
0601 2161 3550 5060 6277 8016 9775
0764 2413 3690 5077 6487 8169 9817
0826 2542 3710 5080 6717 8196 9843
0945 2560 3890 5105 6721 8509
1056 2750 3909 5143 6791 8699
1068 2955 3998 5365 6874 8796
1157 3022 4030 5414 7170 8981
1233 3044 4180 5567 7356 9042

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 697942
2nd Prize Rs.7000/- 49581
3rd Prize Rs.3500/-
02974 18201 22430 30803 43416
46547 79714 84006 93789 94140
4th Prize Rs.200/-
0666 1552 1976 3462 4838 5501 5610
6993 8637 9897
5th Prize Rs.100/-
1343 1624 2636 2963 3195 6361 7156
7336 7548 9568
6th Prize Rs.50/-
0148 1501 3482 5270 6738 8051 9329
0320 1546 3577 5276 6783 8142 9517
0329 1580 3622 5421 6794 8149 9605
0376 1787 3662 5550 6820 8518 9611
0424 2036 3945 5557 7095 8537 9631
0526 2173 4279 5588 7238 8620 9727
0563 2415 4325 5759 7359 8700 9817
0568 2509 4329 5820 7410 8796 9829
0637 2602 4560 6174 7598 8815 9890
0736 2730 4599 6175 7676 8898 9956
0772 2864 4720 6268 7806 9096
0775 2911 4723 6300 7874 9221
1312 2990 4886 6435 7969 9223
1316 3067 5097 6521 7996 9293
1442 3366 5175 6641 7997 9322

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 445145
2nd Prize Rs.7000/- 21354
3rd Prize Rs.3500/-
09367 23217 23930 35590 41074
42944 46300 47366 84215 96766
4th Prize Rs.200/-
1089 1118 4456 4593 4724 5827 6257
7811 8759 9853
5th Prize Rs.100/-
0197 0989 3600 4670 5627 6384 7915
8195 9787 9883
6th Prize Rs.50/-
0196 1457 2806 3904 5086 7017 8632
0540 1604 2835 4018 5123 7117 8833
0668 1694 2844 4110 5141 7249 8937
0802 1727 2882 4217 5178 7486 9002
0898 1737 2884 4391 5223 7699 9077
0905 1763 3065 4432 5280 7714 9643
0926 1862 3133 4442 5476 7736 9645
0939 2031 3141 4520 5542 7817 9793
0985 2086 3244 4530 5675 8012 9830
0990 2088 3246 4580 5825 8240 9869
1011 2145 3341 4585 5931 8346
1063 2201 3354 4717 6098 8375
1342 2280 3392 4950 6703 8407
1382 2545 3630 4954 6752 8433
1399 2597 3785 5072 6995 8578

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 352859
2nd Prize Rs.7000/- 37480
3rd Prize Rs.3500/-
08578 08761 11192 16382 19781
24105 31484 51547 62897 99824
4th Prize Rs.200/-
0676 3619 4526 5585 5665 6334 6473
8361 9276 9839
5th Prize Rs.100/-
2379 5383 5560 5723 5994 6933 7654
8356 8687 9631
6th Prize Rs.50/-
0246 2063 3347 5174 6079 8034 8881
0470 2068 3560 5220 6105 8144 9216
0625 2220 3632 5245 6108 8169 9296
0689 2304 3663 5283 6174 8290 9493
0694 2321 3954 5416 6180 8297 9591
0719 2691 3963 5455 6187 8331 9704
0851 2779 3964 5507 6226 8481 9756
0897 2921 4048 5562 6476 8492 9762
1007 2928 4282 5587 6534 8514 9833
1446 3041 4491 5607 6557 8532 9991
1474 3058 4650 5615 6683 8577
1536 3122 5005 5638 6808 8627
1551 3164 5095 5764 7617 8741
1918 3236 5122 5876 7847 8831
1931 3278 5126 5892 8001 8866

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 598367
2nd Prize Rs.7000/- 51273
3rd Prize Rs.3500/-
13484 16477 24789 39461 47697
56885 63458 73542 85745 97602
4th Prize Rs.200/-
1877 2373 2401 2774 5750 6120 6971
7597 8286 9136
5th Prize Rs.100/-
1216 1698 5408 7569 7653 7718 7989
8995 9599 9675
6th Prize Rs.50/-
0269 1382 2493 5026 5736 7849 9267
0382 1467 2786 5028 5740 7997 9305
0437 1479 3329 5051 5899 8073 9336
0503 1559 3341 5110 6205 8100 9467
0512 1832 3528 5175 6254 8551 9514
0559 1837 3839 5215 6361 8666 9590
0576 1942 3960 5234 6380 8734 9687
0746 2002 4022 5277 6658 8747 9815
1075 2022 4027 5327 6912 8758 9838
1182 2073 4212 5417 6944 8821 9987
1233 2227 4243 5426 6972 9069
1297 2387 4499 5549 7074 9097
1366 2432 4594 5583 7152 9118
1373 2461 4867 5594 7249 9139
1377 2473 4944 5626 7665 9192

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 475983
2nd Prize Rs.7000/- 65683
3rd Prize Rs.3500/-
16343 21659 28568 32341 44724
59850 63406 71653 88559 95628
4th Prize Rs.200/-
2506 3296 3543 5542 5964 5987 6602
7853 8193 9289
5th Prize Rs.100/-
0585 0815 0929 1251 1880 3424 3814
4808 5560 9048
6th Prize Rs.50/-
0021 1120 2919 4284 6148 7635 8703
0056 1395 3004 4291 6172 7891 8887
0150 1670 3114 4419 6306 7966 8934
0239 1758 3249 4425 6369 7984 8983
0268 1795 3281 4436 6425 8039 9103
0342 1867 3351 4505 6628 8180 9267
0357 2118 3367 4552 6718 8211 9328
0384 2308 3402 5061 6734 8329 9354
0638 2468 3662 5375 6836 8376 9548
0664 2539 3673 5765 6928 8415 9793
0689 2589 3778 5771 7011 8448
0690 2626 3911 5861 7036 8517
0766 2649 4016 6003 7352 8612
0814 2716 4048 6059 7477 8628
1075 2848 4268 6076 7536 8652

# భూసేకరణ ప్రకటన ఉపసంహారణపై దాఖలైన పిల్ విచారణ వాయిదా

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో భూసేకరణ ప్రకటన ఉపసంహారణపై దాఖలైన పిల్ విచారణ వాయిదా పడింది. రాజధాని అమరావతి పరిధిలోని వివిధ గ్రామాల్లో భూసేకరణ ప్రకటనను ఉపసంహరిస్తూ గుంటూరు జిల్లా కలెక్టర్ ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇచ్చిన నోటిఫికేషన్లను సవాలు చేస్తూ 'అమరావతి రాజధాని సమీకరణ రైతుసమాఖ్య' ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సాంబశివరావు, రాజధాని రైతు పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శి ధనేకుల రామారావు హైకోర్టులో దాఖలు చేసిన పిల్ పై విచారణ వేసవి సెలవుల తర్వాతకు వాయిదా పడింది. ఈ వ్యాజ్యం హైకోర్టు సీజే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు బుధవారం విచారణకు రాగా..కొంతమంది రైతుల తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి స్పందిస్తూ తమ భూములు తీసుకున్నందుకు సొమ్ము చెల్లించాలని ప్రభుత్వాన్ని, సీఆర్‌డీఏను కోరామన్నారు. సొమ్ము చెల్లించడంలో విఫలమైనందును భూసేకరణ ప్రకటనను ఉపసంహరించుకోవాలని కోరామని, ఈ రైతుల తరపున ఇంప్లీడ్ పిటిషన్ వేశామని చెప్పారు. దానిని అనుమతించాలని కోరారు. పిటిషనర్లు/రాజధాని రైతు సంఘాల తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు స్పందిస్తూ..ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదించారు. అయితే ఆయన వాదన మధ్యలోనే ఈ వ్యాజ్యాన్ని వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతించింది.

# సంక్షేమ పథకాల నిధుల నిలిపివేత కేసులో తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల కోడ్ ఉన్నందున సంక్షేమ పథకాలు ఆపేయాలంటూ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఆదేశాలపై పలువురు లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలు చేసారు. దీనిపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు ఎన్నికల సంఘం వివరణ తరువాత తీర్పును రిజర్వు చేసింది. ఇప్పుడు సంక్షేమ పథకాలను వాయిదా వేయడం వలన లబ్ధిదారులు నష్టపోతారని, ఒక విధాన క్రమంలో చివరి విడుత నిధులను నిలిపివేయడం సరికాదని పిటిషనర్లు తరపు న్యాయవాదులు వాదించారు. జనవరి– మార్చి మధ్యంలో ఆయా సంక్షేమ పథకాలకు బటన్లు నొక్కినప్పుడు ఎన్నికల మందు నిధులు ఎలా విడుదల చేస్తారని విచారణ సందర్భంగా ఈసీ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో మొదట తాము నిధులు జూన్ ఆరు తరువాత విడుదల చేయాలన్నమని, ప్రభుత్వ విజ్ఞప్తితో పోలింగ్ ముగిసిన తరువాత విడుదలకు అనుమతినిచ్చామని ఈసీ వివరించింది. ఈ అంశంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉండవచ్చుననే విషయం గ్రహించాలని పిటిషనర్లు తరపు న్యాయవాదులు వాదించారు. ఈసీ ప్రభుత్వం నుంచి ఈ విషయంలో సమాధానం రాబట్టలని, అయినప్పటికి నిధుల విడుదలను నియంత్రించడం, లబ్ధిదారుల హక్కులకు భంగం కలిగించడమని పిటిషనరు తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

# నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా స్థానికుడైన మండవకు ఇవ్వాల్సింది

## రేణుకాచౌదరి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి టికెట్ టి.జీవన్‌రెడ్డికి అనవసరంగా ఇచ్చారని స్థానికుడైన మండవ వెంకటేశ్వరావుకు ఇచ్చి ఉండా ల్సిందని రాజ్యసభ ఎంపి రేణుకా చౌదరి అభిప్రాయపడ్డారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. మండవ వెంకటేశ్వరావు ఖమ్మం నుంచి పోటీ చేయాలనుకుంటే కార్యకర్తలు ఒప్పుకోలేదని ఆమె తెలిపారు.

ఖమ్మం పొంగులేటి వియ్యంకుడు రామసహాయం రఘురామారెడ్డికి కేటాయించారు. జీవన్‌రెడ్డికి రెండు సీట్లు కేటాయించినట్లు అయిందికదా అని ఆమె ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ తన అభిప్రాయం వ్యక్తపరిచారు.



# రెండు అమెరికా విశ్వవిద్యాలయాలతో ఎఎన్యూ ఎంఒయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 9,ప్రభాతవార్త :** వర్సిటీని అమెరికాలోని టెక్సాస్ వెస్లీయాన్ విశ్వవిద్యాలయ ఇంటర్నేషనల్ అడ్మిషన్ కోఆర్డినేటర్ జూలిస్మిత్ బృందం గురువారం సందర్శించారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల్లోని కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని సందర్శించారు. అక్కడి స్మార్ట్‌క్లాస్ రూమ్‌లు, లేబరేటరీలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. విభాగంలోని 3డి ల్యాబ్‌తో సహా 200కెపాసిటీ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఫార్మసీ, ఫిజిక్స్, బుద్దిస్ట్ స్టడిస్ విభాగాలను సందర్శించి విదేశీ విద్యార్థులతో మాట్లాడారు. అంతర్జాతీయ విద్యార్థుల వసతి గృహం సందర్శించి అక్కడ సదుపాయాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తో సమావేశ మయ్యారు. అమెరికాలోని లెటర్నియో యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ కోర్సు చదవడానికి నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉన్న అవకాశాన్ని వివరించారు. అందులో భాగంగా రెండు విశ్వవిద్యాలయాల మద్య విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర విద్య, పరిశోధన మీద కలసి పని చేయనున్నారు. విద్యార్థులు సగం కోర్సును ఏఎన్‌యులో చదివి మిగిలిన కోర్సును ఆ విశ్వవిద్యాలయాల్లో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు ప్రొఫెసర్ గుజ్జు చెన్నారెడ్డి తెలిపారు. ఈ ఎంఒయు మూడేళ్ళపాటు ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌లో క్లౌడ్ కంప్యూటర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూటిరీ, డేటా అనలిటిక్స్ వంటి విభాగాల్లో ఆయా విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా విశ్వవిద్యాలయాలు నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జూలి స్మిత్ విశ్వవిద్యాలయంలో విద్యా పరిశోధనలకు మంచి వాతావరణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి, పిజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమీల రాణి, అధ్యాపకులు, తదితరులు

# జగ్గయ్యపేట వైఎస్సార్సీ కౌన్సిలర్ సాంబ షాక్

## - అనుయాయులతో టిడిపిలో చేరిన సాంబ



**జగ్గయ్యపేట, మే 9, ప్రభాతవార్త :** ఎన్నికల పోలింగ్ రోజులు దగ్గరపడుతుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వీడ్కోలు పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ కౌన్సిలర్ నూకల సాంబశివరావు (సాంబ) ఆపార్టీకి షాక్ ఇచ్చారు. వైఎస్ఆర్‌సి పార్టీకి రాజీనామాచేశారు. ఆరు సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి చేస్తున్నాని, ఆర్యవైశ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత లభించటంలేదని ఆయన ఆరోపించారు. ఇంకా నలుగురు వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి వారితో టచ్‌లో ఉన్నారని వారంతా పార్టీలోకి ఎప్పుడు వస్తారో, స్పష్టంగా తనకు తెలియదని అన్నారు. కాగా గురువారం సాయంత్రం జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్-ఛైర్మన్ నూకల కుమారరాజ, నాయకులు పతావుల్లా సమక్షంలో సాంబ తెలుగుదేశం పార్టీలో చేరారు. అనుయాయులతో కలిసి పట్టణ ప్రధానవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సాంబా మాట్లాడుతూ గెలుపుకోసం పనిచేస్తానన్నారు. జగన్ ముస్లింలకు ద్రోహం చేశారని, ముస్లిం కోసం కొత్తగా ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదని, అమలులోవున్న రంజాన్ తోఫాతో సహా పది పథకాలను రద్దుచేశారని విమర్శించారు. సిఏఏ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్ చట్టాలకు అనుగుణంగా పార్లమెంట్‌లో ఓటు వేసినందుకు జగన్‌కు ఓటు వెయ్యాలా అంటూ ప్రశ్నించారు. విజ్ఞత కలిగిన ముస్లింలు ఒకసారి ఆలోచించి టిడిపి కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్‌ను గెలిపించాలని కోరారు. కాగా ఈకార్యక్రమంలో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు కూడా పాల్గొన్నారు.

# నేడు అక్షయతృతీయ శ్రీ మహాలక్ష్మి యాగం



వేదవిద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, మే 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నేడు అక్షయ తృతీయ సంధర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ యాగంలో పాల్గొన దలచిన భక్తులు రు.1000 లు రుసుము చెల్లించి పాల్గొంటే వారికి శేషవస్త్రము, రవిక, పెద్దలడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదములను అందిస్తామన్నారు. అలాగే 12వ తేదీన జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్రీ అమ్మవారి ఆలయం ఎదురుగా గల రావిచెట్టు వద్ద వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5 గంటలకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ నగరోత్సవం కనకదుర్గానటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుని గుడి, రథం సెంటర్, దుర్గాఘాట్‌రోడ్డు మీదుగా కొండపైకి చేరుతుందన్నారు.

- వేదోక్తంగా దక్షిణామూర్తివరులకు పూజలు:

దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణా మూర్తి వారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

- ఆకట్టుకున్న పార్వతి కళ్యాణం హరికథాగానం

దుర్గమ్మను నిత్యం తమ కళలతో అర్చిస్తున్న ధర్మపథంలో భాగంగా గురువారం తాడేపల్లిగూడెంకు చెందిన శారద భాగవతారిణి పార్వతి కళ్యాణం హరికథను హృద్యంగా వివరించారు. శివ వైభవం, అమ్మవారి కళ్యాణఘట్టాలను భక్తులను ఆకట్టుకునేలా వినిపించారు.

- కోర్సు పూర్తయిన వేద విద్యార్థులకు పట్టాల పంపిణీ:

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పోరంకి వేదపాఠశాలలో వేదవిద్యను పూర్తి చేసుకున్న 8 మంది వేదవిద్యార్థులకు గురువారం ఇఓ కెఎస్ రామారావు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష అధికారులుగా టిటిడి దేవస్థానంకుచెందిన రెంటచింతల సోమయాజులు, ఆగిరిపల్లి వేదపాఠశాలకుచెందిన సీనియర్‌ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహామూర్తి, పోరంకి వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖశాస్త్రి, పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను ఇఓ కెఎస్ రామారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

# బిజెపితో బిఆర్ఎస్ పోరు వల్లే కవితకు తప్పనిజైలు

## రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖత్ అయి బిఆర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిజెపితో బిఆర్ఎస్ పోరాటం చేయడం ఫలితంగానే కెసిఆర్ కూతురు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని..బిజెపితో బిఆర్ఎస్ కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారు కాదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో గురువారం ముస్లిం, మైనార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి బిజెపితో ములాఖాత్‌యై బిఆర్ఎస్ లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిజెపికే మేలు జరుగుతుందన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్న 10 యేండ్ల కాలంలో కర్ఫ్యూలు అల్లర్లు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక్క మైనార్టీ మంత్రి లేడని..కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో డిప్యూటి సిఎం మైనార్టీ నేతకు ఇచ్చామని గుర్తు చేశారు. సచార్ కమిటీని కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసి అదుకున్నారని వివరించారు. రాష్ట్రంలో రెండు మూడు ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలను 204కు పెంచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు గుండు భూపేష్, వజీర్, మోయిజ్, వహాద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# ఎప్ సెట్.. ఇంజినీరింగ్ పరీక్షలకు 94.3 శాతం హాజరు

## రెండు సెషన్‌లలో జరిగిన పరీక్షలు.. రేపటి వరకు కొనసాగింపు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షల్లో భాగంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష గురువారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మరో రెండు రోజులపాటు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలను తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్-2024 పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలకి 94 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2024కి ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20 కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ప్రారంభమైన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మంది దరఖాస్తు చేసుకోగా.. 39,304 మంది హాజరు కాగా.. ఏపీలో 9614 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 8772 మంది హాజరయ్యారు. మొత్తంగా మొదటి సెషన్‌కి 50,978 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 48,076 మంది హాజరయ్యారు. వారిలో మొత్తంగా 94.3 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో తెలంగాణ నుంచి 41,364 మందికి గానూ 39,288 మంది హాజరు కాగా.. ఏపీలో 9619 మందికి గానూ 8864 మంది హాజరయ్యారు. మొత్తంగా రెండో సెషన్‌లో 50,983 మందికి గానూ 48,152 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 94.4 శాతం మంది హాజరయ్యారు.

# తిరుమల సమాచారం

# ఐదేళ్లలో ముందుకు సాగని అన్నమయ్యకాలిబాట అభివృద్ధి

## - కాలినడకభక్తులకు ప్రత్యామ్నాయమార్గమన్న టిటిడి పెద్దలు !



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రియభక్తుడు... పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు నడచివచ్చిన కాలిబాట మార్గాన్ని అభివృద్ధి చేయాలనే తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైపోయింది. 2019వ సంవత్సరం నుండి ఐదేళ్ళుగా టిటిడి ధర్మకర్తల మండళ్ళు ఈ కాలిబాట అభివృద్ధి మాటలకే పరిమితంచేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రెండు ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు రూపొందిస్తే రెండూ ఎక్కడికక్కడ అలాగే వదిలేయడం పనితీరుకు నిదర్శనం. ఒకటి అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధి, మరొకటి తిరుమలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం బాలాజీరిజర్వాయర్. ఈ రెండూ అలాగే వదిలేశారు. వేలకోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ రూపొందిస్తున్నా అవసరమైన శాశ్వత ప్రాజెక్టులపై టిటిడి గానీ ,రాష్ట్రప్రభుత్వంగానీ ప్రత్యేకదృష్టి సారించకపోవడం విచారకరం. 2019వ సంవత్సరానికి ముందునుండి దశాబ్ధకాలంగా రాజంపేట నియోజకవర్గ వైసిపి నేత ఆకేపాటి అమరనాధరెడ్డి అన్నమయ్యకాలిబాట మార్గంలో ప్రతి ఏడాది జనవరినెలలో వేలాదిమంది ఆ ప్రాంత భక్తులతో కలసి కాలినడకన తిరుమలకు చేరుకుంటారు. ఆ సమయంలో మాత్రమే ఈ మార్గంపై ప్రత్యేక కథనాలు వెలువడుతాయి. ఆ తరువాత ఈ మార్గం గురించి పట్టించుకునేవారే ఉండరనేది వినిపిస్తున్న విమర్శలు. తిరుమలకొండపై పార్వేటమండపం వద్ద నుంచి మామండూరు మీదుగా పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఈ కాలిబాట ఉండటంతో తిరుమలకు మూడవఘాట్‌రోడ్డుగా ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. అన్నమయ్యకాలిబాట మార్గాన్ని పూర్తిగా నడకదారి భక్తులకు వీలుగా నిర్మించాలనే యోచన దాదాపు తొమ్మిదేళ్ళుగా వస్తోంది. 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటై, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కడపజిల్లావాసి కావడంతో అన్నమయ్యకాలిబాట మార్గాన్ని అభివృద్ధిచేసి ,హైదరాబాద్, కర్నూలు, కడప వైపు నుండి తిరుమలకు వచ్చే భక్తులకు సులభంగా ,వీలుగా కాలిబాట మార్గాన్ని తీర్చిదిద్దాలనేది నిర్ణయం. అయితే ఈ నిర్ణయాలకు ఎక్కడికక్కడ బ్రేక్ పడుతూనే ఉంది. అదే సమయంలో 2021వ సంవత్సరంలో తుఫాన్ సంభవించి బలమైన వరదలతో తిరుమలకు ఇప్పటికే ఉన్న ఘాట్‌రోడ్డులు, కాలినడక మార్గాలు పూర్తిగా కోతకు గురవడం, కొట్టుకుపోవడం, రక్షణగోడలు ధ్వంసమవడం జరిగింది. కాలినడక మార్గాల్లో బండరాళ్ళు జారిపడ్డాయి. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవాంతరాలు కలగడమోగాక టిటిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఏకంగా పదిరోజులు తిరుమల రెండోఘాట్‌ను మూసివేసి మొదటిఘాట్‌పైనే రాకపోకలు సాగించారు. ఆ తరువాత వరదలు తగ్గడంతో ఘాట్‌రోడ్లను అభివృద్ధిచేసి వాహనాలను పూర్తిస్థాయిలో అనుమతినించారు. ఆ వరదల సమయంలో తిరుమలకు ప్రత్యామ్నాయంగా మూడోఘాట్‌రోడ్డు(కాలిబాట)అవసరాన్ని టిటిడి గుర్తించింది. ఇందుకు అన్నమయ్యకాలిబాటను తీర్చిదిద్దే యోచనతో ప్రతిపాదనలు రూపొందించింది. నాలుగేళ్ళక్రిందటే తొలుత వారంరోజుల వరకు ఈ మార్గంపై పెద్దఎత్తున చర్చ మొదలైంది. అటవీప్రాంతంలో నడకదారిని పరిశీలించడం వరకే అప్పటి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ వర్గాలు పరిమితమైపోయారు. అయితే అన్నమయ్యకాలిబాట అవసరాన్ని తాత్కాలికంగానే భావించారు. అటవీశాఖల నుంచి అనుమతి రావలసి వుందనికూడా తెలిపారు. స్వయంగా సుబ్బారెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు తిరుమల పార్వేట మండపంనుండి కడప మార్గంలో శేషాచలంఅడవిలో మామండూరు, కుక్కలదొడ్డి వరకు కాలినడకన వెళ్ళి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కడపవైపు నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు అన్నమయ్యకాలిబాట మార్గం ఉపయోగపడేలా చూడాలని సూచించారు. అయితే టిటిడి అధికారులు మాత్రం కొండకు మూడోప్రత్యామ్నాయ నడకదారిగా ఉంటుందని చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనలు ఎక్కడికక్కడే అటకెక్కాయి. అంతేగాక 2023-24,2024-25 టిటిడి వార్షిక బడ్జెట్‌ల ప్రతిపాదనల్లోనూ అన్నమయ్యకాలిబాట ప్రస్తావన లేకపోయింది. కేవలం డిపిఆర్‌తోనే సరిపెట్టేశారు అనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. వేంకటేశ్వరస్వామిపై భక్తిభావంతో రాజంపేట సమీపంలోని తాళ్ళపాక నుంచి కాలినడకన తిరుమలకొండకు అన్నమయ్య నడిచి వచ్చిన మార్గాన్ని అభివృద్ధిచేయడంపై ఎవరు, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎలా ముందుకు వెళతారనేది చర్చ మొదలైంది.

# తిరుమలలో తప్పిపోయిన వరంగల్ భక్తురాలు



**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు దర్శనానానికి వచ్చిన వరంగల్ జిల్లా ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఓ కుటుంబ బృందం నుండి సపవాత్‌సక్రి(64)మహిళ ఆలయం వెలుపల తప్పిపోయింది. మేనెల 1వతేదీ తెల్లవారుజామున స్వామివారిని దర్శనం చేసుకున్న ఈ కుటుంబం ఆలయంవెలుపలకు వచ్చారు. అదే సమయంలో ఈ మహిళ కనిపించకుండా పోయింది. తెలంగాణారాష్ట్రం వరంగల్‌జిల్లా ఉప్పలపాడుగ్రామానికి చెందిన ఎస్.బాబునాయక్ కుటుంబంతో కలసి గతనెల ఏప్రిల్ 30న తిరుమలకు వచ్చారు. అందరూ కలసి సర్వదర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. మేనెల 1వతేదీ తెల్లవారుజామున 1.30గంటలకు శ్రీవారి దర్శనం ముగించుకుని వెలుపలకు వచ్చారు. వారిలో ఉన్న అతని ఆమ్మ సపవాత్‌సక్రి తప్పిపోయింది. ఆచూకీ కోసం తిరుమల, తిరుపతి అంతటా వెదికారు. వరంగల్‌లోని బంధువులు, కుటుంబంసభ్యుల ఇళ్ళలో ఆచూకీ తెలియలేదు. దీంతో బాధితులు తిరుమలకు చేరుకుని 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు తిరుమల 1టౌన్ పోలీసులను 0877-2289027, 9440889831 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

# మే 21నుండి రిషికేశ్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలోని రిషికేశ్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21వతేదీ నుండి 29వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు 20వ తేదీ సోమవారం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. 21వతేదీ మంగళవారం ఉదయం ధ్వజారోహణం ఉంటుంది. ప్రతిరోజూ ఉదయంవేళల్లో 7.30గంటల నుండి 9గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకుస్వామివారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. కాగా తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు జరిగే వివరాలను టిటిడి వెల్లడించింది.

ఈ సందర్భంగా తొమ్మిదిరోజులు టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. రిషికేశ్ ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 21వతేదీ రాత్రి పెద్దశేషవాహనం, 25వతేదీ రాత్రి గరుడవాహనం, 26న రాత్రి గజవాహనం, 28న ఉదయం రథోత్సవం, 29న ఉదయం చక్రస్నానంతో ముగుస్తాయి.

# వైద్యకళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య కాలేజీల్లో ఫేజ్2 స్పెషాలిటీస్ విభాగంలో శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే17వ తేది లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 31 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత స్పెషాలిటీలో ఎండి, పీహెచ్‌డీతో పాటు ఐదేళ్ళ బోధనానుభవం కుడా ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు సమయంలో అవసరమైన పత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా దరఖాస్తు రుసుము ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఇందు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు. ఈ నెల17వ తేదితో ఇది ముగుస్తుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను నెట్‌ల శోదించి, సందర్శించాలి. ఈ పోస్టులన్నింటి పూర్తి స్థాయి రెగ్యూలర్‌గా తీసుకుంటారు. నిబంధనలను అనుసరించి ప్రారంభ వేతనం ఉంటుంది. దాదాపు పోస్టులన్నింటిని మౌఖిక పరీక్ష ఆధారంగానే భర్తీ చేస్తారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల్లో అన్ని ప్రత్యేక వైద్యనిపుణుతల గల వైద్యులు, బోధన సిబ్బందిని నియమించే క్రమంలో తాజా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.

## ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే కర్నూలు నగర రూపురేఖలు మారుస్తా..!

- చేనేత కులాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న టీజీ భరత్

5లో



**కర్నూలు న్యూసిటి, మే 9, ప్రభాతవార్తః**
ఎన్నికల్లో తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే చుస్తే కర్నూలు రూపురేఖలను మార్చిచూపిస్తానని కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని హోటల్ మౌర్యఇన్ పరిణయ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత కులాల వస్త్ర రెడిమెడ్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తే కర్నూలును స్మార్ట్ సిటిగా మార్చి చూపిస్తానని తెలిపారు. కర్నూలు నగరాన్ని ఎమ్మెల్యేగా మంత్రిగా, ఎంపీగా తన తండ్రి టీజీ వెంకటేష్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన కంటే ఎక్కువగా అభివృద్ధి చేయాలన్న..

## రాజకీయ ప్రకటనలపై ముందస్తు .. అనుమతి తీసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు డా.కె శ్రీనివాసులు

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఈనెల 13వ తేది పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భాన్ని పురస్కరించుకొని పత్రికల్లో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికెషన్ అఫ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా. కె శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులురెండు రోజుల ముందుగా ఈనెల 12, 13 తేదిల్లో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు ఎంసియంసి ధృవీకరణ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే పత్రికా యాజమాన్యాలు కూడ ఎంసియంసి ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థనల ప్రకటనలు ప్రచురించరాదని కలెక్టరు ఆ ప్రకటనలో కోరారు.



# ముస్లిం మైనార్టీలకు.. అండగా ఉంటా..!

- రాజకీయ స్వార్థం కోసం టీడీపీ మైనార్టీ ఓట్ల కోసం నాటకాలు
- ఐదేళ్ల పాలనలో ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించాం
- నలుగురు మైనార్టీలకు ఎమ్మెల్సీగా అవకాశం
- ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యేలుగా అవకాశం
- 175 స్థానాల్లో 4-శాతం పొలిటికల్ రిజర్వేషన్ ఇచ్చిన.. పార్టీ వైఎస్సార్‌సీపీ




**కర్నూలు కలెక్టరేట్, ప్రభాతవార్త :**



సంక్షేమ పథకాల అమలులో ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లను 4-శాతం అమలు చేస్తామని ముస్లిం మైనార్టీలకు అండగా నేనుంటానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మేము సిద్ధం బహిరంగ సభల్లో భాగంగా గురువారం కర్నూలు నగరంలో స్థానిక వైఎస్సార్ విగ్రహం సర్కిల్ నుండి బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు నూరైనా నూరు ఆరైనా మైనార్టీలకు 4-శాతం రిజర్వేషన్ ఉండి తీరాల్సిందేనని ఇది వైఎస్సార్ బిడ్డ మాటని ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తాను ఎంత దూరమైనా పోరాడుతానని వారికి అండగా ఉంటానని తెలిపారు. మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు నాయుడు చేతులు కలిపారని మైనార్టీలకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు ఉన్నారని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కల్లబొల్లి కబుర్లు చెబుతూ ముస్లిం మైనార్టీలను మోసం చేస్తున్నారని చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ఆయన ధ్వజమెత్తారు.

• వివరాలు 5లో

## శ్రీశైల మల్లన్న హుండి.. ఆదాయం రూ.2.81 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు,మే09,ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు జరిగిన మల్లన్న హుండి లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 2, 81, 51, 743/-రూపాయల నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 27రోజులలో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 212 గ్రాములు 600మిల్లీగ్రాముల బంగారు, 3కేజిల 770గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా 644-యుఎస్ఏ డాలర్లు, 56-మలేషియా రియాల్, 149- సౌదిఆరేబియా రియాల్స్,715-యుకే పౌండ్స్, 20-యురోస్, 12-సింగపూర్ డాలర20-కెనాడా డాలర్లు, 60-అస్ట్రేలియ డాలర్లు,115-యుఏఈ దిర్హామ్స్, 17-ఖత్తార్ రియాల్, 20-థాయ్ ల్యాండ్‌భత్, మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కి పును చెపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు,అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లాకు.. 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు



**నంద్యాల క్రైం, మే 9, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లాకు 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు సాధారణ, సమస్యాత్మక పోలీస్‌స్టేషన్ల బందోబస్తు ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న తీరు గురించి వారికి వివరించారు. ఎన్నికలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, సాయుధ బలగాల సమీకరణ, మోహరింపు మొదలైన వాటి గురించి జిల్లా ఎస్పీ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ఉపయోగించే అక్రమ మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి అనుమతి పొందే విధానం తదితర అంశాల గురించి వివరించారు. వారి శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్నిసబ్ డివిజన్లకు వారిని .. కేటాయించడం జరిగిందన్నారు.

5లో

# మే 13న పోలింగ్ ..!

- : ఓటర్లందరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- : 11వ తేది సాయింత్రం వరకే ప్రచార గడువు
- : జిల్లాలో 100 శాతం వెబ్ కాస్టింగ్ అమలు
- : పోలింగ్ రోజు 144 సెక్షన్ అమలు
- : ఎస్పీ కృష్ణ కాంత్, జిల్లా ఎన్నికల అధికారిజ్రిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూలు, మే 09, ప్రభాతవార్త :**
జిల్లాలోని ప్రజలందరూ మే 13 వ తేది పెద్ద ఎత్తున పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొని ఓటింగ్ శాతాన్నిపెంచడంతో పాటు, ఓటు గోప్యతకు భంగం కలిగించకుండా మొబైల్ ఫోన్లను పోలింగ్ కేంద్రాలలోకి తీసుకొని రాకూడదని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సన్నద్ధతపై ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్సిలియారి పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 2,204 పోలింగ్ కేంద్రాలున్నాయని, ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, త్రాగునీరు, టాయిలెట్స్ విత్ రన్నింగ్ వాటర్, తదితర మౌలిక సదుపాయాలను కల్పించామని కలెక్టర్ తెలిపారు. 1096 లొకేషన్ లలో 2,204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి లొకేషన్ లో కూడా కనీసం ఒక వీల్ చైర్ ఉంటుందని, 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒక్కటే లొకేషన్‌లో ఉన్నట్లయితే 2 వీల్ చైర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వాటిని హ్యాండిల్ చేయుటకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల లోపలికి మొబైల్




ఫోన్లు తీసుకొని వెళ్ళకూడదని, ప్రజలు కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని మొబైల్ ఫోన్లు తీసుకొని రాకుండా ఉండాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల బయట ఒక కెమెరా, పోలింగ్ కేంద్రం లోపల మరొక్క కెమెరా ఉంటునీదని, సిసి కెమెరా ల పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రం బయట, లోపల ఉంటునీదని కలెక్టర్ పేర్కొన్నారు.

కర్నూలు జిల్లాలో 20 లక్షల 54 వేల 563 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 10 లక్షల 13 వేల 794 మంది, స్త్రీలు 10 లక్షల 40 వేల 451 మంది, ట్రాన్స్ జెండర్లు 318 మంది ఉన్నారని రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లు కర్నూలు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 3 లక్షల 34 వేల ఎపిక్ కార్డులను ఇవ్వడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న 9 వేల ఎపిక్ కార్డు లను..

5లో

## శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజా జననేతకు... ఊరూర ప్రజానీరాజనం

- : ఆత్మకూరు మండలంలో జోరుగా కొనసాగిన టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రచార యాత్ర
- : గజమాలలతో పూల వర్షంతో ఆహ్వానం పలికిన గ్రామీణ ప్రాంత ప్రజలు
- : టిడిపి అభ్యర్థి బుడ్డా సమక్షంలో టిడిపి పార్టీలో చేరిన నల్ల కాలువ గ్రామ సర్పంచ్ వెంకటరమణ
- : తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం... నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదాం



5లో

## కొండమీద పల్లెలను అభివృద్ధి పరుస్తా..!

- బీసీ జనార్ధన్‌రెడ్డికి మద్దతుగా భారీగా కదలివచ్చిన కొండమీద పల్లెల జనం



**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఎన్నికల ప్రచారంలో భాగంగా అవుకు మండలంలోని కొండమనాయుని పల్లి, జూనుంతల చెర్లోపల్లి, రామాపురం గ్రామాల్లోనిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బీసీ జనార్థన్‌రెడ్డి పాల్గొన్ని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అవుకు మండలంలోని కొండమీద పల్లెలను అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తాను కొండమీద ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడానికి కృషిచేస్తాను, కొండమనాయుని పల్లెలోని బిల్డింగ్స్, సిసి రోడ్లు, తాగునీరు స్మశానానికి దారి వేస్తానని హామి ఇచ్చారు. జూనుంతల గ్రామానికి కొద్ది నెలల కింద వచ్చిన బీసీ ఇందిరారెడ్డి ఇక్కడి సమస్యలు విని చలించిపోయారు. జూనుంతల గ్రామాని బీసీ ఇందిరారెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తారన్నారు. బీసీ జనార్థన్‌రెడ్డి జూనుంతల గ్రామంలో సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. గెలిచిన తరువాత ప్రతిఒక్క పథకం వారికి అందేలా చూస్తానని హామి ఇచ్చారు. యువతకు ఉపాధికల్పనకు కృషిచేస్తానని తెలిపారు. పొలాలకు గ్రావెల్‌రోడ్లు వేస్తామన్నారు. అడవారి ఆత్మాభిమానం కాపాడే మరుగుదొడ్ల నిర్మాణంచేపడతామన్నారు. ఇదే సందర్బంగా సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి రా ష్ట్ర కార్యదర్శులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, ఇతర టిడిపి జనసే, బిజెపి నాయకులు కార్యకర్తలు బిసి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## చిట్యాలలో గాలివానకు పడిపోయిన.. ట్రాన్స్‌ఫారమ్..!

**క్రిష్ణగిరి,మే9,ప్రభాతవార్త :**
మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో గురువారం సాయింత్రం కురిసిన గాలి వానకు తాతయ్యదర్గా వద్ద ఉన్న ట్రాన్స్ ఫారమ్ ఒక్కసారిగా పడిపో యింది. దీంతో గ్రామంలో విద్యుత్ ని లిపి వేశారు. ఎండకాలంలో వచ్చిన అకాల వర్షానికి ఇలాంటి ప్రమాదాలు జరుగుతు ఉంటాయి. సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే రిపేరు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు. ట్రాన్స్ పారమ్ పడిపో యిన ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.



## సాగునీరు.. అందిస్తాం..!

రైతుల ముఖాల్లో ఆనందం చూద్దాం.. : మాండ్ర

**నందికొట్కూరుటౌన్, మే 9, ప్రభాతవార్త :**
నందికొట్కూరు రైతాంగానికి సాగునీరు అందించి వారి ముఖాల్లో ఆనందం చూద్దామని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం మాండ్రతో పాటు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బ్రాహ్మణకొట్కూరు, కోళ్లబావాపురం గ్రామాల నుంచి వందల మంది తెదేపాలో చేరారు. అదేవిధంగా మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామానికి చెందిన నాయకులు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మాండ్ర సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. అదేవిధంగా కొత్తపల్లె మండల గంగపుత్ర నాయకులు పగడం శేఖర్ ఆధ్వర్యంలో మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. చింతలపల్లి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారు. చేరికల సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజక



వర్గంలో చుట్టూ నీరు ఉన్నా, అవి స్థానికులకు వాడుకునే అవకాశం లేకపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఇప్పటికే తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మాట ఇచ్చారన్నారు. చంద్రబాబు మాట ఇచ్చారంటే చేసి తీరుతారన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు మల్యాల హంద్రినీవా సుజల స్రవంతి వద్ద రెండు పంపులను ఏర్పాటు చేసి కెసి రైతాంగానికి సాగునీరు అందిచిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న నీటి వనరులు స్థానిక రైతాంగానికి అందేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి లిఫ్టులు, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మిడుతూరు మండలానికి కూడా ఎత్తిపోతల పథకం సాధనకు కృషి చేస్తామన్నారు. తంగెడచం ఫారం అభివృద్ధి చేస్తే ఇక్కడి యువతకు ఇక్కడే మంచి ఉపాధి లభిస్తుందన్నారు. అదే విధంగా జైన్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం అందజేసి అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. సంక్షేమం పేరుతో కేవలం డబ్బులు పంచితే ఉపయోగం ఉండదని, ఉపాధి చూపితే ఒకరిపై ఆధారపడకుండా ఎవరి బతుకులు వారు బాగా బతుకుతారన్నారు. సూపర్‌సిక్స్ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని మాండ్ర కోరారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకురాలు మాండ్ర ఉమాదేవి, నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, చింతలపల్లి వెంకటేశ్వరరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, మొహిద్దీన్, అల్లూరు తిమ్మారెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# వర్షంతో ఉపశమనం..!



**: ఉక్కపోతతో అల్లాడిన జనానికి స్వాంతన**

**: అల్పపీడన ద్రోణితో వర్షాలు**

**: మరో రెండు రోజులు వర్షాలు**



**కర్నూలు, మే 09, ప్రభాతవార్త :** 'ఎండలు బాబోయ్.. ఎండలు.. అంటూ జనం అల్లాడిపోయారు. ప్రతి ఒక్కరూ తిట్టుకున్నారు. పట్నం నుండి పల్లెటూరి వరకు ప్రతి ఒక్కరిని తారెత్తించాయి. ఉక్కపోతతో అల్లాడిపోయారు ప్రజలు. బయటకు అడుగుపెట్టాలంటే వణికి పోయారు. ఉదయం 7 గంటల నుండి సూర్యుడు నిప్పులు కురిపించాడు. సాయంత్రం అయినా వాతావరణం చల్లబడక.. ఇంటికి వచ్చి ఏసీ, కూలర్స్ ఆన్ చేసినా.. ఈ ఎండల ధాటికి చల్లదనం సరిపోక సతమతమయ్యారు. అయితే ఉక్కిరి బిక్కిరి అయిపోతున్న ఎండల నుండి కాస్త ఉపశమనం లభించింది. పలు చోట్ల వాన దేవుడు కరుణించాడు.

ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలిక పాటి వానలు కురిశాయి. ఈ నెల 7 నుండి మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతారవణ కేంద్రం తీపి కబురు చెప్పింది. అలాగే ఏపీలో పలు ప్రాంతాల్లో వానలు కురిశాయి.

రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు గోదావరి జిల్లాల్లో ఉన్నపాటుగా వానలు కురియడంతో.. అందులో తడిసి ముద్దయ్యారు ప్రజలు. పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. కాసేపటికి వాన పడటంతో ఎండల వేడిమితో చిరాకు పడ్డ స్థానికులు.. స్వాంతన చెందారు. కొన్ని ప్రాంతాల్లో భారీగా.. మరికొన్ని ప్రాంతాల్లో స్వల్పంగా వాన కురిసింది. ఇది ఇలా ఉంటే చిన్న పాటి వర్షాలకే రోడ్లు జలమయమ్యాయి. మంగళవారం నుండి పలు జిల్లాల్లో వానలు కురస్తాయని విపత్తుల నిర్వాహణ సంస్థ వెల్లడించిన సంగతి విదితమే. కర్నూలు, నంద్యాల జిల్లాతో పాటు పలు జిల్లాల్లో చెదురు మొదురుగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన రెయిన్స్ పడతాయని, ఈ నేపథ్యంలో రైతులు పొలాల్లోకి వెళ్లొద్దని సూచించింది. చెట్లు, టవర్స్, పోల్స్, బహిరంగ ప్రాంతాల్లో ఉండవద్దని ఏపీ విపత్తుల సంస్థ హెచ్చరించింది. అంచనా వేసినట్లుగానే ఏపీలో పలు ప్రాంతాల్లో వానలు కురిశాయి. ఇంకా మూడు నుండి ఐదు రోజుల పాటు మోస్తారు నుండి భారీ వర్షాలు కురియవచ్చునని తెలుస్తోంది. ఇప్పటికే కురిసిన వానలు కురియడంతో ఆనందంతో ఎగిరి గంతులేస్తున్నారు.

మండే ఎండల నుంచి ఉపశమనం అందించేలా ఏపీని వరుణుడు పలకరించాడు. 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఊరట కలిగిస్తూ.. మంగళవారం నుండి పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బుధవారం కూడా పలు జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షం కురుస్తుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వాతావరణం చల్లబడింది. ఉపరితల ద్రోణి కారణంగా పలుచోట్ల భారీవర్షం కురవగా... మిగతా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గి జనం కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏకదాటిగా గంటలపాటు భారీ వర్షం కురిసింది. మరోవైపు తూర్పు విదర్భ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ విస్తరించిన ద్రోణి కారణంగా.. ఏపీలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని.. పొలాల్లో పనిచేసే రైతులు,వ్యవసాయ కూలీలు,పశువుల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

తాజాగా కురిసిన జోరు వానతో కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే జోరు వాన వల్ల వాతావరణం చల్ల బడింది కానీ.. చాలా చోట్ల అకాల వర్షం కారణంగా పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేశారు. మరో రెండు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురిసే అవకాశం ఉందని.. కొన్ని జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు.

బుధవారం ఈశాన్య రాజస్థాన్ నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు మధ్య మహారాష్ట్ర మీద నున్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ వరకు విస్తరించి ఉంది. తమిళనాడు మీద సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో నున్న నిన్నటి ఉపరితల అవర్తనం ఈరోజు తక్కువగా గుర్తించబడినది. ఆంధ్ర ప్రదేశ్ మరియు యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణి మరియు నైరుతి గాలులు వీస్తున్నాయి. ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. ఈదురు గాలులు (గంటకు 30-40 కి మీ వేగంతో) వీచే అవకాశం ఉంది.

## మే 13న పోలింగ్ ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కూడా 2 రోజులలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని, ఎపిక్ కార్డులు లేని పక్షంలో వారు ఓటర్ ఐతే ఎన్నికల కమిషన్ వారు 12 ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాలను అనుమతిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీతో కలిసి పరిశీలన చేసి 18 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను, 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు మైక్రో అబ్జర్వర్లు, వీడియోగ్రఫీ ఉంటుందన్నారు. 1 పోలింగ్ లొకేషన్ లో 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న తరుణంలో 2 మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బంది అందరికీ ఇప్పటికే 3 సార్లు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది కి సం
బంధించిన 3 వ ర్యాండమైజేషన్ ఈ నెల 11 వ తేది అబ్జర్వర్ల సమక్షంలో జరుగుతుందన్నారు. పోలింగ్ రోజున ఎంతవరకు పోలింగ్ జరిగింది, ఎక్కడైనా సమస్యలు వచ్చాయా అనే విషయాలను సెక్టార్ అధికారుల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 232 సెక్టార్ అధికారులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 బెల్ ఇంజనీర్లను కేటాయించడం జరిగిందని ఏదైనా మిషన్ పని చేయకపోయినా, కనెక్ట్ చేయుటకు రాకపోయినా, సాంకేతిక సమస్యలు వచ్చిన వాటిని సరి చేయుటకు బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారన్నారు.

పోలింగ్ కి 48 గంటలు ముందు సైలెన్స్ పీరియడ్ పోలింగ్ కి 48 గంటలు ముందు అనగా మే 11 వ తేది సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని, ఆ సమయంలో అభ్యర్థులు లౌడ్ స్పీకర్లు గాని, క్యాంపెయిన్ లు గాని చేయకూడదని, ముఖ్యంగా మే 11 వ తేది సాయంత్రం 7 గంటల నుండి పోలింగ్ పూర్తయ్యే సమయం వరకు డ్రై డే గా ప్రకటించడం జరుగుతుందని, ఆ సమయంలో వైన్ షాప్ లు కూడా మూసి వేసి ఉండాలన్నారు. అదే విధంగా పోలింగ్ పూర్తయి, మెషీన్ లు అన్ని స్ట్రాంగ్ రూమ్ లకు వెళ్లే వరకు కూడా 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ జిల్లాలో 18 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను, 320 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ కేంద్రాల ప్రాంతాల వద్దకు వెళ్లి ఫ్లాగ్ మార్చి నిర్వహించడంతో పాటు, అక్కడ ఉండే ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ఓటు వేయాలని వారి ధైర్యాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఫ్యాక్షన్ ఉన్న గ్రామలలో కూడా ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగిందని ఇప్పటివరకు 1775 గ్రామాల్లో ఫ్లాగ్ మార్చి నిర్వహించడంతో పాటు నైట్ హాల్ట్ ఉండి సంబంధిత గ్రామాల్లో ఉండే ప్రజలకు ఓటు హక్కు మీద అవగాహన కల్పించడంతో పాటు ఓటు వేసే వారికి ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారి మీద తీసుకునే చర్యల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనౌన్స్మెంట్ వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 5 వేల మంది మీద బైండోవర్ కేసులను పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను అన్ని రకాల బందొబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోల్ డే ప్రీ పోల్ డే రోజున తీసుకోవాల్సి న భద్రత చర్యలను అన్నిటిని ప్లాన్ చేసుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తైన తర్వాత సంబంధిత ఎన్నికల మెటీరియల్ ను స్ట్రాంగ్ రూమ్ కి తరలించుటకు గాను క్యూఆర్టి, రూట్ మొబైల్ టీమ్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని వివరించారు. విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొన్నారు..

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** 4శాతం రిజర్వేషన్ల అంశం, సీఏఏ అంశంలో తమ పార్టీ ధోరణి ఎప్పటికి మారదని జగన్ స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలకు ఇచ్చే రిజర్వేషన్లల్లో అన్ని వర్గాల వారికి ఇవ్వడంలేదని కేవలం ఆర్థికంగా వెనుకబాటు, బడుగు, బలహీన వర్గాల వారికి మాత్రమే 4శాతం రిజర్వేషన్ అమలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల పరిపాలనలో మైనార్టీలకు చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించామని రాజకీయ ఎదుగుదల కోసం నలుగురు మైనార్టీలకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని, ఏడుగురు మైనార్టీలకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చామని అలాగే పొలిటికల్ రిజర్వేషన్ 4శాతంలో భాగంగా 175 సీట్లల్లో 4శాతం అభ్యర్థులకు అవకాశం ఇచ్చిన పార్టీ వైఎస్సార్సీపీ అని సీఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. కర్నూలులో ముస్లిం మైనార్టీ ఓటింగ్ శాతం అధికంగా ఉన్నందున అనుభవజ్ఞుడైన రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ అహమ్మద్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు విన్నవించారు.



## నంద్యాల జిల్లాకు.. 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లా ఎన్నికల ప్రత్యేకపోలీస్ పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది శిక్షణలో భాగంగా జిల్లాలోని సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధుల్లో భాగంగా నియోజకవర్గంలోని స్థానిక పోలీసులు పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా కల్పించామని తెలిపారు. నంద్యాల జిల్లాకు విచ్చేసి శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారులు నంద్యాల సబ్ డివిజన్‌కు ఎంఆర్ అయుష్‌పాండే, మానసవి శర్మ, శ్యాముల్ కెడ్రిక్ నర్రు, డోన్ సబ్‌డివిజన్ గొల్డిగుప్తా, ప్రశాంత్‌సురేష్ దగాలే, రోహన్ కేషన్, ఆత్మకూరు సబ్ డివిజన్‌కు ఎంఎస్ అన్నుతటు. నిషాయాదవ్, ఎంఎస్ వైశాలిజైన్ శిక్షణలో భాగంగా విధులను కేటాయించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే కర్నూలు నగర రూపురేఖలు మారుస్తా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఉద్దేశ్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు సంబంధించి అవసరమైన కృషిచేస్తానని వివరించారు. గత 45 సంవత్సరాలుగా తన కుటుంబం ప్రజాసేవలో ఉందని ఏనాడు ఏ ఒక్కరికి అన్యాయం చేసి ఎరుగని వివరించారు. కుల మతాలను చూసి ఓట్లు వేసే దోరణికి దూరంగా ఉండాలన్నారు. కర్నూలు అభివృద్ధికి తాను 6 గ్యారెంటీలు రూపొందించానని వాటి అమలు ద్వారా కర్నూలు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా తాము అధికారంలో లేకున్నా ఏ ఒక్కరోజు కూడ నిరుత్సాహపడకుండా ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కర్నూలు నగరంలో 700 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆ స్థాయిలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజలే అలోచించాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు అలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించకపోతే రాష్ట్రంలో బానిసలుగా జీవించాల్సి వసోందని ఆయన తెలిపారు. అనంతరం చేనేత కులాలు, వస్త్ర రెడ్‌మెడ్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న టీజీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తమ సామాజిక వర్గాల తరుపున టీజీ భరత్ విజయానికి ఆహర్నిశలు కృషిచేస్తామని తెలిపారు. నగరంలో అభివద్ధి జరిగిందటే అది కేవలం ఒక టీజీ కుటుంబం వల్లేనని వివరించారు.

## శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజా జననేతకు... ఊరూర ప్రజానీరాజనం

**ఆత్మకూరు మే 9 ప్రభాతవార్త**

శ్రీశైలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఊరూరా ప్రజా జననేతకు గ్రామీణ ప్రాంత ప్రజలు గజమాలలతో పూలవర్షంతో ఘన స్వాగతం పలుకుతున్నారు గురువారం మండల పరిధిలో నల్ల కాలువ కొత్త రామాపురం కరివేన గ్రామీణ ప్రాంతాలలో ప్రచార యాత్రను జోరుగా కొనసాగించారు ముందుగా నల్లకాలువ గ్రామ సర్పంచ్ పుస్తల వెంకటరమణ వైసిపి పార్టీని వీడి టిడిపి బుడ్డా సమక్షంలో పార్టీలో చేరారు అనంతరం గ్రామ ప్రజలతో కలిసి యాత్రను ప్రారంభించారు కొత్త రామాపురం గ్రామంలో ప్రజలతో కలిసి సూపర్ సిక్స్ పథకాలపై వివరించారు కరివేన గ్రామంలో వాడవాడలు తిరిగి ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కావలసిన అభివృద్ధి పనులు చేపడతామని భరోసా కల్పించారు గ్రామీణ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు గజమాలతో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సత్కరించి పూల వర్షంతో ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మరో నాలుగు రోజుల్లోజరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించు కునేందుకు ప్రజలు ముందుకు రావాలనిపిలుపునిచ్చారు టిడిపి అధికారంలోకి వస్తే శ్రీశైలం నియోజకవర్గం లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు రైతన్నలకు సాగునీరు అందించేందుకు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి పంట కాలువలు ఏర్పాటుచేసి ప్రతి రైతుకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు వైసీపీ ప్రభుత్వంలో రాక్షస పాలన కొనసాగించి శ్రీశైలం నియోజకవర్గం లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రజలకు బూటక మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని చూడడం సిగ్గుచేటని విమర్శించారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీలో చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపిస్తారని ప్రశ్నించారు.. తెలుగుదేశం పార్టీనిగెలిపించుకుందాం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడదాం అంటూ తమ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో.. భారీ అక్రమ మద్యం పట్టివేత

**: ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్ కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు**

**:ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్న పోలీసులు**

**:తెలంగాణ అక్రమ మద్యాన్ని నిషేధించడంలో ముందుకెళ్తున్న ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీస్లు**



**ఆత్మకూరు మే 9 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ మూడు రోజుల్లోనే వీలైనంత వరకు రాజకీయ నాయకులకు మద్యాన్ని అమ్మేటందుకు కొందరు వ్యాపారుల అవతారం ఎత్తారు. నంద్యాల జిల్లా, ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరధిలోని కొత్తపల్లి మండలం కృష్ణ నది తీరంలో దాచిన అక్రమ తెలంగాణ మద్యం నిలువలపై సివిల్ పోలీస్ అధికారులు, సెబ్ పోలీస్ అధికారులు వేరువేరు ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. గురువారం ఏపీ, తెలంగాణ సరిహద్దులోని సంగమేశ్వరం ప్రాంతంలో తెలంగాణ నుండి



భారీగా మద్యం నిల్వలు కృష్ణనది దాటి నంద్యాల జిల్లాలోకి తరలిస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా పాత మాడుగుల తీరా గ్రామంలో నాటు తెప్పల కింద భారీ మొత్తంలో తెలంగాణ మద్యాన్ని దాచారు పక్కా సమాచారం మేరకు ఆత్మకూరు సిఐ నాగభూషణ్, కొత్తపల్లి ఎస్సై హరి ప్రసాద్ దాడులు నిర్వహించి సుమారు 5090 క్వాటర్ల బాటిల్లను సీజ్ చేశారు. వేరు వేరు ప్రాంతాల్లో సివిల్ పోలీస్, నంద్యాల సెబ్ ఎస్పీ మోహన్ రెడ్డి చేసిన దాడులలో అక్రమ మద్యం నిల్వలు బయటపడ్డాయి వీటి విలువ సుమారు 6లక్షల రూపాయల పైగా ఉండవచ్చు. తెలంగాణ నుండి ఈ మద్యాన్ని రాజకీయ నాయకులకు అమ్మే వ్యాపారం గత పది రోజులుగా ఊపందుకుంది ఈ దాడులలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. రానున్న మూడు రోజులలో మరిన్ని దాడులు చేస్తామని పోలీస్ అధికారులు మీడియాకు తెలిపారు

## ఆత్మకూరు సెబ్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మద్యం స్వాధీనం

**: ఎన్నికల్లో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చొరవ**

**: సంగమేశ్వర సమీపంలో 576 మద్యం సీసాలు స్వాధీనం**

**: ముగ్గురుపై కేసు నమోదు ఆటో సీజ్**

**: రాష్ట్రాల సరిహద్దులు సెబ్ శాఖ ఆధ్వర్యంలో రెండు చెక్ పోస్టులు ఏర్పాటు**

**: నంద్యాల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ రామ్మోహన్ రెడ్డి**

**: మీడియా సమక్షంలో పలు కేసుల వివరాలు వివరించిన జిల్లా సెబ్ శాఖ అధికారి**



**ఆత్మకూరు మే 9 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్న మద్యాన్ని ఆత్మకూరు సెబ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో కొత్తపల్లి మండలంలో ని ఎర్రమటం గ్రామ సమీపంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 576 మద్యం సీసాలను సిజ్ చేయడం జరిగిందని నంద్యాల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ రామ్మోహన్ రెడ్డి గురువారం పట్టణంలోని సెబ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు.. ఎన్నికల సమయంలోతెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఎర్ర మఠం గ్రామానికి చెందిన శీలం శేఖర్ శీలం మద్దిలేటి శీలం అబ్రహం అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేయడం జరిగిందని వివరించారు గత జనవరి నుంచి మే నెల జరిగిన కేసుల వివరాలను మీడియా ముందు వెల్లడించారు నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 49,500 లీటర్ల బెల్లం వుటను ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు 82 మందిపై కేసులు నమోదు చేశామన్నారు 810 లీటర్ల నాటు సారాను సీజ్ చేశామన్నారు 35 మందిపై కేసు నమోదు చేశామన్నారు 142 లిక్కర్ కేసులు నమోదు చేశామన్నారు 450 బీరు బాటిల్ స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు అక్రమంగా మద్యం తరలిస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు ఎన్నికల సమయంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దులైన లింగాల గట్టు కోళ్ల బాపురం సమీపంలో సెబ్ శాఖ ఆధ్వర్యంలో 2 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు ఎన్నికల సమయంలో అక్రమ మద్యం నాటు సారా అసాంఘిక శక్తులపై ప్రత్యేక చొరవతో దాడులు కొనసాగించడం జరుగుతుందని వివరించారు ఈ సమావేశంలో ఆత్మకూరు సెబ్ శాఖ సిఐ మారుతీ రావు ఎస్సై రాజశేఖర్ సెబ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు



### ఉద్యోగులు ఎన్నికల విధులు....

# ఎక్స్‌గ్రేషియా నిబంధనలు

## - ప్రమాదం జరిగితే రూ.30 లక్షలు పరిహారం

**నంద్యాల విద్య, మే 9, ప్రభాతవార్త:** ఈనెల 13న లోక్ సభ, శాసన సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోసం ఉపాధ్యాయులు, ఎన్‌జిఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది అందరు విధుల్లో పాల్గొంటారు. సుమారుగా లక్షల మంది ఉద్యోగులు పాల్గొనే ఈ ఎన్నికల విధులకు సంబంధించి కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులకు ఏదైన ప్రమాదం జరిగినా మరోకటి జరిగినా ఎక్స్‌గ్రేషియా నిబంధనలు రూపొందించింది. ఆ నిబంధనల మేరకు ఎన్నికల విధులకు ఇంటికి నుంచి బయలుదేరి డ్యూటికి రిపోర్టు చేసిన నిమిషం నుండి తిరిగి డ్యూటి అనంతరం ఇంటికి చేరేవరకు డ్యూటిగానే పరిగణిస్తారు. ఈరూల్ ఉద్యోగి ఎన్నికల శిక్షణ విధులకు హాజరయిన వారికి కూడ వర్తిస్తుంది. ఉద్యోగి ఎన్నికల విధి నిర్వణలో ఉండి చనిపోయినా, పెద్ద పెద్దగాయాలు అయినా అసాంఘిక శక్తుల వల్ల ప్రమాదం జరిగినా శాశ్వత అంగవైకల్యం ఏర్పడినప్పుడు, మరణించినప్పుడు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారు. అనుకోని సంఘటనలు జరిగి మరణిస్తే మినిమం రూ.15 లక్షలు లేదా ఆ ఉదో ్యగి బెసిక్ పేకు 20 రేట్లు ఎది తక్కువైతే ఆది చెలి ంచాలని ఉత్తర్వులు జారీచేశారు. ప్రయాణంలోపోయేటప్పుడు రోడ్డు మైన్స్, బాంబు దుర్ఘటనలు, అసాంఘీక శక్తుల వల్ల ప్రమాదం జరిగితే రూ.30 లక్షలు చెలి ంచాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాశ్వత అంగవైకల్యం జరిగితే మినిమం రూ.7.5 లక్షల ఇవ్వాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లోక్ ఎన్నికలకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని శాసనసభ ఎన్నికలకు సబంధించి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిసు ందని ఈసారి ఎన్నికలు మన రాష్ట్రంలో రెండు కలిపి జరుగుతుండడంతో కేంద్రం, రాష్ట్రం ఈయొక్క నిబంధనలు పాటించి ఎక్ స్రగ్రేషియా కుటుంబ సభ్యులకు చెల్లి ంచాల్సి ఉంటుంది ఎన్నికల కమిషన్ అఫ్ ఇండియా ఇచ్చిన నిబంధనలకు లోబడి అయా జిల్లా కలెక్టర్లు ఈయొక్క నిబంధనలు పాటించాలని సూచించింది.

### ఆ 48 గంటలు అత్యంత కీలకం




**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 13న జరగనున్న నాల్గవదశ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల కమిషనరు రాజీవ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు కీలకమని అధికా రులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ఏపీ టీజీలను అత్యంత కీలక రాష్ట్రాలుగా గుర్తించారు. నగదు ప్రవాహా నికి అడ్డుకట్ట వేయాలని, హింసకు తావులేకుండా భద్రతలను కాపాడాలని. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి డ్రై డే : కలెక్టరు

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు

**నంద్యాల, మే 9, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 11 నుంచి 13వ తేది పోలింగ్‌సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లతో సహా అన్ని దుకాణాలు మూసివేయాలని జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు, ఎక్సైజ్, సెబ్ పోలీస్ అధికారులు, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలను అదేశించారు. గరువారం కలెక్టరు చాంబార్‌లో పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి డ్రై డే అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టరు సమావేశం నిర వ్హహించారు. ఈసందర బ్ంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) అదేశాల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో 48 గంటల ముందు నుండి మద ్యం, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి నిషేదం అమలుచేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అదేశించారు. అక్రమ మద్యం తరలించే సమస్యాత్మక రూట్‌ల వివరాలను సంబంధిత అధికారులకు ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ రమణకుమార్‌ను కలెక్టరు అదేశించారు. జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల్లో మద్యం రవాణా కాకుండా పూర్తిస్థాయి నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను అదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో జిపిఎస్ ట్రాక్ వెహికల్స్‌ను గమనిస్తు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. చెక్‌పోస్టులు సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల దృశ్యాలను పర్యవేక్షిస్తు తగు చర్యలు తీసుకోవాలని కలెక్ ్టరు అదేశించారు. రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని నగదు, మద్యం, వస్తువలు పంపిణిలపై దృష్టిసారించి నియంత్రించేందుకు ప్రతే ్యక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో ఎక్సై ్జ్ సూపరింటెండెంట్ మణికంఠ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఫ్లయింగ్‌స్క్వాడ్ డిటిడబ్ల్యు వెంకట శివప్రసాద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# పుల్లారెడ్డి జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శం



**కర్నూలు విద్య, మే 9, ప్రభాతవార్త:** జి.పుల్లారెడ్డి జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శం కావాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. గురువారం సా ్థనిక పుల్లారెడ్డినగర్‌లోని విజ్ఞాపీఠం అరక్షిత శిశుమందిరంలో జి పల్లారెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర ్బంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ పుల్లారెడ్డి కర్నూలు జిల్లాలో గోకవరం అనే చిన్నగ్రామంలో జన్మించి కర్నూలు నగరంలో పుల్లారెడ్డి స్వీట్స్ అధినేతగా ఎదిగి దేశం మొత్తం కూడ పుల్లారెడ్డిగా పేరుగాంచారన్నారు. ఆయన ద్వారా 1974లో విజ్ఞాన పీఠం అరక్షిత శిశుమందిరం అనే (అనాధ శరణాలయం) స్థాపించి చదువుకోవడానికి ఇబ్బందికరంగా ఉన్న బీదవారికి, అమ్మనాన్న లేని పిల్లలకు నీడనిచ్చారన్నారు. విశ్వహిందూ పరిషత్ కోశాధికారిగా ఉన్న సమయంలో హిందూత్వం కోసం వారి సంపాదనలో సంస్థ కోసం 30 శాతం ప్రతి సంవత ్సరం ఇచ్చేవారన్నారు. 5వ తరగతి వరకు మాత్రమే చదివిన పుల్లారెడ్డి చదువంటే అమితమైన అభిమానం వ్యాపారంలో ఎదిగిన కొద్ది ప్రజలకు, సమాజానికి ఏదైనా చేయాలన్న తపనతో 1975లో హైదరాబాద్‌లో పుల్లారెడ్డి చారిటిస్ ట్రస్ట్‌ను ఏర్పరచి దాని ద్వారా విద్యావ్యాప్తికై కృషిచేశారు. 1984-85 జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, 1994-95లో పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలను, మహిళల కోసం 1997లో జి నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించారు. ట్రస్ట్ తరుపున ఎందరో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తు విద్యా వ్యాప్తికి తనవంతు కృషిచేశారు. కర్నూలు జిల్లాలోని ఎన్నో పాఠశాలల అభివృద్ధికి సహాయం చేశారు. అనాధ బాలల కోసం విజ్ఞాన పీఠం పేరుతో విద్యాలయాన్ని స్థాపించి వారికి విద్యతో పాటు వసతి భోజన ఏర్పాట్లను చూస్తున్నారు. ఎన్నోప్రాథమిక మాద్యమ ఉన్నత పాఠశాలలను డిగ్రీ కళాశాలలను స్థాపించారు.కార్యక్రమలో విజ్ఞా ్ఞనపీఠం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వ్యాసరాజు,విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా సహకార్యదర్శి గూడురు గిరిబాబు, నగర ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, చంద్రమోహన్, రణధీర్‌రెడ్డి, సుదర్శన్, నాగేశ్వర్‌రెడ్డి, స్వర్ణలత, వంశీ రాఘవ్, విజ్ఞానపీఠం హాస్టల్ సిబ్బంది నాగిరెడ్డి, రాజశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలదేవస్థానంకు బ్యాటరీ వాహనం విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే09,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంకు ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు వారు గురువారంనాడు బ్యాటరీ వాహనాన్ని విరాళంగా అందజేసారు.ఈ మేరకు ఆ బ్యాంకు చైర్మన్ సత్య ప్రకాశ్ససింగ్ వాహనాన్ని దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజుకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం వద్ద బ్యాటరీ వాహనానికి ప్రత్యేక పూజాదికాలను నిర్వహించబడ్డాయి.ఈ సందర్బంగా ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాకు చైర్మన్ మాట్లడుతూ దీని విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు.భక్తుల సౌకర్యార్థమై బ్యాంకు తరుపున వాహనాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ వి.రామకృష్ణ, నంద్యాల రిజినల్ మేనేజర్ పి.వి.రమణ,వంశీకృష్ణ,శ్రీశైలంశాఖ మేనేజర్ కె.రామచ ంద్రశర్మ,సంబందిత సిబ్బంది పాల్గోన్నారు. అనంతరం చైర్మన్‌కు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు,లడ్డు ప్రసాదాలను అందజేసారు.



# బిలకలగూడూరులో వైసీపీకి షాక్...

## - 50 కుటుంబాలు వైసీపీని వీడి గౌరు దంపతుల సమక్షంలో టీడీపీలో చేరిక



**గడివేముల, మే09, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముగలి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ బోయ నాగరాజుతో పాటు 50 కుటుంబాలు గురువారంనాడు వైసీపీని వీడి గౌరు చరిత, వెంకటరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి గౌరు దంపతులు పసుపు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మాజీ ఉప సర్పంచ్ ముగలి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ కె.భాస్కర్, బోయ నాగరాజు, బోయ చంద్ర, శ్రీరాములు, సోమలింగం, చంద్ర, పోతురాజు, శేఖర్, రామకృష్ణ, కురువ వెంకటరాముడు, కోటపాడు మధు, రంగస్వామి కోడూరు, బన్నూరు వెంకటేశ్వర్లు, సోమలింగం, సుబ్బరాయుడు, నాగన్న, సోమన్న, తెలుగు రాముడు, నడిపి జంబులు, రంగస్వామిలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. టీడీపీ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, గ్రామ నాయకులు ప్రకాష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రఫీ, వలి పాల్గొన్నారు.

### వందశాతం వెబ్ కాస్టింగ్‌కు

## 14 నియోజకవర్గాలు ఎంపిక ఎన్నికల కమిషన్ ప్రకటన

**నంద్యాల విద్య, మే 9, ప్రభాతవార్త:** ఈనెల 13న జరిగే లోక్‌సభ, శాసన సభ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని వందశాతం వెబ్‌కాస్టింగ్‌తోకూడిన 14 సమస్యాత్మక నియోజకవర్గాలను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈనియోజకవర్గాల్లో సిఆర్‌పిఎఫ్ బలగాలు భారీగా బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉండడం విశేషం . ఎన్నికల కమిషన్ మెమో నం.4522 ఎన్నికలు ఎ1/ఎ1 2024 రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా ఉత్తర్వులు జారీచేశారు. నంద్యాలజిల్లాలోని ఆళ్లగడ్డతో పాటు చిత్తూరు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు, అన్నమయ్యజిల్లాఓని పీలేరు, రాయచోటి కంబళ్ళ పల్లె, తిరుపతి నియోజకవర్గంలోని చంద్రగిరి, తిరుపతి, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు నియోజకవర్గంలో పల్నాడు జిల్లాలోని పెద్దకూరపాడు, వినుకొండ, గురజాల, మాచర్ల నియోజకవర్గాలను వెబ్‌కాస్టిగ్‌తో కూడిన సమస్యాత్మ నియోజకవర్గాలుగా ఈసి ప్రకటించింది. ఈనియోజకవర్గాల్లో ప్రజలు నిరంభత్యరంగా ఓటు వేసే అవకాశాన్ని కల్పిచేందుకు ప్రతే ్యక చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల కమిషన్ సూచించింది.



# వేసవిలో తిరగకండి

## - వడదెబ్బకు గురికాకండి - డిప్యూటి డిఈఓ

**నంద్యాల విద్య, మే 9, ప్రభాతవార్త:** వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి ప్రాణాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఉప విద్యాశాఖాధికారి మహమ్మద్ బేగ్ పేర్కొన్నారు. గురువారం నేషనల్ గ్రీన్‌కోర్ సంస్థ రెడ్‌క్రాస్‌సొసైటి అధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద ప్రజలకు అవగాణ కల్పించి ర్యాలీని నిర్వహించి ఓఆర్‌ఎస్ ద్రావణం, కరపత్రాలు పంపిణి చేశారు. రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ దస్తగిరి ఎన్‌జిసి జిల్లా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, బాపూజీ నాయక్, దేవనాల శ్రీనివాసులు, శివనాగిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆనందప్ప, రమేష్‌రెడ్డి, సుందర్‌రావు, మద్దిలేటి, ఆంజనేయులు తదితరులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాససెంటర్‌లోని బాటసారులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణి చేశారు. రెడ్‌క్రాస్, గ్రీన్‌కోర్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని వేసవిలో ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని పనులుంటే ఉదయం 11 లోపల పనులు చుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### మద్యం ప్యాకేట్లు సీజ్ నలుగురు అరెస్టు



**క్రిష్ణగిరి,మే9,ప్రభాతవార్త :** మండల పరిదిలోని సంగాల గ్రామసమీపంలో పోలీసులు జరిపిన సోదాల్లో రెండు మోటా రు బైకులను చెక్ చేయగా కర్ణాటక 1056 టెట్రా ప్యాకెట్లు,11 కార్టూన్‌బాక్సు లు లభించాయి.బైకులపై తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.అరెస్టు చేసిన వారిలో రేగు లపాడు గ్రామానికి చెందిన కత్తిరామకృష్ణ,చిట్యాల గ్రామానికి చెందిన రామకృష్ణ,దేవనకొండ మండలం చెల్లెలచెల్లెల గ్రామానికి చెందిన బోయశేఖర్,కురువరామాంజినేయులు అను నలు గురు వ్యక్తులను అరెస్టు చేశారు.అలాగే మోటారుబైకులను సీజ్ చేశారు.ఈ సోదాల్లో సి.ఐ రామాంజినేయులు,యస్.ఐ అలీబేగ్,సిబ్బంది హనుమంతు,శంకర్‌నాయక్,విరుపాక్షిరెడ్డి తది తరులు పాల్గోన్నారు.సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎవరైనా అక్రమంగా మద్యం తరలిస్తే మా కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### నిత్యన్నదాన వితరణకు..

## లక్ష రూపాలయులు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,మే09,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరబాద్ వాస్తవ్యులు శివశంకర్ అర్జున్ అనుదాత రూ.1,00,116/-ల విరాళమును ఏఈఓ ఫణిధర ప్రసాద్‌కు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మ వార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.



# వైకాపా హయాంలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

## - సూపర్‌సిక్స్ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు
## - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, మే9, ప్రభాతవార్త:** గడిచిన ఐదేళ్లల్లో ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కూడా జరగలేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా వారి జీవితాలు మెరుగుపడేలా తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించడం జరిగిందని ఆమె తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. గురువారం మండలంలోని నందవరం, నందివర్గం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి పర్యటించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి ఆయా గ్రామాలకు చేరుకోగానే టీడీపీ బనగానపల్లె మండల అధ్యక్షులు, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తేదేపా, జనసేన, ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. అదే విధంగా సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ఈ వైకాపా ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసగించిందని ఆమె విమర్శించారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారని ఆమె తెలిపారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీఎం జగన్‌రెడ్డి విద్యుత్ చార్జీలను పెంచమని అదే విధంగా పేదలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామని ప్రగల్భాలు పలికి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏకంగా తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నరన్నారు. అలాగే పెరిగిన నిత్యవసరాలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశన్నంటడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు వాటిని కొనే పరిస్థితిలేదన్నారు. ఇవన్నీ అదుపులోకి రావాలంటే తేదేపాతోనే సాధ్యమవుతుందని ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తేదేపా సూపర్‌సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఏడాదికి అందజేస్తుందన్నారు. మహా శక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన మహిళకు నెలకు రూ.1500లు చొప్పున అందిస్తుందని అదే విధంగా మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పిస్తుందన్నారు. అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రూ.20వేలు అందజేస్తుందన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందించడంతోపాటు 20లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నందవరం గ్రామంలో బిల్డింగ్‌లల్లో మరియు మిగిలిన ప్రాంతాల్లో సీసీ రోడ్లను పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అలాగే నందివర్గం గ్రామంలో వైకాపా నాయకులు జూనియర్ కళాశాలను తీసుకువస్తామని గాలి మాటలు చెప్పి కళాశాలను ఏర్పాటు చేయలేదన్నారు. అదే విధంగా హిందు, ముస్లిం స్మశానవాటికకు కాంపౌండ్‌వాల్ కట్టిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఇంటి పట్టాలు ఇస్తామని గొప్పలు చెప్పుకుని ఒక ఇంటి పట్టా కూడా ఇవ్వలేదన్నారు. బీసీ జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇళ్లులేని పేదవారికి ఇళ్ల పట్టాలు ఇస్తామని, దోబీఘాట్ నిర్మిస్తామన్నారు. అదే విధంగా గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లన్ని పూర్తిచేస్తామని ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు, బీసీ కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మాక్‌పోల్ తప్పనిసరి

**నంద్యాల విద్య, మే 9, ప్రభాతవార్త:** ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది మాక్ పోల్‌ను 90 నిమిషాలకు ముందే ప్రారంభించాలి. కనీసం ఇద్దరు ఏజేంట్ల సమక్షంలో మాక్ పోల్‌నిర్వహించాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన అదేశాలు ఇచ్చింది. మాక్‌పోల్‌కు ముందు పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో సియూ యూనిట్‌లో క్లియర్ బటన్‌నొక్కి తెరపై సున్నా వారికి చూపాలి. అలాగే వివి ప్యాట్‌లోని డ్రాప్‌బాక్స్ ఖాలీగా ఉన్నట్లు ఏజెంట్లకు చూపాలి. ఈవిఎం, బ్యాలెట్‌యూనిట్, కం ట్రోల్ యూనిట్, వివిప్యాట్‌లతో అనుసంధానం చేయాలి. కంట్రోల్‌యూనిట్ బటన్ నొక్కగానే వివిప్యాట్‌లోని డ్రాప్‌బాక్స్‌లోకి 7 స్లిప్‌లు పడతాయి తరువాత క్లియర్ బటన్‌నొక్కి ఓట్లు ఏమైనా ఉన్నాయోనని చూసి క్లియర్ చేయాలి. వచ్చిన అయా పార్టీల ఏజెంట్లతో నోటా గుర్తుతో సహా అభ్యర్థుల అందరి గుర్తులపై సమ ప్రాధాన్యతతో 50 ఓట్లకు తక్కువ లేకుండా ఓట్లను వేయించాలి. పోలింగ్ అఫీసరు ఏ గుర్తుపై ఎన్ని ఓట్లు వేశారోరాసుకోవాలి, మాక్ పోల్ అయిన తరువాత ఏవరిఏవరికి ఎన్ని ఓట్లుపడ్డాయో వివిప్యాట్‌లోని స్లిప్‌లుచూపి చూపెట్టాలి. తరువాత క్లియర్ బటన్‌నొక్కాలి. వివిప్యాట్‌లో నుంచి తీసిన మొత్తం 57 స్లిప్‌లను బయటకు తీసి వాటి వెనుక మాక్‌పోల్ రబ్బర్ స్టాంప్ వేయాలి. అనంతరం 57 స్లిప్‌లను ఒక నలుపు కవర్‌లో పెట్టి సీల్‌చేసి పిఓ, ఏజెంట్ల సంతకాలతో చేయించాలి. లోక్ సభకు, శాసన సభకు వేర్వేరుగా మాక్‌పోలీ నిర్వహించాలి. పోలింగ్ అధికార మాక్‌పోల్ వివరాలు నమోదుచేసి డిక్లరేషన్ రావాలి. డిక్లరేషన్‌లో పిఓ మరియు అయా పార్టీల ఏజెంట్లసంతకాలు కూడ చేయాలి. కం ట్రోల్ యూనిట్ అఫ్‌చేసి స్పెషల్ ట్యాగ్‌తో సీల్‌చేసి అనంతరం ఓటర్ల చేత ఓటు వేయించాలి. ఈమాక్‌పోల్ నిర్వహణలో పోలింగ్ అధికారి బాధ్యతగా వ్యవహారించాలని ఏమాత్రం అజాగ్రత్త వహించని పిఓ బాధ్యత అవుతుందని ఎన్నికల కమిషన్‌సూచించింది.

## కొలనుభారతి దుకాణాల వేలంపాటలో పెరిగిన ఆదాయం



**కొత్తపల్లి, మే09, ప్రభాతవార్త :** కొలనుభారతి లో దుకాణాల వేలం పాటలో ఆదాయం పెరిగినట్లు ఆలయ ఈవో మోహన్, ఇన్‌స్పెక్టర్ శశికుమార్ తెలిపారు. గురువారం కొలనుభారతి క్షేత్రంలో టెంకాయలు, అక్షరభ్యాస పూజాసామాగ్రీ, మిశ్రమ బియ్యం దుకాణాలు నిర్వహించేందుకు వేలం పాట నిర్వహించారు. గత ఏడాది రూ.3,16000 పాట పాడగా ఈ ఏడాది రూ.3,41000 పాట జరిగిందన్నారు. దానితో రూ.25000 ఆదాయం పెరిగినట్లు ఆలయ ఈవో మోహన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి చైర్మన్ వెంకటనాయుడు, ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎం.సెట్ ఉచిత కోచింగ్



**నందికొట్కూరు, మే 9, ప్రభాతవార్త:** పట్టణంలోని విజ్ఞాన్ కళాశాలలో ఏబీవీపి ఆధ్వర్యంలో గత 50 రోజులుగా ఇస్తున్న ఎం.సెట్ ఉచిత కోచింగ్ విజయవంతంగా పూర్తి అయిందని భానుప్రకాష్, యుగంధర్ తెలిపారు. గురువారం మగింపు సంధర్భంగా అధ్యాపకులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతు ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు మరియు పేద విదా ్యర్థులు దూర ప్రాంతాలకు వెళ్ళి కోచింగ్ పొందలేని వారి కోసం ఏబివీపి ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఏర్పాటు చేశామని దీనిని 150 మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని వారు తెలిపారు. విద్యార్థి సంఘాలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హార్షణీయమన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అదాయపకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం పట్టివేత



**నందికొట్కూరు, మే 9, ప్రభాతవార్త:** నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని ప్రాతకోట గ్రామంలో ఆలీబాబు అనే వ్యక్తి ఇంటివద్ద తెలంగాణ మద్యం ఉన్నట్లుగా రాబడిన సమాచారం మేరకు దాడులు చేసి 54 ఆఫీసర్స్‌చాయిస్ విస్కీ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లుగా సెబ్ సి.ఐ. సీతారామిరెడ్డి తెలిపారు. ఆలీబాబును అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా సి.ఐ.తెలిపారు.

## జ్ఞానానికి నిలయాలు మన గ్రంథాలయాలు
### - గ్రంథాలయఅధికారిణి మద్దయ్య



**పగిద్యాల, మే 9, ప్రభాతవార్త :** జ్ఞానానికి నిలయాలు మన గ్రంథాలయాలు అని గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. గురువారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి విజ్ఞాన శిబిరములో పాల్గొని విద్యార్థులు విజ్ఞానం అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థులకు " బొమ్మ చెప్పిన బంగారు నీతికథలు " అందులో దురాశ అనే కథను విద్యార్థుల చేత చదివించి దానిలోని నీతిని విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ వివరించారు. సైన్స్‌పాఠ్యాంశంలోని " చెవి " వని గురించి విద్యార్థులకు బీఎస్సీ పట్టభద్రుడు శాయి కృష్ణబాబు వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, రింగ్‌బాలు, స్కిప్టింగ్, క్రికెట్ ఆటలలో పాల్గొన్నారు. విద్యార్థులకు స్నాక్స్ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు.

## ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



**నందికొట్కూరు, మే 9, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సమాజ సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని నాదస్వర విద్వాంసుడు డాక్టరేట్ ఆవార్డు గ్రహీత దేవనూరు శ్రీనువాసులు తెలిపారు. గురువారం స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, గర్భిణీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో ప్రతి పౌరుడు భాధ్యాతాయుతంగా ఉంటూ తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమలు చేయాలని తెలిపారు. మానవత దృక్పథంతో శ్రీనువాసులు చేస్తున్న సేవా అభినంధనీయని సి.పి.ఐ.జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దినిష్, వెంకటేష్, ఏపి మహిళా సంఘం జిల్లా కన్వీనర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## తరిగోపుల సర్పంచ్ అనారోగ్యంతో మృతి

**జూపాడుబంగ్లా, మే 9 , ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ(70) అనారోగ్యంతో మ ృతి చెందింది. లక్ష్మమ్మ వైసీపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. వారం రోజుల క్రితం అనారోగ్యం కారణంగా లక్ష్మమ్మ కర్నూలు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తూగురువారం మ ృతి చెందారు. లక్ష్మమ్మ మ ృతదేహాన్ని గ్రామ వైసిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు.



## తెదేపాలో చేరిన వైకాపా మద్దతుదారులు



**వెల్దుర్తి, మే9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన వైకాపా మద్దతుదారులు 15 కుటుంబాలు గురువారం కెఇ నిఖీలేష్‌గౌడ్ సమక్షంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, ఉండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, బొమ్మన రమాకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి(తెదేపా) కార్యాలయంలో పార్టీలో చేరిన వారిని సాదర ంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుతోనే అన్ని విధాలా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని నమ్మి వైకాపాను వీడి తెదేపాలో చేరామన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రనాయుడు, మెకానిక్ నారాయణగౌడ్, శ్రీనివాసులుగౌడ్, హోటల్‌శ్రీనివాసులు, భరత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారం చేస్తే సహించను
### - దుగ్గిరెడ్డి రవీంధ్రనాథ్‌రెడ్డి

**ఆవుకు, మే 9, ప్రభాతవార్త:** ఆవుకు పట్టణ లోని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంధ్రనాథ్‌రెడ్డి గురువారం పట్టణంలో విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై తప్పుడు ప్రచారం చేస్తే సహించనని బీసీ జనార్థన్‌రెడ్డిని హెచ్చరించారు. బుధవారం జరిగినటువంటి బహిరంగ సభలో లక్ష యాభై వేల రూపాయలను బీసీ అప్పిచ్చారని ప్రజలకు ప్రచారం చేయడంపై ఆయన మండిపడ్డారు. 2014లో టిడిపి తరుపున ప్రచారంచేసనప్పుడు తనయొక్క స్వభావం తెలియదా అని దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ప్రశ్నించారు. 2024లో టిడిపికి మద్దతుగా ప్రచారం చేయలేదనే నేపంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు.



## భవితను తీర్చిదిద్దే "ఓటు"..

ఎంతో పవిత్రమైనదిగా
భావించాలి మన
'ఓటు'..
'అవినీతి'తో మలిన
పర్చి 'ఓటు'కు అసలే
తేవద్దు 'చేటు'..
'ఓట్లసీజన్' వచ్చిందంటే
చాలు ..
నేతలకు వస్తుంది
'తలపోటు'..
లక్షలాది రూపాయిలు
ఖర్చు పెట్టి
నడుస్తారు
'రాంగ్‌రూట్'..
'రాంగ్‌రూట్' నడిస్తే..
మన భావి జీవితాలపై
పడేను వేటు..!
దేశ సమాగ్రాభివృద్ధిపై
కూడా
తప్పక పడుతుంది
'స్వార్థపుకాటు'..
'నిస్వార్థ నాయకులు'
ఎన్నికయ్యేటట్లు
మనం పడాలి కదా
పాటు!
'నీతి నిజాయితి' గల
నేతలకే వేయాలి..
మన 'పవిత్రమైన ఓటు'
'తాత్కాలిక
ఉపశమనం' కోసం
'పాట'కు పెట్టరాదు
'మనఓటు'..!
పెట్టారో ఐదేళ్ల పాటు
గీయబడుతుంది
నుదిటిపై చెరిగిపోని
గీటు..
ఎన్ని కష్టాలొచ్చినా
అసలే ఎక్కొద్దు
'అవినీతి బోటు'!
'తూటుబడ్డ బోటు'
తప్పక
చూపిస్తుంది..నిండా
'మునిగే చోటు'
ఏ ఎన్నికలొచ్చినా, సదా
సద్వినియోగపరచుకో
వాలి 'మనఓటు'..
దేశ భవిష్యత్తు, మన
భవిష్యత్తు, తీర్చి
దిద్దుతుంది
'మనఓటు'..
కోసిగి,
ప్రభాతవార్త



# స్పష్టతరాని ప్లే ఆఫ్ టీమ్‌లు



## 90 శాతం మ్యాచ్‌లు పూర్తి

### ఐపిఎల్ చివరిలోనూ అర్హత సాధించని జట్లు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇక 13 మ్యాచ్‌లే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం ఐపీఎల్ రసవత్తరంగా సాగుతోంది. నువ్వా నేనా అన్నట్లు వివిధ జట్లు హోరాహోరీగా తలపడుతూ హైటెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. ఈక్రమంలో ఇంత వరకూ 90 శాతం మ్యాచ్‌లు పూర్తి కాగా ఇంకా 10 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయి. అయినా ఇప్పటి వరకూ ఏ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించ లేదు. ప్రస్తుత ఐపీఎల్ సీజనులో మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా, ఇంత వరకూ 61 మ్యాచ్‌లు జరగ్గా, ఇంకా 13 మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంది. ఈ 17వ సీజను మార్చి 22వ తేదీన ప్రారంభమైనప్పటి నుండి ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఐపీఎల్ చరిత్రలో ఎన్నడూ లేని కొత్త కొత్త రికార్డులు క్రియేట్ అవుతున్నాయి. కానీ ఇంత వరకూ ప్లే ఆఫ్‌కు చేరే జట్లు ఏమిట నేది ఇంకా నిర్ధారణ కాలేదు. దీంతో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్ ల్లో పెరఫార్మెన్స్, అవి సాధించిన పాయింట్ల ఆధారం గా వివిధ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో పోటీ లో ఉన్నాయి. అయితే లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించడం వల్ల ముంబయి ఇండియన్స్ అధికారికంగా టోర్నీ నుండి వైదొలగినట్లయింది. 12 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే సాధించి 8 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ముంబయి ఇండియన్స్ టీమ్‌కు ముందంజ వేసే ఛాన్స్‌లు ఇక లేవు. ప్రస్తుతం చెరో 12 పాయింట్లతో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఓ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఎవరు గెలిచినా కూడా ఆ పాయింట్లు 14 అవుతాయి. ఒక వేళ అది రద్దయినా 13 పాయింట్లతో ముంబయి ఇండియన్స్ కన్నా కాస్త మెరుగైన స్థితిలో ఆ జట్లు ఉంటాయి. ఇక మిగిలిన 9 జట్లు కూడా ప్లే ఆఫ్స్ రేస్‌లో ఉంటాయనేది అర్థమవుతోంది. అయితే 11 మ్యాచ్‌ల్లో ఎనిమిదేసి విజయాలు, 16 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం దాదాపు ఖాయంగా ఉంది. ఇంకొక్క విజయం సాధిస్తే ఈ రెండు టీములకు ప్లే ఆఫ్స్‌కు అధికారికంగా చేరుకున్నట్లే. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌పై భారీ విజయంతో నెట్ రన్ రేట్‌ను పెంచుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా ప్లే ఆఫ్స్ రేసుకు మరింత చేరువైంది. 12 మ్యాచ్‌లు ఆడి 7 విజయాలతో 3వ స్థానంలో ఉన్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో మ్యాచ్‌లో గెలిస్తే మరింత ముందుకు వెళుతుంది. తన చివరి రెండు మ్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్‌తో సొంత గడ్డపైనే ఆడనుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 పాయింట్లతో కొనసాగుతున్నాయి. కానీ ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ 12 మ్యాచ్‌ల కన్నా ఓ మ్యాచ్ తక్కువగానే ఆడినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్ మరో అడుగు ముందుకేసేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. కాగా 11 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరడం అసాధ్యమనేది తేలిపోయింది. సాంకేతికంగా కాస్త అవకాశాలు ఉన్నప్పటికీ నెట్ రన్ రేట్, ఇతర జట్ల రిజల్ట్స్‌పై ఈ మూడు టీమ్‌లు ఆధాపడాలి. కాగా ఈ లీగ్ దశలో ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు చొప్పున ఆడాల్సి ఉండగా, తొలి నాలుగు స్థానాల్లో నిలిచి జట్లే ఫైనల్‌గా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 21వ తేదీన క్వాలిఫయర్, 22వ తేదీన ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ నెల 24వ తేదీన క్వాలిఫయర్, 26వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు (టైటిల్ పోరు) జరగనున్నాయి.



## నేషనల్ ఫెడరేషన్ కప్‌లో గోల్డెన్ బాయ్

**ఢిల్లీ:** చాలా కాలం తర్వాత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా స్వదేశంలో జరిగే నేషనల్ కప్ బరిలోకి దిగనున్నాడు. 2021 మార్చి 17వ తేదీ తర్వాత అతడు దేశవాళీలో ఆడ లేదు. మూడేళ్ల క్రితం టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో భాగంగా జావెలిన్ త్రోలో స్వర్ణం నెగ్గిన నీరజ్ తొలిసారి భారత్‌లో జరిగే టోర్నీలో పాల్గొనబోతున్నాడు. ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకూ భువనేశ్వర్ వేదికగా జరగాల్సి ఉన్న నేషనల్ ఫెడరేషన్ కప్‌లో అతడు పాల్గొననున్నాడు. అంతర్జాతీయ టోర్నీ లైన డైమండ్ లీగ్, వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్, ఆసియా కప్ వంటి టోర్నీలలో నిలకడగా రాణించాడు.

## ఫిఫా వరల్డ్‌కప్ కోసం భారత్ జట్టు రెండో జాబితా

**ఢిల్లీ:** ఫిఫా వరల్డ్ కప్ కోసం భారత్ ఫుట్‌బాల్ జట్టుకు సంబంధించి రెండో జాబితాను విడుదల చేసింది. ఫిఫా వరల్డ్ కప్-2026 క్వాలిఫయర్స్‌లో అర్హత సాధించాలంటే కీలకంగా మారిన రెండో రౌండ్ మ్యాచ్‌లకు భారత్ ఫుట్‌బాల్ జట్టు ప్రాబబుల్స్ 2వ జాబితాను కోచ్ ఇగార్ స్టిమాక్ ప్రకటించాడు. 15 మందితో కూడిన ప్లేయర్ల పేర్లను ఈ జాబితాలో వెల్లడించాడు. ఈ జాబితాలో ఉన్న సభ్యులు ఈ నెల 10 నుండి భువనేశ్వర్ వేదికగా నిర్వహించబోయే శిక్షణా శిబిరంలో కఠిన మైన శిక్షణను పొందాల్సి ఉంటుంది. జూన్ నెలలో మొదలు కాబోయే రెండో దశ పోటీలలో భారత్ కువైట్, ఖతార్‌లతో ఆడాల్సి ఉంది. వరల్డ్ కప్‌నకు అర్హత సాధించేందుకు ఈ రెండు మ్యాచ్‌లే భారత్‌కు చివరి అవకాశం. కాగా ఇది వరకూ 26 మంది ఆటగాళ్లతో తొలి జాబితా విడుదల కాగా, తాజాగా ఇప్పుడు రెండో జాబితాను ప్రకటించినట్లయింది.



## 12 పరుగులకే ఆలౌట్

### టి 20 హిస్టరీలో అత్యల్ప స్కోర్



**ఢిల్లీ:** టీ 20 క్రికెట్ చరిత్రలో 12 పరుగులకే ఆలౌట్ అయిన సంఘటన జరిగింది. ఇది టీ 20లో రెండో అత్యల్ప స్కోర్‌గా రికార్డయింది. ఓవర్ల పరంగా చూసుకుంటే ఇదే తొలి అతి చిన్న ఇన్నింగ్స్ కావడం విశేషం. జపాన్-మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అరుదైన ఫిట్ చోటు చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ జట్టు 217 పరుగుల స్కోర్ చేసింది.

దీంతో 218 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మంగోలియా జట్టు 8.2 ఓవర్లలోనే 12 పరుగులు చేసి కుప్ప కూలింది. ఆ జట్టులో ఏకంగా 6 గురు బ్యాటర్లు తమ పరుగుల ఖాతా ఒక్కటి కూడా తెరవకుండానే వరుసగా ఔట్ అయి పెవిలియన్ చేరడం విశేషం. దీంతో ప్రస్తుతం జరిగిన ఈ ఇన్నింగ్స్ టీ 20 హిస్టరీలో మరో అత్యల్ప స్కోర్‌గా రికార్డు సృష్టించింది. అదే ఇన్నింగ్స్ పరంగా ఇదే తొలి చిన్న ఇన్నింగ్స్‌గా నమోదైంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా ఇన్నింగ్స్ 8.2 ఓవర్లలోనే ముగిసింది. ఇక తొలి సారిగా 2023, ఫిబ్రవరిలో ఐల్ ఆఫ్ మ్యాన్ జట్టు స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో 8.4 ఓవర్లలో 10 పరుగులకే బోర్లా పడింది. ఇది టీ 20 చరిత్రలో తొలి అత్యల్ప స్కోర్‌గా రికార్డుల కెక్కింది. ఇదే మంగోలియా 2023 ఆసియా గేమ్స్‌లో 272 పరుగుల తేడాతో నేపాల్ జట్టు చేతిలో ఘోరంగా పరాజయం చెందింది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 13.1 ఓవర్లలో 41 పరుగులకే ఆలౌట్ అయింది.

## చివరి టి 20లోనూ భారత్‌దే విజయం

### బంగ్లాపై మహిళా జట్టు క్లీన్ స్వీప్



**ఢిల్లీ:** టీ 20 మహిళా టోర్నీలో బంగ్లాదేశ్‌తో జరిగిన భరత్ మహిళల క్రికెట్ జట్టు ఐదవ మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను 5-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. పర్యటనను భారత్ మహిళా క్రికెట్ జట్టు విజయవంతంగా ముగించింది. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌ల్లో భారత్ మహిళా జట్టు ఆధిక్యత సంపాదించగా, గురువారం జరిగిని చివరి ఐదవ మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. ఈ చివరి మ్యాచ్‌లో భారత్‌కు చెందిన హర్మన్ ప్రత్ సేన 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట భారత్ మహిళా జట్టు 156 పరుగులు చేయగా, ఛేదనలో బంగ్లా మహిళలు 135 పరుగులకే పరిమితమ య్యారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు బారత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు, 156 పరుగులు చేసింది. స్మృతి మంధాన 33 పరుగులు, హేమ లత 37 పరుగులు, హర్మన్‌ప్రీత్ కౌర్ 30 పరుగులు, రిచా ఘోష్ 28 పరుగులు చేశారు. టాపార్డర్ రాణించి నా మిడిల్ ఆర్డర్ విఫలమయ్యారు. 15 ఓవర్లలోపే 122 పరుగులు చేసిన బారత్ జట్టు హర్మన్ ప్రీత్ వెనుదిరగ్గానే, పరుగులు చేయడంలో వెనకబడిపోయారు. బంగ్లా బౌలర్లలో రబేయా ఖాన్, వహిదా నటి రెండేసి వికెట్లు తీసుకున్నారు. అనంతరం 157 పరుగుల ఛేదనలో బంగ్లా బ్యాటర్లు తడబడ్డారు. రాధా యాదవ్, ఆశా శోభన చెలరేగడంతో బంగ్లా జట్టు 52 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో రీతూ మోని 37 పరుగులు, షోరిఫా ఖాతున్ 28 పరుగులు జోడించారు. అయినా ఫలితం దక్క లేదు.

## ఎస్‌బిఐ నికర లాభంలో 24% వృద్ధి

**ముంబై, మే 9:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గురువారం తన మార్చి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో ఎస్‌బిఐ మార్కెట్ అంచనాలను మించి పనితీరును కనబరచింది. జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాల ప్రకారం యేడాది ప్రాతిపదికన నికర లాభం 24శాతం పెరిగి రూ.20,698 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకు రూ.16,695 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన విషయం విదితమే. ప్రస్తుత త్రైమాసికంలో బలమైన రుణ డిమాండ్ భారీ లాభాలను ప్రేరేపించిందని కంపెనీ వెల్లడించింది. వాస్తవానికి అనలిస్టులు కంపెనీ మార్చి త్రైమాసిక నికర లాభం రూ.13,400గా ఉండొచ్చని అంచనా వేశారు. తాజాగా మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటన సమయంలో ఒక్కో షేరుపై రూ.13.70 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. మార్చి త్రైమాసికంలో బ్యాంకు అసెట్ క్వాలిటీ మెరుగుపడింది. స్టేట్ బ్యాంకు రుణ వృద్ధి మార్చి త్రైమాసికంలో బలంగా ఉంది. కంపెనీ గడచిన 8 త్రైమాసికాల్లో అత్యుత్తమ వృద్ధి రేటును సాధించింది. స్థూల, నికర ఎన్‌పిఎల మధ్య నిష్పత్తిపరంగా కూడా బ్యాంకు ఆకట్టుకునే 36 త్రైమాసిక కనిష్టానికి చేరింది. మార్చి త్రైమాసికంలో ఎస్‌బిఐ వడ్డీ ఆదాయం 19శాతం పెరిగి రూ.1.11 లక్షల కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదేకాలంలో వడ్డీ ఆదాయం కేవలం రూ.92,951 కోట్లుగా ఉంది. క్రెడిట్‌వృద్ధి సంవత్సరానికి 15.24శాతంగా ఉంది. దేశీయ అడ్వాన్సులు 16.26శాతం పెరగ్గా, కార్పొరేట్ అడ్వాన్సులు రూ.11లక్షల కోట్లు, వ్యవసాయ అడ్వాన్సులు రూ.3లక్షల కోట్లుగా ఉన్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో బ్యాంకింగ్ దిగ్గజం తెలిపింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలంలో బ్యాంకు మొత్తంఆదాయం రూ.1.28 లక్షల కోట్లుగానమోదైంది. అలాగే నిర్వహణఖర్చులు గతయేడాది ఇదే కాలంలో నమోదైన రూ.29,732 కోట్ల నుంచి పెరిగి రూ.30,276 కోట్లుగా ఉన్నాయి. గురువారం ఫలితాల విడుదల తర్వాత ఎస్‌బిఐ స్టాక్ 3శాతం పెరిగి యేడాది సరికొత్త రికార్డు ధర రూ.839.65కి చేరింది.

## ఆరు లక్షల కోట్ల సంపద ఆవిరి

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతోంది. గురువారం సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు, మెప్పించని నాలుగవ త్రైమాసిక ఫలితాల వంటివి మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్‌లో వెయ్యి పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 22వేల స్థాయిని కోల్పో యింది. దాంతో ఇన్వెస్టర్ల సంపద రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.393 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1062.22 పాయింట్లు క్షీణించి 72,404.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345 పాయింట్లు నష్టపోయి 21,957 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.51 గా ఉంది.



ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం పూర్తిగా తలకిందు లయ్యే అవకాశం లేనప్పటికీ, ఊహించినట్లుగా ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర కాస్త పెరిగి 84.16 డాలర్లకు చేరింది. సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూర్తయిన వేళ పోలింగ్ సరళిపై ఇన్వెస్టర్లలో ఒకింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్లు అమ్మకాల ఒత్తిడీ సూచీలను పడేశాయి. అంతర్జాతీయగా సానుకూల సంకేతాలు లేకపోవడం సూచీలకు మరోదెబ్బ. దేశీయంగా వెలువడుతున్న నాలుగవ త్రైమాసిక ఫలితాలూ ఇన్వెస్టర్లను పెద్దగా మెప్పించడం లేదు.


## కొత్త హంగులతో మారుతి సుజుకి..



**న్యూఢిల్లీ, మే 9:** భారత్‌లో అత్యధిక ఆదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ మోడల్ కార్లలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఒకటి. దీని 2024 అప్‌డేటెడ్ వెర్షన్ గురువారం విడుదలైంది. ఫీచర్ల విషయంలో కొన్ని మార్పులు చేశారు. డిజైన్‌ను మాత్రం పెద్దగా మార్చలేదు. స్విఫ్ట్‌లో కొత్తగా 1.2 లీటర్ 3 సిలిండర్ జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌ను మారుతి తీసుకొచ్చింది. 5-స్పీడ్ మాన్యువల్ లేదా 5-స్పీడ్ ఎఎంటి గేర్‌బాక్స్ ను ఇంజిన్‌కు అనుసంధానించింది. 80 బిహెచ్‌పి గరిష్ట శక్తితో పాటు 112 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. లీటర్‌కు 25.72 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని కంపెనీ తెలిపింది. లోపలిభాగంలో ఫ్రాంక్స్, బ్రెజ్జా, బాలెనో ప్రీమియం లుక్ వచ్చేలా క్యాబిన్‌ను తీర్చిదిద్దారు. ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీతో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్‌ను అందిస్తోంది. టాప్ ఎండ్ మోడల్‌లో 9 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్, 360 డిగ్రీ కెమెరా, హెచ్-అప్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనక భాగంలో ఏసి వెంట్స్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. కొత్త స్విఫ్ట్ అన్ని వేరియంట్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను మారుతి ప్రామాణికం చేసింది. ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, రివర్స్ పార్కింగ్ వంటి భద్రతా ఫీచర్లున్నాయి. ధరల శ్రేణి రూ.6.50 లక్షల నుంచి రూ.9.65 లక్షల వరకు ఉంది. మొత్తం ఐదు వేరియంట్లలో లభ్యమవుతోంది.

## టిసిఎస్ సిఇఒ వేతనం రూ.25 కోట్లు

**బెంగళూరు, మే 9:** 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' సిఇఒ కె.కృతివాసన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.25.4 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు కంపెనీ బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవల విభాగాధిపతిగా జూన్ 1 నుంచి 2024మార్చి 31 వరకు సిఇఒ హోదాలో ఈ వేతనాన్ని పొందారు. గత యేడాది జూన్ 1న ఆయన సిఇఒ బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. టిసిఎస్ మాజీ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ 2022-23లో రూ.29.16కోట్ల వేతనాన్ని అందుకున్నారు. మరోవైపు 2023-24లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గణపతి సుబ్రమణియం రూ.26.18 కోట్ల వేతనాన్ని పొందారు. ఆయన వేతనం వార్షిక ప్రాతిపదికన 8.2శాతం పెరిగింది. భారత్‌లో కంపెనీ ఉద్యోగుల వేతనం సగటున 5.5శాతం నుంచి 8శాతం పెరిగింది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లు అన్నీ పరిగణనలోకి తీసుకుంటే పెంపు 7-8శాతం వరకు ఉన్నట్లు వార్షిక నివేదిక వెల్లడించింది. మెరుగైన ప్రతిభకనబర్చిన కొంత మంది జీతంలో రెండంకెల వృద్ధి కూడా నమోదైంది. భారత్ వెలుపల పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలు 1.5 నుంచి 6శాతం వరకు పెరిగాయి. ఆయదేశాల్లో పరిస్థితులకు అనుగుణంగా జీతాలు పెంచామని కంపెనీ తెలిపింది.



## బ్యాంకు ఉద్యోగులకు సుప్రీం కోర్టు షాక్!

**న్యూఢిల్లీ, మే 9:** దేశంలో బ్యాంకింగ్ రంగంలో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి బ్యాంకులు వేతనాలతో పాటు కొన్ని ప్రత్యేక సదుపాయాలను అందిస్తాయని మనందరికీ తెలిసిందే. అయితే వీరికి ప్రస్తుతం సుప్రీంకోర్టు తాజా తీర్పు షాక్ కలిగించింది. సుప్రీంకోర్టు తాజా రూలింగ్ ప్రకారం బ్యాంకులు తమ ఉద్యోగులకు అందించే వడ్డీ రహిత రుణాలు లేదా తక్కువ రేటుకు అందించే లోన్స్ ఫ్రింజ్ బెనిఫిట్స్ లేదా ఎమినిటీస్ కిందకు వస్తాయని పేర్కొంది. అందువల్ల ఇవి పన్ను పరిధిలోకి వస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదాయపు పన్ను శాఖ నియమాన్ని సమర్థించింది. బ్యాంకు ఉద్యోగులు అనుభవిస్తున్న ఈ ప్రయోజనాలు వారికి 'ప్రత్యేకమైనవి', 'పర్క్విసిట్' స్వభావం కలిగి ఉన్నందున తవా వాటిపై పన్ను విధించాల్సిందేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 17(2), ఆదాయపు పన్ను రూల్స్ 1962లోని రూల్ 3(7)(ఐ)ని రాజ్యాంగబద్ధత ఆధారంగా వివిధ బ్యాంకుల సిబ్బంది సంఘాలు అండ్ అధికారుల సంఘాలు సవాలు చేశాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.